RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8106910774

కరీంనగర్ సంపుటి : 16 సంచిక : 324 ఎడిటర్ : బి. వెంకటేశం గురువారం, ఫిబ్రవరి, 27, 2025 పేజీలు : 12 వెల : రూ. 5 /-

## రాష్ట్రానికి అన్ని రకాలుగా

# సహాయం అందించాలి

### ప్రధాని మోదీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ.. పలు అంశాల పైనే కీలక చర్చ..

- రాష్ట్రానికి అన్ని రకాలుగా సహాయ,సహకారాలు అందించండి-ఎస్ఎల్బిసి ఘటనపై మోదీకి సీయం వివరణ-మూసీనది ప్రక్షాళనకు సహకరించండి మోదీ కోరిన సీయం



తెలంగాణ పత్రిక బ్యూరో : ఫిబ్రవరి26 ఢిల్లీ: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో భేటీ అయ్యారు. ప్రధాని మోదీని కలిసిన రేవంత్ రెడ్డి పలు విషయాల గురించి చర్చించారు.ఈ సందర్భంగా ఎస్ ఎల్ బి సి టన్నెల్ సహా యక చర్యల గురించి ప్రధాని మోదీకి సీఎం వివరిం చారు.దీంతో పాటు తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టుల జాబితాను ప్రధాని మోదీకి రేవంత్ రెడ్డి అందజేశారు, ప్రధానంగా 5 అంశాలపై వినతులు సమర్పించారు సీఎం రేవంత్ మెట్రో విస్తరణ, మూసీ పునరుజ్జీవం, ట్రిపుల్ ఆర్‌తో పాటు ఫ్యూచర్ సిటీకి సాయం చేయాలని కోరారు. హైదరాబాద్ మెట్రో ఫేస్ 2 కోసం రూ. 22 వేల కోట్లు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు, రీజనల్ రింగ్ రోడ్డులో దక్షిణ భాగాన్ని కూడా మంజూరు చేయాలని కోరారు,డ్రైపోర్ట్ నుంచి బందర్ పోర్ట్ వరకు గ్రీన్ ఫీల్డ్ హైవే తో పాటు సమాంతరంగా గ్రీన్ఫీల్డ్ రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని కోరారు.మూసీ పునరజ్జీవన ప్రాజెక్టు కోసం నిధులు ఇవ్వాలన్నారు. గుజరాత్ సబర్మతి ప్రాజెక్టు మాదిరిగా మూసి ప్రాజెక్టు ఉంటుందని,గోదావరి నదిని మూసి తో అనుసంధానించి స్వచ్ఛమైన జలాలను అందించా లని కోరారు. 27 కొత్త మురుగునీటి శుద్ధి కేంద్రాలు మంజూరు చేయాలన్నారు. వరద నివారణకు రిటైనింగ్ వాల్స్ నిర్మాణం, కరకట్టల బలోపేతం చేయాలని,దీని కోసం నిధులు కేటాయించాలని కోరారు.

# ముగిసిన మహాఘట్టం...

### మహాకుంభమేళా మహాఘట్టం ముగిసింది మహాశివరాత్రి రోజున 2.5 కోట్లకు పైగా భక్తులు పవిత్ర స్నానాలు



తెలంగాణ పత్రిక బ్యూరో: ఫిబ్రవరి26 ప్రయాగరాజ్: 144 ఏళ్లకో సారి వచ్చే మహాకుంభమేళా మహాఘట్టం (ఫిబ్రవరి 26) ముగిసింది. జనవరి 13న మొదలైన ఈ మహా కుంభమేళా మహా శివరాత్రి పర్వదినంతో ముగిసింది.చివరి రోజున భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.మహా కుంభమేళాలో మహాశివరాత్రి రోజున 2.5 కోట్లకు పైగా భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించారు, ప్రయాగ్‌రాజ్‌లోని సంగం ఒడ్డున 45 రోజుల పాటు జరిగిన మహాకుంభమేళాలో ఇప్పటివరకు 65 కోట్ల మందికిపైగా పుణ్యస్నానాలు చేసినట్టు యూపీ ప్రభుత్వం వెల్లడించింది.ఏడు శైవ అఖారాలకు, మహాకుంభ్-2025 బుధవారం నాడు గొప్ప పేష్వై ఊరేగింపుల తర్వాత కాశీ విశ్వనాథ ఆలయంలో ప్రత్యేక ప్రార్థనలతో మహాశివరాత్రి నాడు ముగిసింది.ఎష్వైఊరేగింపులో భాగంగా,10,000 మందికి పైగా నాగ సాధువులు, పండుగ ఉత్సాహాన్ని పెంచుతూ, కాశీరోడ్ల గుండా తమ దేవతలు, జెండాలతో, త్రిశూలాలు, కత్తులు, గదలను ప్రదర్శిస్తూ 'హర్ హర్ మహాదేవ్' నినాదాల మధ్య పాడుతూ, నృత్యం చేస్తూ ప్రదర్శన చేశారు.శివరాత్రి రోజున పుణ్యస్నానాలు ఆచరించేందుకు ప్రయాగ్‌రాజ్‌కు భక్తులు పోటేత్తారు.చివరిరోజున కుంభమేళాలో భక్తులపై హెలికాప్టర్‌తో పూలవర్షం కురిపించారు. ఆధ్యాత్మిక యాత్రకు వచ్చే వారిలో మరింత భక్తిభావం పెంచేలా ఇలా ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. కుంభమేళాలో భాగంగా మహాశివరాత్రి రోజు చివరి అమృత స్నానం ఆచరించేందుకు కోట్లాది మంది ప్రయాగ్‌రాజ్‌కు చేరుకున్నట్లు అధికారులు తెలిపారు.

## మహా శివరాత్రి వేడుకల్లో

# డిప్యూటీ సీఎం...






**హైదరాబాద్,ఫిబ్రవరి 26, తెలంగాణ పత్రిక :** తెలంగాణ రాష్ట్ర ప్రజలు సభీక్షంగా ఉండాలని, ప్రపంచంలో తె లుగు ప్రజలు అందరూ క్షేమంగా ఉండాలని ఆ శివపార్వతులను వేడుకున్నట్టు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. మహా శివరాత్రి సందర్భంగా బుధవారం ఆయన శ్రీమతి మల్లు నందినితో కలిసి స్వగ్రామమైన వైరా మండలం స్నానాల లక్ష్మీపురంలోని పురాతనశివాలయంలో, మధిర నియోజకవర్గ కేంద్రంలోని శివాలయ ంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించా రు.మహా శివరాత్రి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, దేశ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తండ్రి రాజీవ్ గాంధీ కుటుంబం పేరిట దేవా లయాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పూజ లు చేయించారు. ప్రజాసంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి శివపార్వతుల ఆశీస్సు లు ఉండాలని పూజలు నిర్వహించారు. స్వగ్రా మమైన స్నానాల లక్ష్మీపురంలో శివపార్వతుల పూజ అనంతరం జాతరలో పాల్గొన్నారు.

జాత రలో ఏర్పాటు చేసిన దుకాణాల్లో చిన్ననాటి మిత్రులతో కలిసి డిప్యూటీ సీఎం కలియతిరిగారు. మిఠాయిలు కొనుగోలు చేసి.. మిత్రులకు పంచుతూ ఆనందంగా గడిపారు.

# కాంగోలో వింత వ్యాధి..!?

## రెండ్రోజుల్లో 50 మంది మృతి..!





తెలంగాణ పత్రిక బ్యూరో: ఫిబ్రవరి26: ప్రపంచంలోనే అత్యంత పేద దేశాలలో ఒకటైన కాంగోలో ఓ వింత వ్యాధి హడలెత్తిస్తుంది. ఈ వ్యాధి కారణంగా ఇప్పటివరకు 50 మంది మరణించారు. ప రిస్థితి ఎంత దారుణంగా ఉందంటే,ఈ వ్యాధి లక్షణాలు కనిపిం చిన 48 గంటల్లోనే రోగులు మరణిస్తున్నారు. గబ్బిలాలు తిన్న ముగ్గురు పిల్లలలో ఈ వ్యాధి మొదట గుర్తించినట్లు ఆరోగ్య నిపుణులు చెబుతు న్నారు.ఆ తరువాత ఈ వ్యాధికి సంబంధించిన కేసులు వేగంగా పెరగడం ప్రారంభించాయి.

**వ్యాధి లక్షణాలు:** కాంగోలో వ్యాపిస్తున్న ఈ వ్యాధి చాలా ప్రమాదకరమని చెబుతున్నారు.రోగుల్లో లక్షణాలు కనిపించిన తర్వాత చాలా మంది 48 గంటల్లోనే మరణించారు.

ఈ వ్యాధి ప్రారంభ లక్షణా లు రోగిలో జ్వరం, వాంతులు, అంతర్గత రక్తస్రావం (ఇంటర్నల్ బ్లీడింగ్) ఉంటాయి.ఈ కారణంగా,ఈ వ్యాధి చాలా డేంజరస్ అని ఆరోగ్య ని పు ణులు చెబుతున్నారు.ఇంటర్నల్ బ్లీడింగ్ లక్షణాలు ఎలా ఉంటాయం టే,రక్తస్రావం జ్వరం ఎబోలా, డెంగ్యూ, మార్బర్గ్, ఎల్లో ఫీవర్ వంటి ప్రా ణాం తక వైరస్ తో సంబంధం కలిగి ఉన్నాయి.అయితే, ఇప్పటివరకు అందుకున్న డజనుకు పైగా నమూనాల పరీక్షల నుండి పరిశోధకులు ఈ వ్యాధికి ఈ వైరస్‌లతో ఎటువంటి సంబంధం లేదని కనుగొన్నారు.




## తమిళులకు షా

# క్షమాపణలు..

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 27 :** కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా తమిళ ప్రజలకు బహిరంగ క్షమాపణలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన జాతీయ విద్యా విధానంపై తమిళనాడు-కేంద్ర ప్రభుత్వం మధ్య మాటల యుద్ధం జరుగుతున్న వేళ స్వయంగా అమిత్ షా తమిళులకు బహిరంగ క్షమాపణలు చెప్పడం ప్రస్తుతం రాజకీయాల్లో సంచలనం రేపుతోంది. బుధవారం కోయంబత్తూర్ లోని ఓ కార్యక్రమంలో అమిత్ షా పాల్గొని ప్రసంగించారు.ప్రపంచంలో అతి ప్రాచీ నమైన భాష తమిళం అని, అలాంటి మహెూన్నత భాషలో మాట్లాడలేకపోతున్నందుకు తనను క్షమించాలి తమిళ ప్రజలను కోరారు. వచ్చే ఎన్నికల్లో డీఎంకే ఓటమి పాలయ్యి, తమిళనాడులో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ చరిత్రలో 2024 మరపురాని ఏడాది అని పేర్కొన్నారు. ఏపీ,హరియాణా, మహారాష్ట్ర, ఢిల్లీలో ప్రజలు తమపై సంపూర్ణ నమ్మకంతో అధికారం కట్టబెట్టారని.. దానిని నిలబెట్టుకుంటా మని అమిత్ షా హామీ ఇచ్చారు. కాగా జాతీయ విద్యా విధానంలో భాగంగా దేశంలోని విద్యార్థులంతా తప్పనిసరిగా హిందీ, ఇంగ్లీషు, ఒక స్థానిక భాష నేర్చుకోవాలని కేంద్రం త్రిభాషా విధానాన్ని తీసుకు వచ్చింది. అయితే తాము ద్విభాషా విధానానికే కట్టుబడి ఉంటామని, హిందీ బలవంతంగా రుద్దితే ఊరుకోమని డిఎంకే కేంద్రానికి స్పష్టం చేసింది.

# రాజన్న ఆలయాన్ని సందర్శించిన బండి సంజయ్



**వేములవాడ, తెలంగాణ పత్రిక :** మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలోని ప్రముఖ శైవక్షేత్రమైన వేములవాడ రాజన్న ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉదయం నుంచే రాజరాజేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. కోడె మొక్కులు సమర్పించుకుని.. రాజన్న దర్శనం చేసుకుంటున్నారు. శివరాత్రి సందర్భంగా రాజన్న ఆల యాన్ని కేంద్ర హెూంశాఖ సహయ మంత్రి బండి సంజయ్ సందర్శిం చారు. స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి దర్శనం చేసుకున్నారు. రాజన్న దర్శనం అనంతరం బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ 'మహా శివరాత్రి సందర్భంగా రాజన్నను దర్శనం చేసుకున్నా. దక్షిణ కాశీగా పిలువబడే రాజన్న ఆలయానికి వివిధ రాష్ట్రాలు, దేశాల నుండి కూడా భక్తులు వస్తున్నారు. రాజన్న ఆలయం మోస్ట్ పవర్ ఫుల్. దేశ ప్రధాని వేములవాడ రాజన్నను దర్శనం చేసుకున్నారు. అప్పటి నుండి దేశ వ్యాప్తంగా ఒక చర్చ కొనసాగుతుంది. ప్రధాని దర్శనం నుండి దేశ ప్రజలు కూడా వేములవాడకి వెళ్లానుకుంటున్నారు. మహా శివరాత్రి ఏర్పాట్లు చాలా బాగున్నాయి. సేవ సంస్థలను అభినందిస్తున్నాను.స్ఫూర్తితో చివరివరకు భక్తులకు సౌకర్యాలు కొనసాగించా లి' అని సూచించారు.

వేములవాడ రాజన్న ఆలయం భక్తులతో కిటకిటలాడుతోంది. భక్తులు ప్రధాన ఆలయంలో గంటల తరబడి క్యూలో నిలబడాల్సి వస్తోంది. దాంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

## సూడాన్ లో కుప్పకూలిన సైనిక విమానం..

# 46 మంది మృతి





ఓమ్‌దుర్మాన్: సూడాన్‌లో ఘోర విమాన ప్రమాదం జరిగింది. సైనిక విమానం కుప్పకూలిన ఘటనలో 46 మంది చనిపోయారు. వాడి సయిద్నా వైమానిక స్థావరం నుంచి సైనిక విమానం టేకాఫ్ అయిన కాసేపటికే ఓమ్‌దుర్మాన్ నగరంలో సూడాన్ సైనిక విమానం కూలిపోయింది. సైనిక సిబ్బందితో పాటు పలువురు పౌరులు సైతం ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంలో పది మంది గాయపడినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనలో పది మందికి పైగా గాయపడినట్లు అధికారులు బుధవారం వెల్లడించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. అయితే, ఈ ప్రమాదానికి గల కారణాలు మాత్రం తెలియరాలేదని.. ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు. ఘటనా స్థలంలో ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. 2023 నుండి సుడాన్‌లో అంతర్యుద్ధం జరుగుతోంది. సూడాన్‌పై పట్టు కోసం సైన్యం పారామిలిటరీ రాపిడ్ సపోర్ట్ ఫోర్స్ మధ్య యుద్ధం కొనసా గుతోంది. ఈ నేపథ్యంలో న్యాలా ప్రాంతంలో ఇటీవల ఓ సైనిక విమానాన్ని కూల్చివేసినట్లు దార్ఫర్ పశ్చిమ ప్రాంతాన్ని నియంత్రిస్తున్న ఆర్ఎస్ఎఫ్ ప్రకటించింది.

### మళ్లీ రెచ్చిపోయిన ఉగ్రవాదులు

శ్రీనగర్‌బీ ఫిబ్రవరి 26: జమ్మూ కశ్మీర్‌లో మరోసారి ఉగ్రవాదులు రెచ్చిపోయారు. రాజౌరీ జిల్లాలోని నియంత్రణ రేఖ సమీపంలో ఆర్మీ జవాన్లను తీసుకు వెళ్తున్న ట్రక్‌ను లక్ష్యంగా చేసుకొని ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. అయితే ఈ కాల్పుల్లో ఎవరికి ఎటువంటి గాయాలు కాలేదని ఆర్మీ ఉన్నతాధికారులు వెల్లడించారు. బుధవారం సుందర్‌బనీ సెక్టార్‌లో పాల్ గ్రామం వద్ద ఈ ఘటన చోటు చేసుకుందని వారు వివరించారు. అటవీ ప్రాంతంలో నక్కిన ఉగ్రవాదులు ఈ కాల్పులు జరిపారని చెప్పారు.ఈ ప్రాంతం నుంచే జమ్మూ కశ్మీర్‌లోకి ఉగ్రవాదులు చొరబడతారని ఆర్మీ ఉన్నతాధికారులు తెలిపారు. మరోవైపు భద్రతా దళాలు సైతం అదే సమయంలో ఉగ్రవాదులపైకి ఎదురు కాల్పులకు దిగాయన్నారు. ఈ కాల్పుల ఘటనపై ఆర్మీ అధికారులకు సమాచారం ఇవ్వడంతో.. హుటాహుటిన భద్రత దళాలు రంగంలోకి దిగాయి. అందులోభాగంగా ఆ ప్రాంతంలో ఉగ్రవాదుల కోసం గాలింపుతోపాటు తనిఖీ కార్యక్రమాన్ని ముమ్మరం చేసినట్లు ఆర్మీ అధికారులు పేర్కొన్నారు.గతేడాది సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమిలోని పార్టీలు ఘన విజయం సాధించాయి. దీంతో దేశ రాజధాని న్యూఢిల్లీలో రాష్ట్రపతి భవన్‌లో ప్రధానిగా మోదీతోపాటు ఆయన కేబినెట్ మంత్రులు ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగుతోంది.

# శివరాత్రి వేడుకలపై రాళ్ల దాడి





**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 26 :** శివరాత్రి పర్వదినం రోజు ఝార్ఖండ్ హజారీబాగ్ లో మత ఘర్షణలు చెలరేగాయి. హజారీబాగ్‌లోని డమ్రౌన్ గ్రామంలో శివరాత్రి డెకరేషన్‌పై ఇరు వర్గాల మధ్య హింసాత్మక ఘర్షణలు చెలరేగాయి. రాళ్ల దాడి చేయడంతో పాటు, పలు వాహనాలు, షాపులకు ఆందోళనకారులు నిప్పుపెట్టారు. ఈ ఘటనలో అనేక మంది గాయపడ్డారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చి, శాంతియుత పరిస్థితులను పునరుద్ధరిం చేందుకు భారీగా పోలీసులు మోహరించారు.

## ఘనంగా ఏడుపాయల

# వనదుర్గభవాని ఉత్సవాలు

### - అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి దామోదర్-
### మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలతో జాతర ప్రారంభం




వెల్దుర్తి మండల ప్రతినిధి ఫిబ్రవరి 26 తెలంగాణ పత్రిక:మెదక్ జిల్లా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల వనదుర్గ భవాని మాత మహాశివరాత్రి జాతర సందర్భంగా వనదుర్గ భవాని మాతకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయనకు పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు, ఆలయ ఈవో చంద్ర శేఖర్ ఘనస్వాగతం పలికారు. మంజీరా నది పాయలలో ఏర్పాటు చేసిన శివుడు, లింగం, గోవుల భారీ సెట్టింగ్ వద్ద మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక పూజలు నిర్వహించి జాతరకు శ్రీకారం చుట్టారు. భక్తుల సౌకర్యార్థం ఎర్పాటు చేసిన ఉచిత ఆర్టీసీ బస్సును మంత్రి ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో, సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నట్లు మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గ అమ్మవారి వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఏడుపాయల జాతర కోసం ప్రత్యేకంగా రెండు కోట్ల రూపాయలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించడం జరిగిందని మంత్రి దామోదర్ రాజనరసింహ తెలిపారు.





ఏడుపాయల వనదుర్గ అమ్మవారి ఆలయంలో మహాశివరాత్రి జాతర ఉత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయని తెలిపారు. భక్తులు మెచ్చే కోరిన కోరికలు తీర్చే దేవతగా పిలవబడే వనదుర్గ అమ్మవారి జాతరకు రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది పిల్లాపాపలతో జాతరకు తరలిరావడంతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోతాయని అన్నారు. నేడు వనదుర్గ అమ్మవారి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు, జాగారాలు



ఉండేందుకు భక్తులు చేరుకున్నారని వివరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ నేతృత్వంలో సంబంధిత ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజా గౌడ్, గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా జరిగే విధంగా చూడాలి

### - కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి, ఫిబ్రవరి 26,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఏం.ఎల్.సి. ఎన్నికలు సజావుగా ఎన్నికల నిబంధనల మేరకు నిర్వహించాలని కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని కలెక్టర్ బుధవారం సందర్శించారు. ఈ నెల 27 న జరుగనున్న మెదక్ నిజామాబాద్ ఆదిలా బాద్ కరీంనగర్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజక వర్గాల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలని తెలిపారు. 8 రూట్లలో 54 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలు నిర్వహణకు 48 మంది ప్రెసిడింగ్ అధికారులు, 48 మంది సహాయ ప్రెసైడింగ్ అధికారులు, 116 మంది ఒపిఒ లను, 52 మంది మైక్రో పరిశీలకులను నియమించడం జరిగిందని తెలిపారు. ఏం.ఎల్.సి. పట్టభద్రుల నియోజక వర్గానికి 29 పోలింగ్ కేంద్రాల్లో 16410 మంది ఓటర్లు ఉండగా ఇందులో 11616 మంది పురుషులు, 4793 మంది మహిళలు, ఒక థర్డ్ జెండర్, ఉపాధ్యాయ నియోజక వర్గంలో 25 పోలింగ్ కేంద్రాల్లో 2011 మంది ఓటర్లు కాగా, ఇందులో 1307 మంది పురుషులు, 704 మంది మహిళలు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నరని తెలిపారు. పోలింగ్ సిబ్బందికి అందించిన పోలింగ్ మెటీరియల్ ను పరిశీలించుకోవాలి, బ్యాలెట్ పత్రాలు, మెటీరియల్, బ్యాలెట్ బాక్స్ , తదితర సామాగ్రి లను భద్రంగా పోలింగ్ కేంద్రాలకు తీసుకొన్ని వెళ్లాలని తెలిపారు. పోలింగ్ రోజున ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించాలని, ప్రతీ రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతాన్ని తెలియపరచాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ ప్రభాకర్, సీపీఒ రాజారాం, పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## పెట్రోల్ బంకుల్లో ఘరానా మోసాలు..

# అలర్ట్ గా లేకుంటే అంతే సంగతులు

పినపాక,, పిబ్రవరి 26(తెలంగాణ పత్రిక) పెట్రోల్ బంకులు నిత్యం వాహనదారులతో బిజీగా ఉంటాయి. పెట్రోల్, డీజిల్ కోసం వాహనదారులు క్యూలు కడుతున్నారు. ఎన్నో బంకులు ఉన్నా అన్ని బంకుల్లోనూ వాహనదారులతో కిటకిటలాడుతుంటాయి. రద్దీ ఎక్కువగా ఉండటంతో బంకుల్లో చాలా రకాల మోసాలు జరుగుతుంటాయి. కొన్నిచోట్ల పెట్రోల్ తక్కువగా రావడం, రీడింగ్ లో మోసం చేయడం, కొలతలో మోసం, నాణ్యత లేని ఇంధనాన్ని నింపడం, ఎక్కువ డబ్బు తీసుకోవడం వంటి వివిధ మార్గాల్లో పెట్రోల్ బంకు యజమానులు వాహనదారులను దోపిడీ చేస్తున్నారు. ఇదే కాకుండా మరికొన్నిచోట్ల పెట్రోల్ తోపాటు నీళ్లు వస్తున్నాయి. దీనితో వాహనం బండి సీజ్ అయిపోయి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. పినపాక మండల పరిధిలోని మూడు పెట్రోల్ బంకుల్లో వివిధ మార్గాల్లో వాహన దారులను దోచుకుంటున్నారని వాహనదారులు ఆరోపిస్తున్నారు. తాజాగా ఇలాంటి సంఘటనే ఒకటి వెలుగు చూసింది. పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో గల హెచ్ పి పెట్రోల్ బంక్ లో వాహనదారులు పెట్రోలు పోసుకొని ఒక కిలోమీటర్ దూరం వెళ్లగానే వాహనాలు ఆగిపోతున్నాయి. ఎందుకు ఇలా జరిగిందో అని వాహనదారులు మెకానిక్ దగ్గరకు తీసుకెళ్లగా. పెట్రోల్ లో నీరు కలిసిందని వారు చెప్పడంతో అంతా షాక్ అయ్యారు. పెట్రోల్ బంకు వద్దకు వచ్చి లీటర్ బాటిల్ లో పెట్రోల్ కొట్టించగా పెట్రోల్ కు బదులుగా నీరు రావడంతో వాహనదారులు ఆందోళనకు



దిగారు. దాదాపు 20 బైకుల్లో పెట్రోల్ పోసుకొని కొంత దూరం వెళ్లగానే అవి ఆగిపోయాయి. 20 పైగా వాహనదారులు పెట్రోల్ బంక్ ముందు ఆందోళన చేపట్టారు. అయితే ఈ విషయం ఇలా ఉండగా కొంతమంది వాహనదారులు పెట్రోల్ బంక్ దగ్గరికి వాహనాలను తీసుకువచ్చి వారి వాహనాలలో నుండి పెట్రోల్ తీయించి మరి యాజమాన్యానికి చూపించారు. వాహన దారులు పెట్రోల్ బంకుముందే వారి వాహనాలను నిలిపి వాహనాల నుండి వచ్చిన పెట్రోల్ ని యాజమాన్యానికి చూపిస్తూ దీనిలో పెట్రోల్ కంటే కూడా నీళ్ళే ఎక్కువగా ఉన్నాయని ఆందోళన చేశారు. దీనిపై వెంటనే జిల్లా విజిలెన్స్, క్వాలిటీ కంట్రోల్ అధికారులు చర్యలు తీసుకోవాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

## గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ

# ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు

### వెల్దుర్తి మండల తాసిల్దార్ కృష్ణ వెల్లడి



వెల్దుర్తి మండల ప్రతినిధి ఫిబ్రవరి 26 తెలంగాణ పత్రిక:మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో రేపు నిర్వహించనున్న ఎమ్మెల్సీ ఎన్నికల కోసం పోలింగ్ ఏర్పాట్లను అధికారులు ముమ్మరం చేశారు. జిల్లా పరిషత్ హై స్కూల్లో 439వ పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేశారు మొత్తం గ్రాడ్యుయేట్ ఓటర్లు 341 మంది ఉండగా, 256 మంది పురుషులు, 85 మంది



మహిళలు ఉన్నారు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్ల కోసం 20 మంది ఓటర్లు ఉన్నారు వారికి అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ఏర్పాటు చేసినట్లు అధికారులు ప్రకటించారు పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సామాగ్రి చేరుతుంది. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.సహాయ ఎన్నికల అధికారి తూప్రాన్ ఆర్డిఓ జై చంద్ర రెడ్డి ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని వెల్దుర్తి తాసిల్దార్ కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నర్సింగ్ యాదవ్ మరియు రెవెన్యూ పోలీస్ ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు

## శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజు 286

# జయంతినీ ఘనంగా నిర్వహించుకుందాం

### ఉత్సవ కమిటీ కన్వీనర్ తులసి రామ్ నాయక్

హుజూర్ నగర్, నియోజక ఇన్చార్జి, ఫిబ్రవరి 26 (తెలంగాణ పత్రిక):బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్‌సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు 28/02/2025 న హుజూర్ నగర్ పట్టణంలో నిర్వహిస్తున్నం దున మట్టంపల్లి మండల కేంద్రంలో జిల్లా ఎస్టి సెల్ అధ్యక్షులు ధరావత్ నవీన్ నాయక్ అధ్యక్షతన మండల సమావేశం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఉత్సవ కమిటీ కన్వీనర్,కో కన్వీనర్,తులసి రామ్ నాయక్, సైదులు నాయక్‌లు, మాట్లాడుతూ మఠంపల్లి మండలంలోనీ గిరిజన బిడ్డలు పార్టీ లకు అతితంగా గిరిజన మాజీ ప్రజాప్రతినిధులు ప్రభుత్వ ఉద్యోగులు లాయర్లు డాక్టర్లు గిరిజన మేధావులు కార్మికులు కర్షకులు విద్యార్థులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బానోతు భాస్కర్



నాయక్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ బాబు నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షులు రాముడు, విటి నాయక్ సిపిఎం నాయకులు పాండు నాయక్,యూత్ కాంగ్రెస్ ప్రేమ్ నాయక్, యంకు, బాలు, మోహన్ వంకడోతు గోవింద్ నాయక్, ,శ్రీను నాయక్, నాగేశ్వరావు నాయక్, సిరి హాస్పిటల్ నాగు నాయక్, రవీందర్ నాయక్ మోహన్, బాలాజీ,నాగ రాజు చంటి, కోటేష్ నాయక్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

### - శివనామస్మరణతో మార్మోగుతున్న ఆలయాలు.- ఉదయం నుండే మహాశివుని దర్శనం కోసం క్యూ.- భక్తులు నమస్కారం శివనామ స్వరం మొక్కులు.



హుజురాబాద్ ఫిబ్రవరి 26 (తెలంగాణ పత్రిక) జమ్మికుంట శ్రీ విశ్వేశ్వర ఆలయంలో శివరాత్రి పర్వదిరాన భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా భక్తులు అధిక సంఖ్యలో వచ్చి భక్తిశ్రద్ధలతో శివనామ స్వరం మొక్కులు సమర్పించుకోవడం జరిగింది. పండితుడు మాట్లాడుతూ హిందువులు ఎంతో పవిత్రంగా జరుపుకునే అత్యంత ప్రాముఖ్యత కలిగిన పండుగల్లో మహాశివరాత్రి ఒకటి. మహాశివరాత్రి రోజున హిందువులు ప్రతి ఒక్కరు మహాశివుడిని పూజించి ప్రత్యేకమైన ఉపవాసాలు పాటిస్తారు. అంతేకాకుండా ఈరోజు భారతదేశ వ్యాప్తంగా ఉన్న శివాలయాలంతా శివనామ స్మరణతో మారుమోగిపోతాయి. ఈరోజు ప్రత్యేకమైన ఉపవాసాలతో పాటు జాగరణ చేయడం వల్ల ఎన్నో పాపాల నుంచి విముక్తి కలుగుతుందని పురాణాల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదాలు అందజేయడం జరిగింది. అలాగే వాసవి క్లబ్ సభ్యులు ఉదయం సేవా కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది. సాయంత్రం ప్రసాద వితరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి అధ్యక్షుడు అయితు రమేష్, సెక్రటరీ ట్రెజరర్ రేణికుంటరాజు, జిల్లా బాధ్యులు శ్రీనివాస్, వాసవి క్లబ్ సభ్యులు దొడ్డ వెంకటేశ్వర్లు, కాశం నాగరాజు, అయితు శ్రీనివాస్, మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సాయంత్రం వేళలో భక్తులకు ప్రసాదాలు వితరణ చేయడం జరిగింది.



## డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను

# సందర్శించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

### పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి.

ఏటూరునాగారం(ములుగు) ఫిబ్రవరి26 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: వరంగల్, ఖమ్మం,నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. బుధవారం సందర్శించారు. కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరుతెన్నులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తాగునీటి వసతి, భోజన వసతి, షామియానాలు ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేయగా, పీ.ఓ, ఏ.పీ.ఓ, ఓ.పీ.ఓలతో కూడిన బృందాలన్నీ హాజరయ్యాయా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. బ్యాలెట్ పద్ధతి ద్వారా పోలింగ్ ప్రక్రియను జరిపించాల్సిన తీరు గురించి, వెంట తీసుకెళ్లాల్సిన బ్యాలెట్ పత్రాలు, పోలింగ్ సామాగ్రి గురించి ప్రయోగాత్మకంగా వివరిస్తున్న తీరును గమనించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డి.ఆర్.సి సెంటర్లో ఎన్నికల విధులు నిర్వహించడానికి వచ్చిన ఏపీవో , పిఓ, ఓపిఓ, మైక్రో అబ్జర్వర్లు, అధికారులు పోలింగ్ లో ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన బస్సులను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి పీ.ఎస్ లకు తీసుకెళ్తున్న



సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తేవాలని సూచించారు. కాగా, జిల్లాలో 09 పోలింగ్ కేంద్రాలలో గురువారం ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు ఓటింగ్ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ మేరకు కలెక్టరేట్ కార్యాలయ ఆవరణల్లో బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేసి ఎన్నికల సిబ్బందికి పోలింగ్ సామాగ్రి అందించామని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి సిబ్బంది తమకు కేటాయించిన వాహనాలలో నేరుగా పోలింగ్ స్టేషన్లకు చేరుకుని పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేసుకుంటారని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ కొనసాగేలా అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఉంటుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో పీ.ఓ, ఏపీ.ఓ, ఇద్దరు ఓపీఓలను నియమించామని కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కలిగి ఉన్న వారు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## లక్ష్యాలకు దూరంగా పర్యావరణ పరిరక్షణ సదస్సులు

ప్రపంచం ఎదుర్కొంటున్న పర్యావరణ సమస్యలపై ఐక్యరాజ్యసమితి గత సంవత్సర కాలంలో నాలుగు సదస్సులు జరిపింది. అందులో ముఖ్యమైనది, నవంబర్–డిసెంబర్ (2024)లో జరిగిన కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్ (కాప్–సి.ఒ.పి)–29. అది 'బాకు' నగరం (అజర్ బైజాన్)లో జరిగింది. ఈ నగరం వింతగా సముద్రమట్టం కంటే కిందనుండే ప్రదేశం. వాతావరణ తీవ్రతలకు వేగంగా గురయ్యే ప్రదేశాలలో ఇదొకటి. ఈ సమావేశాలు 2023లో జరిగిన దుబై నగర (అరబ్ ఎమిరేట్స్) కాప్–28కి కొనసాగింపుగా జరిగాయి. అదేవిధంగా 2024లో జీవ వైవిధ్యత సంరక్షణపై కొలంబియాలోనూ, భూముల ఎడారీకరణ, కరువుపై సౌదీ అరేబియాలోనూ, ప్లాస్టిక్ వాడకంపై దక్షిణ కొరియాలోను చర్చలు జరిగాయి. ఈ సదస్సులలో వివిధ దేశాల (193) ప్రభుత్వ ప్రతినిధులు, విధాన నిర్ణయ నిపుణులు, పరిశ్రమాధిపతులు, స్వచ్ఛంద సేవా సంస్థల కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సమావేశాల ద్వారా అనుకొన్న లక్ష్యాలు సాధించే దిశగా అన్ని దేశాలు కృషి చెయ్యాలని, వాటికి తగిన సాంకేతికాలు, ఆర్థిక దన్ను సదరు దేశాల మధ్య విస్తరించబడాలని ఐక్యరాజసమితి ప్రణాళిక రూపొందించింది. ఈ నాలుగు సదస్సులు ఎప్పటిలాగే లక్ష్యాలకు దూరంగానే ముగిశాయి. ఈ నాలుగు అంశాలు ఒకదానికొకటి ముడిపడి వున్నాయి. జీవ వైవిధ్యతకు కలుగుతున్న సంక్షోభం పర్యావరణ పరిరక్షణతో ముడిపడి ఉంది. అలాగే పర్యావరణ పరిరక్షణలో కీలకమైన సాంకేతికాల వినియోగంతో ముడిపడి వుంది. ప్లాస్టిక్ వాడిక సామాజిక అంశాలు, భూ భాగాల క్షీణత కూడా పర్యావరణ పరిరక్షణతో ముడిపడి వున్నది. వీటివల్ల వలస వాదుల పీడనకు గురైన జాతులు, వర్ధమాన దేశాలు (బీద దేశాలు) అధికంగా నష్టపోతున్నాయని అర్థమౌతూనే వుంది. ఈ సంక్షోభాలు తీవ్రమౌతూనే ఉన్నాయి. ప్రపంచం ప్రమాదపుటంచుల్లోకి నెట్టబడుతున్నదని అనుభవాలు తెలుపుతూనే ఉన్నాయి. ఈ రకమైన చర్చలు గత 35 సంవత్సరాలుగా వివిధ దేశాల్లో జరపటం ఆనవాయితీగా మారింది. ఆచరణకు నోచుకోని తీర్మానాలను రూపొందించటమూ మానటం లేదు. గత సంవత్సరం జరిగిన ఈ నాలుగు సమావేశాల చర్చలు కూడా సమస్య పరిష్కార దిశలో లేవనే చెప్పాలి. ఒకవేళ పరిష్కారాలు సూచించినా, అవి ఆచరణకు అనుకూలమైనవని ఎక్కువ మంది భావించలేకపోతున్నారు. కారణమేంటి? ధనిక దేశాలకు, పేద దేశాలకు మధ్య ఉన్న అవసరాలు, అవకాశాలు భిన్నంగా ఉండటం ముఖ్య కారణమని తెలుస్తూనే ఉంది. అదేవిధంగా అభివృద్ధి చెందుతున్న దేశాలకు ధనిక దేశాలు ఆర్థిక, సాంకేతిక సహకారం అందించడంలేదు. దానికి ముఖ్య కారణం అభివృద్ధి చెందిన దేశాల మధ్య ఉన్న 'పోటీ', రాజకీయ ఎత్తుగడలు, ప్రపంచాన్ని తమ గుప్పెట్లో పెట్టుకోవాలనే హస్వ దృష్టి. అలాగే పూర్తిగా కార్పొరేట్ల పరిష్వంగంలో చిక్కుకున్న ప్రభుత్వాధినేతలు. కొలంబియాలో జరిగిన జీవ వైవిధ్యతను కాపాడుకొనే చర్చలు విఫలం కావటానికి మూలం, భూ వనరులను, సాంకేతికాలను వినియోగించే విధానాల పరమైన విభేదాలు. దక్షిణ కొరియాలో జరిగిన ప్లాస్టిక్ వినియోగం వల్ల వాటిల్లే ప్రమాదంపై చర్చల్లో వాణిజ్య కార్పొరేట్లకు పర్యావరణ ఉద్యమకారుల మధ్య అంతరం. అలాగే "బాకు" నగరంలో జరిగిన చర్చల్లో, పెట్రోలు ఉత్పత్తి దేశాల మధ్య, బొగ్గుపై ఆధారపడుతున్న దేశాల మధ్యనున్న విరుద్ధ అవగాహనలు, సాంకేతికాల విస్తరణకు సిద్ధపడని కార్పొరేట్ సంస్థల అభిప్రాయాలు%ో%వెరసి సరైన తీర్మానాలకు నోచుకోలేదు. ప్లాస్టిక్ ఎగుమతుల వల్ల ఆర్థిక లబ్ధి పొందుతున్న దేశాలు, తమకు అనుకూలమైన ప్రతిపాదలను చేశారు. అలానే శిలాజ ఇంధనాలు (పెట్రోలియం) ద్వారా ఆర్థిక వ్యవస్థను నడిపే దేశాలు వాటి నియంత్రణ విషయంలో సుముఖంగా లేవు. జీవ వైవిధ్యాన్ని కాపాడేందుకు కావాల్సిన ఆర్థిక సహకారమిచ్చేందుకు మిగతా దేశాలు సుముఖంగా లేవు. అనగా సాలీనా 700 బిలియన్ డాలర్ల ఖర్చుకు జీవ వైవిధ్యత వున్న బడుగు దేశాలు వెనకాడుతున్నాయి. వాతావరణ తీవ్రతల్ని అదుపులో ఉంచేందుకు కావాల్సిన 1.3 ట్రిలియన్ డాలర్ల సహాయాన్ని ధనిక దేశాలు ఇవ్వటానికి సిద్ధంగా లేవు. పైగా ప్రభుత్వేతర సంస్థలు, వ్యాపార వ్యవస్థలు (ధనిక దేశాల్లోవి) ఈ నిధిని సమకూర్చే విధంగా ప్రయత్నం చేయగలవని, అప్పటి వరకు కేవలం 300 బిలియన్ డాలర్లకు అందించగలమని ధనిక దేశాల ప్రతినిధులు చెప్పారు. ధనిక దేశాలకనుకూలంగానే తీర్మానాలు రూపొందాయి. అయినా ఆ నిర్ణయాలు ఆచరణలో అమలుకావడం కష్టమన్న అభిప్రాయం వ్యక్తమౌతోంది. కోపెన్‌హెగెన్, డెన్మార్క్ (2009) సదస్సుల నిర్ణయం ప్రకారం అభివృద్ధి చెందిన దేశాలు, 2020 నాటికి అభివృద్ధి చెందే దేశాలకు 100 బిలియన్ డాలర్ల నిధి సమకూర్చాలి. అయితే ఆ నిధి 2022 వరకు కూడా సమకూర్చబడలేదు. తరువాత అందించిన నిధితో అనుకున్న ప్రణాళికలను అమలు చెయ్యటంలో విఫలమైనాయి. కొనసాగింపుగా జరిగిన పారిస్ సదస్సు నిర్ణయాల అమలు అమెరికా వలన వెనకబడిపోయింది. కాప్ 28 (దుబై) ప్రకారం నిధి సమకూర్చటంలో అభివృద్ధి చెందిన దేశాల పాత్రను స్పష్టంగా తేల్చబడ్డది. ఆ సమావేశానికి అధ్యక్షుడైన సుల్తాన్ అహ్మద్ ఆల్జబర్ (యు.ఎ.ఇ పారిశ్రామిక మంత్రి, అబుదాబి ఆయిల్ కంపెనీ యజమాని) తన వ్యక్తిగత పలుకుబడితో నిధికి తగిన వనరులను సమకూర్చటం మొదలెట్టాడు. ఈ నేపథ్యంలో కాప్ 29 సమావేశం 1.3 ట్రిలియన్ డాలర్ల నిధిని సమకూర్చాలని ఎక్కువ దేశాలు (భారత దేశంతో సహా) కోరాయి. ఆ నిధిని 2030 నాటికి అభివృద్ధి చెందే దేశాలకు అందించాలని తీర్మానించాయి. కాని అభివృద్ధి చెందిన దేశాలు కేవలం 300 బిలియన్ డాలర్ల నిధినే 2035 నాటికి సమకూరుస్తామని తేల్చాయి. మరి వర్ధమాన దేశాల ఆచరణ ఎలా వుంది? దానికి ఉదాహరణగా భారతదేశ అనుభవాన్ని చూద్దాం. మాంట్రియల్ (కెనడా) సమావేశం (2009) నుండి ఈ చర్చల్లో భారతదేశం పాల్గొంటూనే ఉంది. ఆ తీర్మానంలో పేర్కొన్న "ఓజోన్ పొర రక్షణ" కార్యక్రమానికి తగిన ప్రణాళికల్ని అమలు జరుపుతామని నొక్కిచెప్పింది. అయితే అది అమలు చెయ్యటంలో చాలా దేశాల మాదిరి భారతదేశం వెనకబడ్డది. శిలాజ ఇంధనాల వాడకంలో, వ్యవసాయ రసాయనాల వినియోగంలో, క్లోరోఫ్యూరో కార్బన్లను నియంత్రించటంలో విఫలమైంది. అందుకే ఇప్పుడు 1.3 ట్రిలియన్ డాలర్ల నిధి కోసం, సంక్షోభపు అంచుల్లోకి నెట్టబడ్డ దేశాల మాదిరిగా ఎదురు చూస్తున్నది. అందులో 600 బిలియన్లు గ్రాంట్ రూపంలోనూ, టెక్నాలజీల పరంగానూ ఉండాలని కోరుతున్నది. పైగా 2026 నాటికి "భారత కార్బన్ బడ్జెట్" రూపొందుతుందని చెప్పుకొచ్చింది. అయినా మనం బొగ్గును వదల్లేం! పెట్రోలియం దిగుమతుల్ని తగ్గించలేం. ప్లాస్టిక్ వస్తువుల్ని అదుపు చెయ్యలేం. ఫ్లెక్సీలు లేకుండా బతకలేం. జీవ వైవిధ్యమున్న ప్రాంతాల్ని, ముంపు భూముల్ని రక్షించలేం. 2022–2024ల్లో సంభవించిన తుఫాన్లు, వేసవి తాపాలు మనల్ని హెచ్చరిస్తున్నా, మన లక్ష్యం వాణిజ్య కార్పొరేట్లకు రాయితీలు, ఓటర్లకు తాయిలాలు! అందుకే మనం "హిపోక్రసీ" ప్రహసనంలో ప్రముఖులం.

# జోరుగా 'బెల్ట్' దందా

# 24 గంటలు ఎనీ టైం మందు

**- ఎలక్షన్ కోడ్ బేఖాతర్ - పినపాక మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నట్టా లేనట్టా - ఎన్నికల కోడ్ నిబంధన బెల్ట్ షాపులకు వర్తించదా - పినపాక మండలంలో యథేచ్ఛగా బెల్ట్ షాపుల నిర్వహణ- సిండికేట్ నీడలో మద్యం దందా.- మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు**







పినపాక,,పిబ్రవరి 26(తెలంగాణ పత్రిక) పినపాక మండలంలో జోరుగా బెల్ట్ షాపులు కొనసాగుతున్నాయి. గ్రామానికి ఐదు నుండి ఏడు వరకు బెల్ట్ షాపులు నడుస్తున్నాయి. టీచర్ ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్న మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు బెల్ట్ షాపుల సైడ్ చూడకపోవడంతో బెల్ట్ షాప్ యజమానులు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తూ 24 గంటలు మందు అమ్ముతున్నారు. పినపాక మండలంలో మూడు వైన్ షాపులు ఉండగా అందులో ఒకటి సిండికేట్ వైన్ షాప్. బెల్ట్ షాపులకు నిత్యం సిండికేట్ నుండే మందు సరఫరా జరుగుతుంది. సిండికేట్ కాకుండా బయట నుండి మందు వస్తే వెంటనే వారిపై యాక్షన్ తీసుకుంటూ మూడు పువ్వులు ఆరు కాయలుగా సిండికేట్ వైన్ షాపు నిర్వహిస్తూ ప్రజల ప్రాణాలను హరిస్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. వైన్ షాప్ కన్నా రెండంతలు ఎక్కువగా బెల్ట్ షాపులోనే అమ్మకాలు జరుగుతున్నాయని ప్రజలు పేర్కొంటున్నారు. పినపాక మండలంలో మూడు షాపులు కలిపి సిండికేట్ ఏర్పడి బెల్ట్ షాపులకు సరఫరా చేస్తున్న విషయం తెలిసింది సిండికేట్ ఆఫీస్ ముందు గమనిక బోర్డు ఏర్పాటు చేసి ఎమ్మెల్సీ ఎన్నికల పిబ్రవరి 25 2025 సాయంత్రం నాలుగు గంటలకు సిండికేట్ బంద్ బెల్ట్ షాపులు ఉంటాయి. ఫిబ్రవరి 26,,27 తారీకులలో వైన్ షాపులు సిండికేట్ బంద్ అని బోర్డు ఏర్పాటు చేసి బెల్టు షాపులు 26,, 27 తారీకు లకు సరిపడా మద్యం సరఫరా చేసి బెల్టు షాపులు నడుస్తాయి అని బోర్డు పెట్టడంలో అంతర్యం అ ఏమిటో అని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం నుండి అనుమతులు పొందిన మద్యం షాపులకు ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నిబంధన వర్తించినప్పుడు ఎటువంటి అనుమతులు లేని బెల్టు షాపులకు ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ వర్తించదా అని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పినపాక మండలం క్రాస్ రోడ్ లోని మద్యం షాపులకు ఆనుకొని ఉన్న బెల్టు షాపులు ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కు విరుద్ధంగా మద్యం అమ్ముతుంటే అధికారులకు కనిపించడం లేదా అని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం నుండి లైసెన్స్ పొందిన బార్ అండ్ రెస్టారెంట్ల మాదిరిగా బెల్టు షాపులను యజమానులు మద్యంతోపాటు సిట్టింగ్ సౌకర్యంతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించడం విశేషం ఎమ్మెల్సీ కోడ్ అమలులో ఉన్న అక్కడికి బెల్ట్ షాపుల వైపు కన్నెత్తి చూసిన అధికారులు లేరు ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన బెల్ట్ షాపుల యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. యువత, రైతులు గ్రామాల్లో మందు దొరకడంతో మందుకు బానిస అవుతున్నారనీ గ్రామాల్లోని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి ఒంటిగంటకు కూడా బెల్ కొడితే బెల్ట్ షాప్ లో మందు దొరుకుతుందని ఇంత జరుగుతున్న అధికారులు అలసత్వం వహించడం వెనుక ఆంతర్యం ఏమిటో అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు బెల్ట్ షాపులను మూసివేయాలని ప్రజలు కోరుతున్నారు.

## శివాలయంలో మంత్రి ఉత్తమ్ దంపతులు ప్రత్యేక పూజలు






హుజూర్ నగర్ నగర్ నియోజక ఇన్చార్జి, ఫిబ్రవరి 26(తెలంగాణ పత్రిక): సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజక వర్గం మేళ్లచెరువు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఇష్ట కామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభు లింగేశ్వర స్వామి వారి దేవాలయంలో మహాశివరాత్రి పండుగ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,పద్మావతి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఇట్టి కార్యక్రమంలో మంత్రి ఉత్తమ మాట్లాడుతూ ప్రసిద్ధిగాంచిన ఈ దేవాలయంకు ప్రభుత్వం నుండి కోటి రూపాయల నిధులను ఇవ్వడం జరిగిందని రానున్న రోజుల్లో దేవాలయాన్ని మరియు మండలాన్ని అభివృద్ధి దిశగా తీసుకువెళ్తానని సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని శివయ్య ఆశీస్సులు భక్తులందరిపై ఉండాలని వారిని చల్లగా దీవించాలని రాష్ట్ర సుభిక్షంగా ఉండాలని అన్నారు. వారి వెంట మాజీ ఎమ్మెల్యే కోదాడ వేనేపల్లి చందర్రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ అమ్మపల్లి శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్






తెలంగాణ పత్రిక /రంగారెడ్డి జిల్లా బ్యూరో మహాశివరాత్రి పుణ్యోత్సవం సందర్భంగా అమ్మపల్లి శివాలయంలో భక్తిభావంతో కూడిన ప్రత్యేక పూజలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా శంషాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్ శివునికి అభిషేకం చేసి, ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. శివాలయంలో శివలింగానికి పవిత్ర జలం, పాలు, తులసి ఆకులు, బిల్వపత్రాలు మరియు ఇతర పూజా సామగ్రితో అభిషేకం చేయబడింది. ఈ సందర్భంగా శివుని ఆరాధనకు భక్తులు వివిధ ప్రదేశాల నుండి వచ్చి పాల్గొన్నారు. గడ్డం శేఖర్ యాదవ్ తన భక్తి భావాన్ని వ్యక్తం చేస్తూ, ఈ పుణ్యోత్సవం సందర్భంగా ప్రజలందరికీ శివుని కృప, ఆశీర్వాదాలు లభించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు,ప్రజలు శివుని నామస్మరణ చేస్తూ, ఈ పుణ్యోత్సవం యొక్క పవిత్రతను మరింతగా ఎక్కువ చేసారు. శివాలయం చుట్టూ భక్తి మరియు ఆనందం యొక్క వాతావరణం నెలకొంది. మహాశివరాత్రి పుణ్యోత్సవం సందర్భంగా అమ్మపల్లి శివాలయంలో జరిగిన ఈ ప్రత్యేక పూజలు భక్తుల మనస్సులను శాంతి మరియు ఆనందంతో నింపాయి. గడ్డం శేఖర్ యాదవ్ తన భక్తి భావాన్ని వ్యక్తం చేస్తూ, ఈ పుణ్యోత్సవం యొక్క ప్రాముఖ్యతను మరింతగా హైలైట్ చేశారు.

## మహా శివరాత్రి సందర్భంగా శైవ క్షేత్రాలను దర్శించుకున్న ఎమ్మెల్యే పాయం

**- చింతల బయ్యారం ఉమా నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజ,అభిషేకం.-అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం.-అనంతరం సీతంపేట రాజరాజేశ్వర స్వామి దర్శనం**





పినపాక,, పిబ్రవరి 26(తెలంగాణ పత్రిక):మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రాలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా చింతల బయ్యారం లోని ఉమా నీలకంఠేశ్వర స్వామి ఆలయ కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యే పాయం కు ఘన స్వాగతం పలికారు. అనంతరం నీలకంఠేశ్వర స్వామికి ప్రత్యేక పూజ అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే పాయం చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు పురాతనమైన శివాలయంగా పేరొందిన ఉమా నీలకంఠేశ్వర స్వామి గుడి గోదావరి పక్కనే ఉండటం చేత తమ గ్రామానికి పుష్కర ఘాటు, గుడి అవరణలో కళ్యాణ మంటపం, గుడి సమీపంలో సీసీ రోడ్లు మంజూరు చేయాలని, గుడి అభివృద్ధి చేయాలని కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పాయం, ఎన్నికల కోడ్ ముగియగానే ఆయా అభివృద్ధి పనుల కోసం కృషి చేస్తానన్నారు. అనంతరం గొట్టెళ్ళ గ్రామం వద్ద ఉన్న శివాలయాన్ని దర్శించుకున్నారు. అక్కడి నుంచి సీతంపేట లో రాజరాజేశ్వర స్వామి దర్శనానికి విచ్చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకి ఆలయ కమిటీ చైర్మన్ బండారు నరేందర్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుడికి ప్రహరీ గోడ నిర్మాణం చేయాలని కోరారు. సహకరించి, ఆలయ అభివృద్ధి కి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొడిశాల రామనాథం, మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, వీ. లక్ష్మిరెడ్డి, ఎస్ తిరుపతి రెడ్డి, జీ శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచులు తోలెం కళ్యాణి, కొర్సా కృష్ణం రాజు, ఆలయ కమిటీ నిర్వాహకులు పోనగంటి శివకృష్ణ, శ్రీను, సాంబశివరావు, ఖాదర్ బాబు, రాంబాబు, రాజేష్, అరే నవీన్, బండారు సాంబ, శ్రీను, శంకర్, సమ్మయ్య, గుట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పోయిన బంగారు నగలు లభ్యం

కామారెడ్డి, ఫిబ్రవరి 26,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):కామారెడ్డి జిల్లా సింగరాయపల్లి గ్రామానికి చెందిన చిన్నం వెంకటలక్ష్మి, పని నిమిత్తం రెండు రోజుల క్రితంకామారెడ్డికి వచ్చి, కిరాణా దుకాణంలో వస్తువులు తీసుకుంటుండగా అనుకోకుండా ఆమె చేతి పర్సు లో పెట్టుకున్న దాదాపు మూడు తులాల పుస్తెలతాడు పడిపోయింది. ఇంటికి వెళ్లిన ఆమె ఇట్టి విషయాన్ని గమనించి, ఈ రోజు పోలీస్ స్టేషన్కు వచ్చి సమాచారం ఇవ్వగా, వెంటనే అక్కడ ఉన్న సిసిటీవీ కెమెరాలను పరిశీలించిన అనంతరం, గడ్డమీది తండా, కొండాపురం, సిరికొండ మండలానికి చెందిన భూక్య కాశీరాం, భూక్య రంభ అనే దంపతులకు పుస్తెలత్రాడు దొరికినట్టుగా తెలుసుకొని, వెంటనే వారికి పిలిపించి అడగగా, వారు పుస్తేలత్రాడు దొరికిన విషయాన్ని చెప్పి, ఆ పుస్తెలతాడును మాకు అప్పగించడం జరిగింది... బాధితురాలను పిలిచి, ఆమెకు వారి సమక్షంలోనే పుస్తెలతాడును అప్పగించడం జరిగింది. పుస్తెలతాడును పోగొట్టుకున్న వెంకటలక్ష్మి యొక్క ఆనందానికి అవధులు లేకుండా పోలీసు వారిని కొనియాడడం జరిగింది. ఈ సందర్భంలో పుస్తెలతాడును అప్పగించిన కాశీరాం దంపతులను మరియు సిసిటివి కెమెరాలు పరిశీలించి పుస్తెలతాడుని బాధితురాలికి అప్పగించడంలో కీలకపాత్ర వహించిన పోలీస్ కానిస్టేబుళ్లు రాజు, విజయ్, విశ్వనాథ్, నరసింహులను అభినందించారు.

## పరమేశ్వరుడిని దర్శించుకున్న ఎస్సై రాజ్ కుమార్



పినపాక,, పిబ్రవరి 26,,(తెలంగాణ పత్రిక)పినపాక: మండలంలోని సీతం పేట గ్రామంలో గల శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి సందర్భంగా ఈరోజు ఉదయం ఇ .బయ్యారం ఎస్సై ఇమ్మిడి రాజ్ కుమార్ స్వామివారిని దర్శించుకున్నారు, స్వామివారికి అభిషేకం నిర్వహించి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తులం దరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించినట్లు రాజ్ కుమార్ తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షులు బండారు నరేంద్ర ఆధ్వర్యంలో కమిటీ వారు శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా కమిటీ వారు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

## వాసవి క్లబ్ నూతన అధ్యక్షుడికి సన్మానం

పాలకుర్తి ఫిబ్రవరి 26(తెలంగాణ పత్రిక):పాలకుర్తి వాసవి క్లబ్ ప్రెసిడెంట్ గా నూతనంగా ఎన్నికైన మెతుకు రాజు కు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ హనుమాన్ల ఝాన్సీ రెడ్డి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఏఎంసీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, దేవస్థాన డైరెక్టర్ బోనగిరి సాగర్ తదితరులు పాల్గొన్నారు.



## శివనామస్మరణతో మారుమోగిన శ్రీ పాండురంగ భజన మందిరం




కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 26 ( తెలంగాణ పత్రిక)శ్రీ పాండురంగ భజన మందిరం లో వేంచేసి ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం లో ఈరోజు శివ రాత్రి పురస్కరించుకొని భక్త జనసందోహంతో తో శివ నామ స్మరణతో మారుమోగింది... ఉ 4:00 గం నుండి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం...7 గం నుండి ఏకవర రుద్రాభిషేకం అతి వైభవ పెతంగా నిర్వహించడం జరిగింది భక్తులు తెల్లవారుజామునే దేవాలయం చేరుకొని అభిషేకములు ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు

## భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి ఫిబ్రవరి 26: మండల కేంద్రం ఇనుగుర్తి తో పాటు వివిధ గ్రామాలలో మహాశివరాత్రి పర్వదినాన్ని బుధవారం అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు.వేకువజామునే తలంటు స్నానాలాచరించి శివాలయాలకు వెళ్లి అభిషేకాలు చేశారు.శివనామ స్మరణలో మునిగిపోయారు. ఉపవాసాలు,జాగరణలు పాటించారు. మండల కేంద్రం ఇనుగుర్తి చారిత్రక పురాతన శివాలయం తో పాటు చిన్న ముప్పారం లక్ష్మీపురం లలోని శివా లయాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజలు అభిషేకాలు చేశారు.కాగా పలు గ్రామాలకు చెందిన శివ భక్తులు పాలకుర్తి వేములవాడ తదితరశైవక్షేత్రాలకు తరలి వెళ్లారు.

## మహాశివరాత్రి సందర్భంగా విద్యార్థి చిత్రలేఖనం







నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-ఫిబ్రవరి 26:- మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బైంసా పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ గుజిరి గల్లి పాఠశాలలో చదువుతున్న ఐదవ తరగతి విద్యార్థి తోట వర్ధన్ మహాదేవ్ అనే పేరిట ఆ శివుని బొమ్మ గీసి అందరి చేత శభాష్ అనిపించుకున్నాడు.

ఈ సందర్భంగా చిత్రాన్ని చూసిన పాఠశాల ఉపాధ్యాయులు చరవాణిలో విద్యార్థి తో పాటు తల్లిదండ్రులకి శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థుల్లో దాగున్న నైపుణ్యాన్ని తట్టి లేపేందుకు ఉపాధ్యాయులు ఎప్పుడు వారికి వెన్నంటి ఉంటారని తెలపడంతో పాటు తల్లిదండ్రుల సహకారంసైతం చాలా ముఖ్యమని తెలియజేశారు ఏది ఏమైనప్పటికీ మహాశివరాత్రి రోజున శివుడి బొమ్మ గీసి శివరాత్రి రోజున శివయ్యకి అంకితం అంటూ ఆ చిన్నారి విద్యార్థి తోట వర్ధన్ సంతోషం వ్యక్తం చేసాడు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన యువ నాయకులు కానం ప్రేమ్ కుమార్ గౌడ్

తెలంగాణ పత్రిక / రంగారెడ్డి జిల్లా బ్యూరో :కొండారెడ్డిపల్లి గ్రామంలో కుమ్మరి రాములమ్మ నిన్న రాత్రి మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న యువ నాయకులు,కానం ప్రేమ్ కుమార్ గౌడ్,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా, అంత్యక్రియల నిమిత్తం 5,000 ఐదు వేల రూపాయలులి ఆర్థిక సహాయం గా కానం ప్రేమ్ కుమార్ గౌడ్ తన తండ్రి రవీందర్ గౌడ్ ద్వారా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రముఖులు కుమ్మరి సత్యనారాయణ,కానం యాదయ్యగౌడ్,శివ, దశరథ్,లింగం,కర్ణాకర్ పాల్గొన్నారు. వారు కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేసి, ఈ దుఃఖ సమయంలో కుటుంబానికి మద్దతు అందించారు. కుమ్మరి రాములమ్మ మరణం గ్రామ ప్రజలందరికీ బాధను కలిగించింది. యువ నాయకులు కానం ప్రేమ్ కుమార్ గౌడ్, గ్రామ పెద్దలు కుటుంబానికి అందించిన సహాయం మరియు సానుభూతి ఈ కష్ట సమయంలో కుటుంబానికి ఓదార్పునిచ్చాయి. లిలికుమ్మరి రాములమ్మ ఆత్మకు శాంతి లభించాలని ప్రార్థిస్తున్నాము.కానం ప్రేమ్ కుమార్ గౌడ్ యొక్క ఈ సహాయం, సానుభూతి సమాజంలో సేవా భావనకు ఒక ఉదాహరణగా నిలుస్తుంది. ఆయన వంటి యువ నాయకులు సమాజంలో సానుకూల మార్పుకు దోహదపడుతున్నారు.



# మొక్కజొన్న రైతులకు న్యాయం చేయకపోతే కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేస్తాం...

**- పాత్రికేయుల సమావేశం లో రైతుల ఆవేదన..- సిబిఐ విచారణ చేపట్టాలని... ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి..- కంపెనీ ఆర్గనైజర్ల బ్యాంక్ ఖాతాలను సీజ్ చేయాలి..- అధికార ప్రతి పక్ష పార్టీల పైన రైతుల ఆగ్రహం..- ఎమ్మెల్యే పైన నిప్పులు చెరిగిన మొక్కజొన్న రైతులు..**

వెంకటాపురం (తెలంగాణ పత్రిక ) ఫిబ్రవరి 26:బహుళ జాతి విదేశీ విత్తన ఉత్పత్తి కంపెనీలు ఒప్పంద వ్యవసాయం పేరుతో రైతులను దగా చేస్తున్నారని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి మండిపడ్డారు. ములుగు జిల్లా వెంకటాపురం, వాజేడు మండలాల మొక్కజొన్న రైతులు వెంకటాపురం మండల కేంద్రంలో ని ప్రభుత్వ విశ్రాంతి భవనం లో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. సింజెంట, హైటెక్, సీపీ లాంటి విత్తన కంపెనీలను అడ్డు పెట్టుకొని తమని లక్షల రూపాయల మేరకు మోసం చేసినట్టు రైతులు పత్రికా ముఖంగా ఆవేదన వెళ్ళండించారు.తమ శ్రమను దోచు కుంటూ ఉన్నట్టు రైతులు తెలిపారు. రైతుల ఉసురు తగులుతుంది అని అన్నారు. బాండ్ వ్యవసాయం అని మోసం చేసి నట్టు తెలిపారు. కంపెనీల తో డీలర్లు ఒప్పందం చేసుకొని రైతులను కూలీలు మార్చినట్టు తెలిపారు. కంపెనీ నుండి వచ్చే ప్రయోజనాలను డీలర్లే హస్తంగతం చేసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. కంపెనీ అధిక ధర నిర్ణయిస్తే, డీలర్ దానిలో సగంకూడా ఇవ్వడం లేదన్నారు. ఆర్డిఓ విచారణ పూర్తిగా లోపభూయిష్టంగా ఉందన్నారు. రైతులను, కంపెనీ మేనేజర్లను, డీలర్లతో కలిపి విచారించక పోవడం లో ఏదో ఆంతర్యం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. డీలర్లు ఏజెన్సీ ప్రాంత రైతులకు వ్యవసాయం చేయడం రాదని అధికారులను తప్పుత్రోవ పట్టించడం పైన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.



చేనుకు చీడ పట్టినట్టు రైతుకు డీలర్ల రూపంలో చీడ పట్టిందని అన్నారు. మూడు ఏళ్లుగా ఈ దందా జరుగుతోందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే స్పందించక పోవడం పైన నర్సింహామూర్తి మండిపడ్డారు. అధికార ప్రతి పక్ష పార్టీలను అడ్డుపెట్టుకొని డీలర్లు కోట్ల రూపాయలు సంపాదించి రాజకీయ నాయకుల అవతారం ఎత్తు తున్నారని అన్నారు. కోట్ల రూపాయల మొక్కజొన్న కుంభకోణం పైన ప్రభుత్వం సిబి ఐ విచారణకు ఆదేశించాలని రైతులు డిమాండ్ చేశారు. వ్యవసాయ మంత్రిని అడ్డు పెట్టుకొని చేస్తున్న ఆగడాలను పార్టీల పెద్దలు అడ్డుకోవాలని కోరినారు. వాజేడు వెంకటాపురం గ్రామాలకు చెందిన మొక్కజొన్న రైతులు పాల్గొన్నారు..

# జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్



భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ రిపోర్టర్ 26 ఫిబ్రవరి( తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు సమావేశం మందిరంలో జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశంను జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్ బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేసుల పురోగతిపై వివిధ పోలీస్ అధికారులతో పోలీస్ స్టేషన్ ల వారీగా అడిగి తగిన సలహాలు ఇచ్చారు. వారంట్ పెండింగ్ లో ఉన్న కేసులను త్వరతగతిగా అమలు పరచాలని నిందితులు దొరకని వారికి సంబంధించిన జామిన్ దార్లకు నోటీసులు ఇచ్చి కోర్టుకు పిలిపించాలని సూచించారు. కేసులలో సాక్ష్యం షెడ్యూల్ ఇచ్చిన కేసులలో కేసు ప్రాపర్టీని షెడ్యూల్ ప్రారంభించక ముందే కోర్టులో నమోదు /డిపాజిట్ చేయవలసి ఉంటుందని, రిపోర్టు వచ్చిన తదుపరి మాత్రమే అటు రిపోర్టుతో పాటు ఛార్జిషీట్ లు దాఖలు



చేయాలని సూచించారు. పోలీస్ అధికారులు స్టేషన్ల వారీగా చార్జీషీట్లు నెలలో మొదటి వారం నుండి దాఖలు చేయాలని ఆఖరి వారంలో దాఖలు చేస్తే అదే నెలలో వెరిఫికేషన్ కు సమయం సరిపోదని తెలిపారు.ఆర్ అండ్ బి అధికారులతో జిల్లా కోర్టులో కట్టుబడి కట్టే అకౌంట్ ఆఫీసర్ రూము, చాంబర్,నూతన కోర్టులను వారంలో పూర్తి చేయాలని, మణుగూరు కోర్టు రేనివేషన్,కోర్టు కాంపౌండ్, రోడ్డు పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈనెల 8న జరగనున్న జాతీయ లోకాదాలత్ లో అత్యధిక కేసులను పరిష్కరించుటకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ జి. భానుమతి,న్యాయమూర్తులు బత్తుల రామారావు, ఏ.సుచరిత, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ కొత్తగూడెం డిఎస్పి ఎండి. అబ్దుల్ రెహమాన్ ఇల్లందు మణుగూరు డిఎస్పీలు జిల్లాలోని సర్కిల్ ఇన్స్పెక్టర్లు, భద్రాచలం,ఇల్లందు జైలు సూపరింటెండెంట్ లు,, ఎస్సైలు కలెక్టర్ ఆఫీస్ సూపరింటెండెంట్ (తాసిల్దార్) శ్రీనివాస్,ఆర్ అండ్ బి అధికారులు, కోర్టు పిసిలు, నోడల్ ఆఫీసర్ జి. ప్రవీణ్ కుమార్ లైజాన్ ఆఫీసర్లు వీరబాబు అబ్దుల్ ఘని తదితరులు హాజరయ్యారు.

# పట్టపగలే చోరీలు .. రెచ్చిపోయిన దొంగలు గంటల వ్యవధిలో మూడు ఇళ్లలో చోరీ

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-26 ఎలాగో శివరాత్రి ఎలాగైనా తెల్లవారు జామున నుంచే భక్తులు ఆలయాల వద్ద బారులు తీరుతారు కదా అదే అదనుగా భావించింది ఓ దొంగల ముఠా పక్కగా ప్రణాళిక వేసుకుంది అందుకు అనువుగా శివారు ప్రాంతాల్లో సింగిల్ ఇండ్లమీదే డేగ కన్ను వేసింది.బుధవారం శివరాత్రి పండగ నేపథ్యంలో దర్శనం కోసం భక్తులు ఉదయం9 గంటాలకే నగరంలో ఆయా శివాలయాలకు పోటెత్తారు. దైవ దర్శనమే కదా ఇలా వెళ్లి గంట రెండు గంటల్లోగా వచ్చేస్తామని భరోసా తాళం వేసి వెళ్లారు. కానీ దర్శనం చేసుకొని తిరిగి వచ్చి చుస్తే ఇల్లు లూటీ అయ్యాయి. జస్ట్ రెండు గంటల వ్యవధిలో నగర శివారు లో మూడు ఇండ్లనుదోచేశారు.ఏక శీలా నగర్ లో పెద్దమ్మ గుడి సమీపం లో ఉండే కిరాణా వ్యాపారి రవీందర్ ఇంటికి ఉదయం 10:30 తాళం వేసిగుడి కి వెళ్లి కొద్ది నిమిషాల్లో వచ్చి చుస్తే తాళం పగల గొట్టి రూ 60 వేల నగదు ఎత్తుకెళ్లారు ఇంట్లో నగలున్న అవి చోరీ కాలేదు. అలాగే గంగాస్థాన్ లో రియల్టర్ బలరాం రెడ్డి ఈ మద్యే కేశాపుర్ వెళ్లే దారి లో ఇల్లు కట్టుకున్నాడు మధ్యాహ్నామే 12:30 కి తాళం వేసి కంటేశ్వర్ గుడికి వచ్చి దర్శనం చేసుకొని 1:15 కు వెళ్లే సరికి తాళం



పగల గొట్టి ఉంది ఇంట్లో వెళ్లి చుస్తే బీరువా లో చిన్న కూతురు కు చెందిన సుమారు 25 తులాల నగలు మాయం అయ్యాయి. అలాగే ఆర్టీసీ కాలొనీ లో రవీందర్ సైతం గుడికి వెళ్లి వచ్చే లోపు ఇంటి తాళంపగల గొట్టేసి రెండు తులాల నగలు ఎత్తుకెళ్లారు. మూడు చోరీ లు ఒకే తరహాలో జస్ట్ రెండు గంటల లోపే జరిగాయి. అదికూడా పట్టపగలే చోరీ లకు పాల్పడింది ఒక్కడేనా లేదా మరేదైనా ముఠా ఉందా అనేది అరా తీస్తున్నారు. ఏకశిలా నగర్ లోని సీసీ కెమెరా ఫుటేజ్ కి చిక్కిన ఫోట

# అర్హత కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 26 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని, రామచంద్ర డిగ్రీ కాలేజ్ ఆవరణంలో, గురువారం జరగనున్న ఉపాధ్యాయ ఎన్నికల పోలింగ్ లో అర్హత కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు తన ఓటు హక్కును వినియోగించుకొని విజయవంతం చెయ్యాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం కొత్తగూడెం శ్రీ రామచంద్ర డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన ఉపాధ్యాయులు అందరూ ప్రశాంతమైన వాతావరణం లో తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు గాను అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు తమ ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. గురువారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ ప్రక్రియ జిల్లాలో 23 పోలింగ్ కేంద్రాల్లో కొనసాగుతుందని ఆయన తెలిపారు. జిల్లాలో ఏడు రూట్లు ఏర్పాటు చేయడం జరిగిందని,ప్రతి రూటుకి ఒక సెక్టార్ అధికారి మరియు ఒకటు రూట్ ఆఫీసర్ను నియమించడం జరిగిందని తెలిపారు. పిఓలు మరియు ఏపీవోలకు పోలింగ్ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు చేపట్టవలసిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు.ఓటర్లుఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లు ఉండవు. బ్యాలెట్ పేపర్ మాత్రమే ఉంటుంది.బ్యాలెట్ పేపర్ పై పోటీ చేస్తున్న అభ్యర్థి పేరు, ఫొటో ఉ



ంటాయి.ప్రాధాన్య క్రమంలో ఓటరుకు నచ్చిన అభ్యర్థి పేరు ఎదురుగా ఉన్న గడి లో "1" నెంబరు వేయాలి. ఎన్నికల. అధికారులు ఇచ్చిన వాయిలెట్ పెన్నుతో మాత్రమే వేయాలి అని కలెక్టర్ సూచించారు. ఓటర్లు ఎన్నికల సంఘం అనుమతించిన ఏదేని గుర్తింపు కార్డును వెంట తీసుకురావాలని సూచించారు. ఓటర్లకు వారి యొక్క క్రమ సంఖ్య వివరాలు తెలిసే విధంగా పోలింగ్ కేంద్ర వద్ద ఓటర్ రికగ్నైజేషన్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట ఎలక్షన్ సూపర్డెంట్ దారా ప్రసాద్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయులు సమాజాభివృద్ధికి పాటుపడాలి

### కామారెడ్డి జిల్లా ఎస్పీ సింధు శర్మ



కామారెడ్డి, ఫిబ్రవరి 26,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) పాత్రికేయులు సమాజాభివృద్ధికి తమ వంతు కృషి చేయాల్సిన అవసరం ఉందని కామారెడ్డి జిల్లా ఎస్పీ సింధు శర్మ అన్నారు. టి యు డబ్ల్యు జె ఆధ్వర్యంలో జర్నలిస్టులు రూపొందించిన డైరీని ఎస్పీ ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అవినీతి రహిత సమాజం కోసం ప్రతి ఒక్క జర్నలిస్టు చేయాలని సూచించారు ప్రభుత్వం ప్రజలకు వారధిగా ఉంటూ సమాజాభివృద్ధికి పాటుపడాలన్నారు చట్టాలపై అవగాహన కల్పించేందుకు త్వరలో పాత్రికేయులకు శిక్షణ తరగతులను ఏర్పాటు చేస్తామని ఎస్పీ వివరించారు ఈ కార్యక్రమంలో ఏపిడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు రజినీకాంత్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు శ్రీనివాస్ వెంకటేష్ పాల్గొన్నారు.

## ఫ్లెక్సీ చించివేతపై ఆగ్రహం





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-26 మహాశివరాత్రిసందర్భంగా ఆర్మూర్ సిద్దుల గుట్ట ఘాట్ రోడ్డు సమీపంలో ఈరవత్రి రాందాస్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఫ్లెక్సీ ఏర్పాటు చేసిన గంటకే గుర్తు తెలియని వ్యక్తులు ఫ్లెక్సీని చింపి వేశారు. దీంతో ఫౌండేషన్ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తామేలాంటి పార్టీకి సంబంధించిన వాళ్లం కాదని, ఫౌండేషన్ తరఫున ఫ్లెక్సీ ఏర్పాటు చేస్తే చించివేయడం సరైన పద్ధతి కాదన్నారు.

## బుగ్గ రామలింగేశ్వర ఆలయానికి మరింత అభివృద్ధి చేస్తాం

### ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ



కామారెడ్డి, ఫిబ్రవరి 26,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేసే భాగ్యాన్ని ఆ దేవుడు నాకు కల్పించాడని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మహాశివరాత్రి సందర్భంగా బుధవారం రామారెడ్డి మండలం మద్దికుంట లోని బుగ్గ రామలింగేశ్వర ఆలయాన్ని ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆయన వెంట ఆలయ కమిటీ ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కాగితాలు పాల్గొన్నారు.

## సెల్ టవర్ ఎక్కి హల్ చల్ చేసిన యువకుడు



నార్సింగి ఫిబ్రవరి 26 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రానికి చెందిన కుష్టి భరత్ కుమార్ బుధవారం రోజున ఉదయం సెల్ టవర్ ఎక్కి ఆత్మహత్య చేసుకుంటానని హల్ చల్ చేశాడు.స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొన్న భరత్ కుమార్ తో మాట్లాడి టవర్ దిగలే ఒప్పించారు.అనంతరము భరత్ కుమార్ కు కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇచ్చారు.ఆత్మహత్య సమస్యలకు పరిష్కారం కాదని ప్రాణం చాలా విలువయ్యిందిని పోతే తిరిగి రాదని ఏదైనా సమస్య ఉంటే కుటుంబ సభ్యుల,పెద్దలతో చర్చించి సమస్య ను పరిష్కరించుకోవాలని అన్నారు.మొత్తం మీద భారత్ కుమార్ కథ సుఖంతము అవ్వడము తో అందరు ఊపిరి పీల్చుకున్నారు.

## పలు శుభకార్యాల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు,

కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 26 (తెలంగాణ పత్రిక) కొత్తగూడెం నియోజకవర్గం , చుంచుపల్లి మండలం,3 ఇంక్లైన్ సింగరేణి బంగ్లోస్ నందు దారా.రమేష్ బాబు - నాగలక్ష్మి గారి దంపతుల కుమారుడు రవి సత్యసాయి మణికంఠ వెడ్స్ సుష్మాంజలి వివాహ విందు వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పాల్వంచలోని వరలక్ష్మి పంక్షన్ హాల్ నందు ఇర్సాన్ మోటార్స్ అధినేత ఇమ్రాన్ బాయ్ వివాహ విందు వేడుకకు హాజరయి శుభాకాంక్షలు చెప్పిన టిపిసిసి సభ్యులు నాగాసీతా రాములు.ఈ వేడుకల్లో కృష్ణమూర్తి గురుస్వామి,తెలంగాణ ఉద్యమకారుడు,రషీద్ బాయ్,శ్రీదర్ , మైనారిటీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ .కరీంపాషా, మైనారిటీ పాల్వంచ పట్టణ అధ్యక్షులు సత్తార్, సుజాతనగర్ ఓబీసీ అధ్యక్షులు కసనబోయిన.లక్ష్మణ్, ఓబీసీ కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు జయప్రకాష్ మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ అధికారి
# సుబ్బారెడ్డిని సస్పెండ్ చేయాలి

### - ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు) డిమాండ్




వనపర్తి జిల్లా ఫిబ్రవరి 26 (తెలంగాణ పత్రిక ప్రతినిధి):వనపర్తి వైద్య కళాశాల హాస్టల్ అద్దె నిధుల దుర్వినియోగంపై పూర్తి ఆధారాలతో వనపర్తి జిల్లా కలెక్టర్ పై, బీసీ వెల్ఫేర్ కమీషర్ పై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికీ ఫిర్యాదు చేయనున్నట్లు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్ యు, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పవన్ కుమార్ తెలిపారు.బుదవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి బీరం సుబ్బారెడ్డి అవినీతి అక్రమలపై రాష్ట్ర కమిషనర్ కు ఫిర్యాదు చేసి నెల రోజులు గడుస్తున్న చర్యలు మాత్రం లేవు, విచారణ కు వచ్చినా రాష్ట్ర అధికారి జిల్లా అవినీతి అధికారితో ములకత్ అయినట్లు ఆయన ఆరోపించారు. విచారణ రిపోర్టు బయట పెట్టకుండా ఆయనపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై మాకు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని అన్నారు. వనపర్తి ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థినుల వసతి కోసం కేటాయించిన అద్దె నిధులను అధికారులు దుర్వినియోగం చేశారని పిడిఎస్ యు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పవన్ కుమార్ ఆరోపించారు.13 లక్షల 780 రూపాయలు ప్రభుత్వం నిధులు విడుదల చేయగా, ఈ నిధులను చట్టవిరుద్ధంగా వేరే స్వ ప్రయోజనాలకు మళ్లించారని ఆరోపించారు. ఈ విషయంపై పూర్తి స్థాయి విచారణ జరిపించాలని, నిధుల దుర్వినియోగంపై బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2016లో జారీ చేసిన ఆర్ సి నెంబర్ బిసి1/1134/92, 27-09-2016 ఉత్తర్వులను సైతం అధికారులు తప్పుదోవ పట్టించారని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ఖజానా లేక ప్రభుత్వం విలవిల లాడుతుంటే జిల్లా బీసీ అధికారి అక్రమాల అవినీతితో కళకళలాడుతున్నారు ఒక పక్క రాష్ట్ర ప్రభుత్వం ఖజానా లేక విలవిలలాడుతుంటే జిల్లాలో ఉండే జిల్లా బీసీ సంక్షేమ అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడే వాళ్ళు కళకళలాడుతున్నారని ప్రజాస్వామ్య ప్రగతిశీల పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు పవన్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కొండనాగుల్లో జరిగిన అక్రమాలపై ఏసీబీ కేసు నమోదు చేశారు. కానీ కొంతమంది అవినీతి రాష్ట్రస్థాయి అధికారుల వల్ల బీసీ సంక్షేమ అధికారిగా బీరం సుబ్బారెడ్డి అక్రమంగా జిల్లా పదవి పొందాలని ఆయన ఆరోపించారు. అంతేకాకుండా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నుంచి ఒక్కొక్కరి దగ్గర 50వేల రూపాయలు లంచం తీసుకొని నియమించినట్టు ఆయన ఆరోపించారు. ప్రభుత్వ వసతి గృహంలో విద్యార్థులకు సేవలు అందించే ఉద్యోగులను తన సొంత ఇంట్లో పని మనిషిగా కార్ డ్రైవర్'గా మరొకరిని నియమించుకొని ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొట్టాడని ఆయన ఆరోపించారు. అదేవిధంగా బీసీ కార్పొరేషన్ నిధులు వడ్డీ డబ్బులు 25 లక్షల రూపాయలు స్వాహా చేసినట్లు ఆయన తెలిపారు. వసతి గృహ భవనాన్ని మెడికల్ కాలేజ్ హాస్టల్'కు ఇవ్వడం జరిగిందని ఆ యొక్క కిరాయి డబ్బులు లక్షల రూపాయలు సొంత ఇంటి వ్యవహారంలో వ్యవహరించి ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి అవినీతికి పాల్పడినట్లు ఆరోపించారు. ఆధారాలతో సహా రాష్ట్ర కమిషనర్ ఫిర్యాదు చేస్తే కమిషనర్ జిల్లాలో కలెక్టర్ సస్పెండ్ చేయకుండా ఆయనను కాపాడుతున్నారని ఆరోపించారు.వెంటనే ఉన్నత అధికారులు చర్యలు తీసుకోకపోతే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఫిర్యాదు చేసి రాష్ట్ర వ్యాపిత ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్ యూ కార్యదర్శి సాయికృష్ణ, రాకేష్, ప్రవీణ్, బీచుపల్లి, రవీందర్, వేణుగోపాల్, రాజారెడ్డి, చరణ్ తేజ, గణేష్, శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## వృద్ధులు వితంతువులకు. తక్షణమే నాలుగు వేల రూపాయలు అకౌంట్ లో జమ చేయాలి

### రాబోయే రోజుల్లో మరో ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.
### టిఆర్ఎస్ పార్టీ జిల్లా మహిళా నాయకురాలు, సింధు తపస్వి డిమాండ్



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 26 (తెలంగాణ పత్రికకొ: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణ పరిధిలోని, స్థానిక బి ఆర్ఎస్ కార్యాలయం లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో, ప్రజా ప్రభుత్వాన్ని పేరు చెప్పుకుంటున్న, కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలో భాగంగా వృద్ధులు, వితంతువులకు, వికలాంగులకు, 4000 రూపాయలు పింఛన్ ఇస్తానన్న, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, ద్వంద్వ వైఖరిని ఎండ కట్టేందుకు, రానున్న రోజుల్లో, మరో ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని, ఆమె పిలుపునిచ్చారు, మోసపూరిత వాగ్దానాలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, కూడా దాఖలాలు లేవు, కాబట్టి తక్షణమే, వృద్ధులు వికలాంగులకు ఇస్తానని నాలుగు వేల రూపాయలు వెంటనే, బ్యాంకు ఖాతాలో జమ చేయా లని, ఆమె డిమాండ్ చేశారు, ఇప్పటికి ప్రభుత్వం ఏర్పడి, సంవత్సరన్నర కావత్ అన్న, ఒక ఆమె కూడా నెరవేర్చలేదు, నీకేమైనా మంత్రివర్గం తక్షణమే 4000 రూపాయలు జమ చేయాలని, అంతేకాకుండా ఉపాధి హామీ పథకం కింద, 12 వేల రూపాయలు, ఇస్తానని చెబుతున్న, ఇప్పటికి ఒక రూపాయి కూడా అకౌంట్లో జమ కాలేదు, ఇంకన్నాలి ఇలాంటి మోసపూరిత వాగ్దానాలు చేసుకుంటూ, ప్రజలను అభ్యర్థులను ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీసేందుకు, కెసిఆర్ నాయకత్వంలో, మరో ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు,

## మార్చి 1 న మాదిగ అమరుల
# దినోత్సవాన్ని జయప్రదం చేయండి

### ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా కన్వీనర్. నల్లగట్ల వెంకన్న మాదిగ. పిలుపునిచ్చారు



కొత్తగూడెం ఆర్సి ఫిబ్రవరి 26 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల కేంద్రంలోని, ముత్యాలంపాడు గ్రామపంచాయతీ పరిధిలోని, ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడిన, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా కన్వీనర్ నల్లగట్ల వెంకన్న మాదిగ మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ కోసం తమ ప్రాణాలను లెక్కచేయకుండా మాదిగ జాతి బిడ్డల భవిష్యత్తు కోసం తమ అమూల్యమైన ప్రాణాలను లెక్కచేయకుండా వర్గీకరణ కోసం ప్రాణాలను తీసుకున్న మాదిగ అమరవీరులకు జాతి మొత్తం ఎల్లప్పుడూ వారిని స్మరిస్తూ రుణపడి ఉంటుందని మార్చి 1న మాదిగ అమరవీరుల సంస్మరణ సభలో జిల్లా మండల గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని మహాజన నేత గౌరవ పద్మశ్రీ మంద కృష్ణ మాది గ గారు మార్చి ఒకటిన ఘనంగా నిర్వహించాలని ఆదేశించిన పిలుపులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వారి త్యాగాలను మాదిగ జాతి భవిష్యత్తు తరాలకు తెలిసే విధంగా జిల్లాలో అన్ని మండలాల్లో ఘనంగా నిర్వహించాలని మండల ఇన్చార్జిలు దీనిపై శ్రద్ధ వహించాలని వారి త్యాగాలను అందరూ గౌరవించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ తరఫున నాయకత్వానికి ఉద్యమ నమస్కారాలు ఉద్యమ నమస్సులతో మీ నల్లగట్ల వెంకన్న మాదిగ ఎమ్మార్పీ ఎస్ జిల్లా కన్వీనర్ వంగూరి రామ్మూర్తి మాదిగ జిల్లా కో కన్వీనర్ ఎమ్మార్పీఎస్భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

### -నేడు ఎన్నికలు-మండలాల వారీగా టీచర్ ఎమ్మెల్సీ ఓటర్ల వివరాలు- తాసిల్దార్ అద్దంకి నరేష్



పినపాక,, పిబ్రవరి 26(తెలంగాణ పత్రిక) పినపాక మండలంలో టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికకు సర్వం సిద్ధం చేశామని పినపాక తాసిల్దార్ అద్దంకి నరేష్ తెలియజేశారు. ఎన్నికల కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్టుగా తెలిపారు. పినపాకలో 35 మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు.టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు ఉన్నందున 48 గంటలపాటు సైలెన్స్ పీరియడ్ అమలులో ఉంటుందని తెలిపారు. ఈ సైలెన్స్ పీరియడ్లో సభలు సమావేశాలు, రాజకీయపరమైన సంక్షిప్త సందేశాలు బల్క్ ఎస్ఎంఎస్ పంపడం పై నిషేధం విధించినట్లు తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే సందేశాలను నిశితంగా పర్యవేక్షిస్తున్నామని అన్నారు. ఉత్తర్వులు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అలాగే జిల్లా వ్యాప్తంగా ఓట్లను పరిశీలిస్తే పరిశీలిస్తే కొత్తగూడెం 180, చుంచుపల్లి 188, లక్ష్మీదేవిపల్లి 89, సుజాతనగర్ 63, పాల్వంచ 247,చంద్రుగొండ 17, అన్నపురెడ్డిపల్లి 20, ములకలపల్లి 26, అశ్వరావుపేట 47, దమ్మపేట 76, అశ్వాపురం 37, ఆళ్లపల్లి 13, మణుగూరు 122, కరకగూడెం 19, గుండాల 13, ఇల్లెందు 218, టేకులపల్లి 134, భద్రాచలం 253, దుమ్ముగూడెం 61, చర్ల 51, బూర్గంపాడులో 57 మంది ఓటర్లున్నారు.

## పెద్దమ్మ తల్లి దేవాలయం ప్రాంగణంలోని శివాలయంలో మహా శివరాత్రి పూజల్లో పాల్గొన్న,రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 26 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల పరిధిలోని, జగన్నాధపురం కేశవాపురం గ్రామాలలో ప్రసిద్ధి చెందిన దేవాలయంగా కీర్తించబడుతున్న పెద్దమ్మ తల్లి దేవాలయం ప్రాంగణంలో నూతనంగా ప్రతిష్టించిన, శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో పూజలు ఘనంగా నిర్వహించారు. పాల్వంచ మండలం పరిధిలోని పెద్దమ్మ తల్లి దేవాలయంలో, లక్ష్మీదేవిపల్లి పంచాయితీలోని శ్రీ శ్రీ వీరబ్రమ్మేంద్ర స్వామి దేవాలయాలలో నిర్వహించిన శివరాత్రి ప్రత్యేక పూజల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డీసీఎంస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు,, పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పెద్దమ్మ తల్లి దేవస్థాన మాజీ డైరెక్టర్ ఎస్ వి ఆర్ కె ఆచార్యులు,



సందుపట్ల శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, వై. వెంకటేశ్వర్లు, గంధం నరసింహారావు, సందు ప్రభాకర్, గంధం సతీష్, బానోత్ బాలాజీ, అజిత్,తదితరులు పాల్గొన్నారు.

## కారుకొండ మైనింగ్ గుట్టను
# గిరిజన సొసైటీలకే కేటాయించాలి

### అక్రమ మైనింగ్ ను ఆపాలి- తుడుం దెబ్బ )జిల్లా అధ్యక్షుడు సనప కోటేశ్వరరావు డిమాండ్



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 26 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలోని, కారుకొండ గ్రామపంచాయతీ పరిధిలోని, అక్రమ మైనింగ్ తవ్వకాలు ఆపాలని, అనధికారికంగా ఏజెన్సీ ప్రాంతంలో, గిరిజనేతరులు, అక్కడున్న రాయిని,మట్టిని, చుట్టుపక్కల ఉన్న, ప్రాంతాలకు తరలిస్తున్నారు, అక్కడున్న గ్రానైట్ను, వెలికి తీసేందుకు, బాంబు బ్లాస్టింగ్ చేస్తున్నారు. మట్టిని తరలించేందుకు జెసిబి సాయంతో, పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో, నిత్యం తోలకాలు జరుగుతున్నాయి, అయినా గాని, ప్రభుత్వ అధికారులు పట్టించుకునే నాధుడు లేడు, ఈ విషయమై ప్రజావాణి కార్యక్రమంలో, ఆదివాసి సంఘాలు, కలెక్టర్ కి ఒక నివేదిక ఇచ్చినారు, అయినా స్పందించిన అధికారులు, పిసా చట్టం అమల్లో ఉన్న, చట్టాన్ని తుంగలో తొక్కుతున్న అధికారులు. ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసి సొసైటీలకే, ఈ మైనింగ్ గుట్టను అప్పజెప్పాలని, ఆదివాసీ సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు, ఇకనైనా కలెక్టర్ స్పందించి, మైనింగ్ అధికారులను, జిల్లా రెవిన్యూ అధికారులు, పంపించి సర్వే చేపించి, గిరిజన సొసైటీలకు అప్పజెప్పాలని, ఆయా గిరిజన సంఘాల నాయకులు కోరుకుంటున్నారు, తెలంగాణ పత్రికలో నిత్యం వెలు పెడుతున్న వార్తల నేపథ్యంలో, ఈరోజు కూడా ఒక అధికార కూడా స్పందించకపోవడం చాలా దుర్మార్గం, ఇకనైనా ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొడుతున్న దళాలను, నిత్యం పదుల సంఖ్యలో ట్రాక్టర్ నడుపుతున్న, దళారులకు జరిమాన విధించాలని, వారికి సహరిస్తున్న అధికారులు సస్పెండ్ చేయాలని, గిరిజన సంఘాల నాయకులు కోరుకుంటున్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా పాల్వంచలో పలు దేవాలయాలలో జరిగిన పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంస్ చైర్మన్ కొత్వాల.



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 26 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల పరిధిలోని, పాత పాల్వంచ చింతలచెరువు కట్టపై వున్న ఆత్మలింగేశ్వరస్వామి దేవాలయంలో,కొత్వాల, పూజలు చేశారు. బొల్లోరుగూడెం లోని శ్రీలలితకామేశ్వర స్వామి దేవాలయంలో, దమ్మపేట రోడ్ శ్రీనివాస కాలనీ గుట్ట వద్ద గల శివాలయంలో, అయ్యప్పస్వామి దేవాలయం ప్రాంగణంలోని శివాలయంలోలి జరిగిన పూజల్లో కొత్వాల పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, పెద్దమ్మగుడి మాజీ డైరెక్టర్ ఎస్ వి ఆర్ కె ఆచార్యులు, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, సందు పరభాకర్, మిరియాల కమలాకర్, శివలెంక అశ్విని కుమార్, శనగా రామచందర్, నాగభూషణం, అజిత్ కుమార్, మస్నా శ్రీనివాస్, కేశబోయిన కోటేశ్వరరావు, ముడిక శ్రీనివాసరావు, చెరుకు అశోక్, మహీపతి వెంకన్న, రవి, తదితరులు పాల్గొన్నారు.

# యస్.సి.ల రిజర్వేషన్ 18% పెంచాలని

### - యస్.సి.వర్గీకరణ చేయాలని ఏ.ఐ.సి.సి.అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గేకి వివేక్, వెంకటస్వామి లెటర్ రాయటం,యస్.సి.వర్గీకరణ అడ్డుకుందామని కుట్రలో బాగమని భావిస్తున్నాం- కుంటి చాకులు చూపి యస్.సి.వర్గీకరణ జరగకుండా ఎవ్వరు? ఎవ్వరి పక్కన చేరి,వర్గీకరణకు చట్ట బద్దత కాకుండా అడ్డుకుంటున్నారో,మాదిగ మేధావులు గమనిస్తున్నారు - మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ : మోదుగు జోగారావు



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 26 (తెలంగాణ పత్రిక) కొత్తగూడెం ఆ నియోజకవర్గ పరిధిలోని,ఈ రోజు రామాంజనేయకాలనీలో ప్రత్యేకంగా కలిసిన మీడియా సమావేశంలో ఇష్టా,గోష్టిగా యస్.సి.వర్గీకరణపై ఇటీవలన జరుగుతున్న పరిణామలపై మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు మాట్లాడుతూ ఈ రెండు రోజుల క్రితము మొదట నుంచి యస్.సి.వర్గీకరణను వ్యతిరేకిస్తున్న,అన్ని పార్టీలను కూడా మ్యానేజ్ చేయగలిగే బడా పారిశ్రామిక వేత్త,అన్ని పార్టీలలో తన పదవుల కోసం వెళ్లిన వివేక్ వెంకటస్వామీ,ఈ రాష్ట్రంలో యస్.సి.వర్గీకరణను కాంగ్రెస్ ప్రభుత్వం చట్ట బద్దత కల్పించాటానికి కృషి చేస్తుంటే,అదే కాంగ్రెస్ పార్టీలో గెలిచిన ఈ వివేక్ వెంకటస్వామీ కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ఏ.ఐ.సి.సి.అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గేకి యస్.సి.రిజర్వేషన్ 18% పెంచి,తెలంగాణలో వర్గీకరణ చేయాలని లెటర్ రాయటం అంటే,యస్.సి.వర్గీకరణ కాకుండ మరల కుట్రలో భాగమే అని బావిస్తున్నాం.మీ కుట్రలు ఇక సాగవని కూడా తెలియ జేస్తున్నాము.మాదిగ మేధావులారా దయచేసి వారి కుట్రలకు మాదిగలు,59 ఉప కులాలు మోస పోవద్దని తెలియజేస్తున్నాం.ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి మన 30 సంత్సరాల బాదను అర్ధం చేసుకొని,మన అమరవీరుల త్యాగ ఫలితంగా యస్.సి.వర్గీకరణకు చట్ట బద్దత కల్పిస్తున్న తరుణంలో మాల ఉప కులాలు అయ్యిన నేతాకాని,మన్నే,పంబాల గురించి మనకు ఎందుకు? వేరు ఎప్పుడు వర్గీకరణ ఒప్పుకోలేదు కూడా. వీరికి వర్గీకరణలో ఎక్కడ అన్యాయం జరగలేదు.వారి జనాభా ప్రకారం,వారి శాతం వారికి వచ్చింది.వర్గీకరణ ఏక సభ్య కమీషన్ డా.షమీమ్ అక్తర్ రిపోర్టు వారికి తెలుసు,వారు పార్టీ ప్రకటనను శిరసా వహిస్తూ,వర్గీకరణకు అనుకూలంగా ఉంటే,వర్గీకరణ కోరే వారే,ఇలా వారి కోసం,వీరి కోసం అని కోర్రిలు పెడితే, మోసం వస్తుందని యస్.సి.వర్గీకరణ కోరే శ్రేణులు గుర్తించాలని కోరుతున్నాము. అయ్యా ముఖ్యమంత్రి గారు మీకు వెయ్యి కోట్ల దండాలు మాదిగ జాతి పక్షాన పెడుతున్నాము,ఈ అసెంబ్లీ సమావేశల లోనే యస్.సి.వర్గీకరణకు చట్ట బద్దత కలిపించాలని,కమిషన్ షమీమ్ అక్తర్ రిపోర్టును అసెంబ్లీలో ప్రవేశ పెట్టి చట్టం చేయాలని,మాదిగలు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి జీవితాంతం ఋణపడి ఉంటామని వేలేకర్లతో తెలిపినారు.

## ఉప్పల్ భాగయత్ లోని కాలబైరవాలయంలో మట్టి విగ్రహాల చోరీ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 26( తెలంగాణ పత్రిక) ఉప్పల్ బాగాయత్తు లోని స్వయంభుగా వెలసిన కాలభైరవ స్వామి ఆలయము నందు గత శివరాత్రికి ఏర్పాటుచేసిన వినాయక విగ్రహము, శివుడి విగ్రహము వివాహిని అమ్మవారి మట్టి విగ్రహము లను ఐదు పడగల నాగ శేషు రాయి విగ్రహమును మంగళవారం మధ్యాహ్నం రెండున్నర గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారని అర్చకులు రామకృష్ణ శర్మ, కన్నయ్య పంతులు ఆలయ కమిటీ కంచ మీద శివయ్య ఏలూరు నరసింహారెడ్డి, తెలిపారు, వెడల్పాటి స్థలమునందు గుమ్మడి వత్తులు వెలిగించడానికి ఏర్పాటు చేసిన స్థలంలో ఈ విగ్రహాలను గత శివరాత్రి రోజు ఏర్పాటు చేయడమైనది, బుధవారం శివరాత్రి



సందర్భంగా తీసుకోవడానికి అవకాశం లేకుండా ఉన్నది కాబట్టి తదుపరి కార్యాచరణను తెలియజేస్తామన్నారు,

## ట్రాన్స్ఫార్మర్ ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ హైదరాబాద్ 26( తెలంగాణ పత్రిక)కాప్రా డివిజన్ లక్ష్మి నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్ నీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్ మైనార్టీ సెల్ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి బద్రుద్దిన్ మల్లారెడ్డి కాలనీ ప్రెసిడెంట్ బాబు యాదవ్, ప్రధాన కార్యదర్శి బండి శ్రీనివాస్, కిరణ్, వెంకటేశ్వర్లు, శివ రామ కృష్ణ కరుణాకర్ ఉమ రాణి గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

# డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను సందర్శించి.. పోలింగ్ సామాగ్రి పంపిణీ తీరును పరిశీలించిన కలెక్టర్

## వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల ఏర్పాట్లు పూర్తి.



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 26:యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా ఎన్నికల అధికారి %d% కలెక్టర్ హనుమంత రావు తెలిపారు.పోలింగ్ 27.02.2025 (గురువారం) ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు జరగనున్న నేపథ్యం లో. .బుధవారం (26.02.2025) రోజున రాయిగిరి లో విద్యా జ్యోతి హై స్కూల్ లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి..పోలింగ్ సిబ్బంది (POs, APOs, OPOs, Micro Observers) ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామగ్రిని తీసుకొని , వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు సురక్షితంగా తరలివెళ్లారు.ఈ ప్రక్రియని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ హనుమంత రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి స్వయం గా పరిశీలించారు.

పోలింగ్ ప్రక్రియపై కలెక్టర్ సూచనలు:

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, "ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు జిల్లా లో మండలానికి ఒక్కటి చొప్పున 17 పోలింగ్ కేంద్రాలు పూర్తిగా సిద్ధంగా ఉన్నాయన్నారు.పోలింగ్ సిబ్బంది ఎన్నికల నిబంధనలను పూర్తిగా అవగాహన చేసుకుని విధులను నిర్వర్తించాలన్నారు.ఓటింగ్ గోప్యతను ఖచ్చితంగా పాటించాలని" అన్నారు.డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలోని ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన ఆయన,తాగునీటి వసతి, వైద్య శిబిరం,అల్పాహారం, భోజన వసతి,షామియానాలు వంటి అన్ని వసతులు సమర్థంగా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

ఎన్నికల నిర్వహణకు చేపట్టిన చర్యలు:

మొత్తం ఓటర్లు: 984– సిబ్బంది నియామకం : 17 మంది POs,17 మంది APOs,17 మంది ప్రతి పోలింగ్ స్టేషన్ కు OPOs,34 మంది, మైక్రో అబ్జర్వర్లు17– రూట్ ప్లాన్ : ప్రతి మూడు పోలింగ్ కేంద్రాలకు ఒక్క సెక్టార్ ఆఫీసర్ చొప్పున 6 సెక్టార్ ఆఫీసర్లను ఏర్పాటు చేయడం జరిగింది.– సమగ్ర మౌలిక సదుపాయాల ఏర్పాటు: తాగునీరు, విద్యుత్, ఫర్నిచర్,మూత్రశాలలు సీసీ కెమెరాలు & వెబ్ కాస్టింగ్: అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు– పోలింగ్ సిబ్బందికి ప్రత్యేక మార్గదర్శకాలు:–



పోలింగ్ సామగ్రి సరైన విధంగా అందిందా అనే విషయాన్ని చెక్‌లిస్ట్ ఆధారంగా ధృవీకరించాలి.బ్యాలెట్ పద్ధతి ప్రకారం పోలింగ్ నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి.ఓటింగ్ కేంద్రాలకు బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బంది తరలింపునకు ప్రత్యేక బస్సుల ఏర్పాటు.పోలింగ్ సామగ్రి తరలింపు సమయంలో ఎలాంటి సమస్యలు తలెత్తినా సంబంధిత అధికారులను వెంటనే సమాచారం అందించాలి. జిల్లాలో మొత్తం 17 పోలింగ్ కేంద్రాల్లో గురువారం ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు ఓటింగ్ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో భువనగిరి,చౌటుప్పల్ ఆర్డీవోలు కృష్ణా రెడ్డి,శేఖర్ రెడ్డి అధికారులు,పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులపై పోలీసుల దాడులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:–26బోధన్ మండలంలోనిపలు గ్రామాల్లో బెల్టాపులపై దాడులు చేసినట్లు ఎస్సై మచ్చేందర్ తెలిపారు. ఊట్పల్లి గ్రామంలో రూ.2 వేలు విలువ చేసే మద్యం స్వాధీనం చేసుకున్నామన్నారు. ఆమ్ ద పూర్ రూ.11 వేల విలువైన మద్యం పట్టుకున్నట్లు తెలిపారు. బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– ఫిబ్రవరి 26. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):– మహబూబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని, కొల్లాపురం గ్రామానికి చెందిన, పిట్టల వీరన్న, తండ్రి రాములు, 40 సంవత్సరాలు గల వ్యక్తి చాపలు పట్టుకొని జీవనం కొనసాగిస్తున్నాడు. ఇట్టి క్రమంలో తను టాటా ట్రాలిని 5,50,000 ఫైనాన్స్ లో కొని, దానికి కిస్తీలు కట్టడం ఇబ్బందికరంగా మారడంతో, ఇంట్లో ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో, తన భార్య మనం సంపాదన అంతా, కిస్తీలకే సరిపోతుందని మందలించగా క్షణికావేశంలో, తన వ్యవసాయ బావి వద్ద పురుగుల మందు తాగి, మహబూబాబాద్ ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీనిపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు, గూడూరు మండల పోలీస్ స్టేషన్ స్థానిక సబ్ ఇన్ – స్పెక్టర్ బి. గిరిధర్ రెడ్డి తెలిపారు.

## స్కావెంజర్ల వేతనాలు చెల్లించాలి: జిల్లా అధ్యక్షులు సైదులు.



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు ఫిబ్రవరి 26: పెండింగులో ఉన్న స్కావెంజర్ల వేతనాలు వెంటనే చెల్లించాలని స్కావెంజర్ల సంఘం జిల్లా అధ్యక్షులు ఐనపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..గత జూన్ మాసం నుంచి పాఠశాలల్లో పరిశుభ్రత కోసం నియమించిన స్కావెంజర్లకు ఆరు మాసాలుగా వేతనాలు ఇవ్వలేదన్నారు.వెంటనే విడుదల చేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో అశోక్ చంద్రయ్య రవి వెంకన్న యాకన్న రాజు పాల్గొన్నారు.

## కంచన పెల్లి గ్రామంలో. కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో కళ్యాణ వేడుకలు

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఫిబ్రవరి 26.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని కంచనపల్లి గ్రామంలో ఆలయ పునర్నిర్మాణ పూర్వీకులు కీర్తిశేషులు చందుపట్ల రామ్ గోపాల్ వారి కుమారులు చందుపట్ల వెంకటేశ్వరరావు రాజేశ్వరరావు రామ్మోహన్ రావు లక్ష్మీనారాయణ రావు విశ్వేశ్వర రావు సహకారంతో శ్రీశ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కుంకుమార్చన, అభిషేకములు, హోమములు, దేవాదయ అర్చకుడు చంద్రశేఖర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ సాయంత్రం అంగరంగ వైభవ కళ్యాణ మహోత్సవం నిర్వహించబడుతుందని గ్రామ పెద్దలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.అన్నదాత ,కీర్తిశేషులు ఎడమ నరసమ్మ బుచ్చిరెడ్డి, కమలమ్మ వీరారెడ్డి గార్ల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు కొడుకులు కోడండ్లు,మనుమలు మనవరాళ్ళు భక్తులకు, అన్నదానం ఏర్పాటు చేస్తారని తెలిపారు బోడుప్పల్ వాస్తవ్యులు బొమ్మకు చిరంజీవి ఆలయ అభివృద్ధి కోసం కృషి చేశారు పూజల్లో ఆలయ కమిటీ ధర్మకర్తలు జక్కు భూపతిరెడ్డి దొడ్డి బిక్షపతి వడ్డెబోయిన వెంకటేశం దేగల పాండు యాదవ్ నిమ్మరెడ్డి లక్ష్మీకాంత్ రెడ్డి రేసు బుచ్చిరెడ్డి జక్కుజంగారెడ్డి జాన్ రెడ్డి గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు





# కీసరగుట్ట ఆలయంలో కాలికి గాయమైన వ్యక్తికి ప్రథమ చికిత్స చేసిన సిపి సుధీర్ బాబు ఐపిఎస్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 26( తెలంగాణ పత్రిక )మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రారంభమైన కీసరగుట్ట బ్రహ్మోత్సవాల బందోబస్తు ఏర్పాట్లను రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అనుకోకుండా కాలికి గాయం అయ్యి అస్వస్థతకు గురైన ఒక వ్యక్తికి కమిషనర్ స్వయంగా దగ్గరుండి ప్రాథమిక చికిత్స అందించి తన గొప్ప మనసును చాటుకున్నారు.తక్షణమే మెరుగైన వైద్యం కోసం అంబులెన్సులో ఆసుపత్రికి పంపించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. ఉత్సవాల ప్రారంభానికి 15 రోజుల ముందుగానే తాము భద్రత ఏర్పాట్లు మొదలుపెట్టామని, అన్ని స్థాయిల సిబ్బందికి తగువిధంగా సూచనలు అందించామని, పలుమార్లు సమావేశాలు నిర్వహించామని సిపి పేర్కొన్నారు. రాచకొండ నుండి మాత్రమే కాక హైదరాబాద్ సైబరాబాద్ కమిషనరేట్ ల నుండి కూడా సివిల్ ట్రాఫిక్ విభాగాల అధికారులు సిబ్బంది బ్రహ్మోత్సవాల బందోబస్తు విధుల్లో పాల్గొంటున్నారని, మొత్తం 2500 మంది అధికారులు మరియు సిబ్బందిని బందోబస్తు విధుల్లో నియమించామని తెలియజేశారు.



విశాలమైన పార్కింగ్ ఏర్పాటు చేశామని, ఆకస్మాత్తుగా తోపులాటలు, ట్రాఫిక్ జాములు ఏర్పడకుండా బారికేడ్లను ఏర్పాటు చేశామని తెలిపారు. కమాండ్ కంట్రోల్ ద్వారా ఆలయ ప్రాంగణంలో అన్ని వైపుల ఏర్పాటు చేసిన సిసిటీవీ కెమెరాల ద్వారా ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నామని పేర్కొన్నారు. వీఐపీలతోపాటు సామాన్య భక్తులకు కూడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా సవ్యంగా దైవదర్శనం జరిగేలా తగువిధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు.

## మాజీ మేయర్ అమర్ సింగ్ గారికి జన్మదినశుభాకాంక్షలు,తుంగతుర్తి రవి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 26 ( తెలంగాణ పత్రిక )పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ అమర్ సింగ్ జన్మదినాన్ని పురస్కరించుకొని, ఆయన నివాసంలో నిర్వహించిన వేడుకలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి పాల్గొని మాజీ మేయర్ అమర్ సింగ్ ను శాలువా తో సత్కరించి , జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో సుదీర్ఘ కాలం ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలో కొల్తూరు సాయి, నీరాడు అయిలయ్య యాదవ్, బొడిగె ఉదయ్ రాజ్ గౌడ్, జలగం శరత్ గౌడ్,ప్రశాంత్,వెంకటేష్ గౌడ్, యాసారం సాయి,శ్రీకాంత్, రవి యాదవ్,నవీన్ తదితరులు పాల్గొని, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## కామారెడ్డి జిల్లాలోశివనామంతో

# మారు మ్రోగిన శివాలయాలు



కామారెడ్డి, ఫిబ్రవరి 26,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) మహాశివరాత్రి సందర్భంగా కామారెడ్డి జిల్లాలోని శివాలయాలు బుధవారం ఉదయం నుండి భక్తుల శివ నామస్మరణతో మారు మోగింది. భక్తులు ద్వారం ఉదయం నుండి ఇండ్లలో శుభ్రంగా పూజలు చేసి కొత్త బట్టలు ధరించి శివాలయాలకు వెళ్లి దర్శనం చేసుకున్నారు ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు హోమాలు నిర్వహించారు మహాశివరాత్రి సందర్భంగా కామారెడ్డి జిల్లాలో దోమకొండ మండల కేంద్రంలోని శివ రామాలయం లో ఉదయం శివపార్వతుల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ప్రభు కమిటీ ప్రతినిధులు సభ్యులు భక్తులు పాల్గొన్నారు. గడికోటలో గల మహాదేవుని ఆలయంలో పెద్ద ఎత్తున శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. అదేవిధంగా బిక్కనూర్ సిద్ధ రామేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఆలయాలన్నీ దేవాదాయ శాఖ ఆధీనంలో ఉన్నందున అధికారికంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ భక్తులను ఆకర్షిస్తున్నాయి ఇటీవలే భిక్కనూరు సిద్రామేశ్వర ఆలయం మీకు ఎదురుగా గల కోనేరును పునరుద్ధరించడం జరిగింది. కోనేరు నూతనంగా నిర్మించిన చూడడానికి భక్తులు ఆసక్తికరపరుస్తున్నారు. ఈ ఉత్సవాలలో స్థానిక ప్రజాప్రతినిధులు భక్తులు పాల్గొన్నారు.

## కాలనీ సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తా:ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 26 ( తెలంగాణ పత్రిక) ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.బుధవారం కాప్రా డివిజన్ పరిధిలోని శ్రీ సాయి ఎన్‌క్లేవ్ లో ఆయన పర్యటించారు అక్కడ నెలకొన్న సమస్యల గురించి కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు.అధికారులతో మాట్లాడి వెంటనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బైరి నవీన్ గౌడ్, బట్టుదుర్గేష్, మల్లారెడ్డి, గణేష్, కాశీ నాథ్, కాలనీ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగరాజు, కిరణ్, రమేశ్, సుధీర్, రవికాంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మార్చ్ 14 వరకు సిటీ పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుంది డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు విధించాం

### - సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ

సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 26 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈనెల 27 ఉదయం 6 గంటల నుండి మార్చ్14 ఉదయం 6 గంటల వరకు పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ బుధవారం చెప్పారు. సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (ఎ)నుండి (ఎఫ్) మరియు 22 (2) (ఎ) & ( బి), & 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 నెంబర్ 9 ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈనెల 27 ఉదయం 6 నుండి మార్చ్ 14 ఉదయం 6 గంటల వరకు కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించ చకూడదని... కార్యక్రమాల నిర్వహణకు ముందు పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ లు పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు. 27 ఉదయం 6 గంటల నుండి మార్చ్14 ఉదయం 6 గంటల వరకు అమలులో వుంటుందని డిజె సౌండ్ వినియోగంపై నిషేధిత ఆజ్ఞలు విధించడం జరిగిందని తెలిపారు. సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7(1) 2016, యాక్ట్, సెక్షన్ 55 డిబి (ఎ), 45 డిబి (ఎ), 65 డిబి (ఎ), 30 పోలీస్ యాక్ట్ 1861, రూల్ నెంబర్ 8 నోస్ పొల్యూషన్, (రెగ్యులేషన్ అండ్ కంట్రోల్) రూల్స్ 2000 ప్రకారం పోలీస్ కమిషనర్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా శబ్ద కాలుష్యం నుండి కాపాడేందుకు భారీ సౌండ్లతో కూడిన డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు విధించడం జరిగిందని.... మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి అధికారుల అనుమతి పొందాలని సూచించారు. పై నిబంధనలు ఉల్లంఘించి డీజే వినియోగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై సెక్షన్ 223 బి ఎం ఎస్, సెక్షన్ 70(ఎ), 70(బి) 70 సి, 76, సిటీ పోలీస్ యాక్ట్ 1348 ఫాస్లి సెక్షన్ 76, సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



## సలంద్రి శివాలయంలో మాజీ మంత్రి ప్రత్యేక పూజలు

చిన్నకోడూరు, ఫిబ్రవరి 26, (తెలంగాణ పత్రిక):చిన్నకోడూరు మండలం సలంద్రి గ్రామంలో వెలసియున్న శివాలయంలో కొలువైన స్వామి వారిని బుధవారం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఆలయ అభివృద్ధికి రూ.50 లక్షల మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, త్వరలోనే పనులు ప్రారంభం చేసేల కృషి చేస్తానన్నారు. ఆలయం దిన దినాభివృద్ధి జరగాలని, ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆయన ప్రార్థించారు. ఆయన వెంట పలువురు బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



# మహా శివరాత్రి జాతరలో పోలీసుల అత్యుత్సాహం

**-కాంగ్రెస్ కార్యకర్తలకే రెడ్ కార్పెట్ పరుస్తున్నట్లు ప్రచారం**
**-కాంగ్రెస్ కార్యకర్తలకు దేవస్థానం తరపున విఐపి పాసులు**
**-జాతర డ్యూటీలో ఉన్న స్థానిక ఎంపిడీఓ ను ఆపిన కానిస్టేబుల్**
**-ఆలయ అధికారుల తీరుతో ఇబ్బందులు పడుతున్న సామాన్య భక్తులు**



పాలకుర్తి ఫిబ్రవరి 26(తెలంగాణ పత్రిక):శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ఎంతో వైభవంగా జరుగుతున్న మహా శివరాత్రి జాతర వేడుకలు కొంతమంది అధికారులు, సిబ్బంది తీరుతో అభాసు పాలయ్యే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. జాతరలో ఎవరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, భక్తుల నుండి ఒక్క ఫిర్యాదులు రాకుండా జాతర విజయవంతం అయ్యేందుకు అధికారులు, సిబ్బంది కృషి చేయాలని ఓ వైపు జిల్లా ఇంచార్జీ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ విప్ రాం చందర్ నాయక్, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ , డిఎస్పీ రాజా మహేంద్ర నాయక్ చెబుతూనే ఉన్నారు. కానీ క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తిస్తున్న అధికారులు, సిబ్బంది మాత్రం ప్రభుత్వ పెద్దలు, జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ తమకు నచ్చినట్లు వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. డ్యూటీ లో ఉన్న స్థానిక ఎంపిడిఓ రాములు, గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకట చారి ని కానిస్టేబుల్ ఆపడంతో అధికారుల పర్యవేక్షణ లోపం కనిపిస్తుంది. దీంతో ప్రభుత్వ పెద్దలు, ఉన్నతాధికారుల లక్ష్యం నీరుగారేలాఉందనేఅనుమానాలువ్యక్తమవుతున్నాయి.కాంగ్రెస్ పార్టీ నాయకుల కను సన్నల్లో ఆలయ ఈఓ మోహన్ బాబు, సూపరిడెంట్, మిగతా అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది.ఆలయ పేరుతో ఉన్న విఐపి పాసులు కాంగ్రెస్ పార్టీ చోటా మోటా నాయకుల వద్ద పదుల సంఖ్యలో ఉన్నాయంటే అతియోశక్తి కాదు. ఇటు పోలీసుల కుటుంబ సభ్యుల వాహనాలను గుట్ట పైకి పంపిస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నా అధికారుల తీరుపై సామాన్య భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ ట్రస్టు ఆధ్వర్యంలో భక్తులకు ఉచితంగా వాటర్ బాటిల్స్ పంపిణీ

పాలకుర్తి ఫిబ్రవరి 26(తెలంగాణ పత్రిక):మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పాలకుర్తి మండల కేంద్రంలోని స్వయం భూ శ్రీసోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు త్రాగు నీరు అందించేందుకు పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆదేశానుసారం హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ ట్రస్ట్ ఆధ్వర్యంలో 50,000 వాటర్ బాటిల్స్ ను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు ఝాన్సీ రెడ్డి తెలిపారు. భక్తుల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని వేసవిలోనీటిఅవసరాలుతీర్చడంలోసహాయంచేయాలనిలక్ష్యంగాఈనీ టినిఅందజేయనున్నారు.దీనితో భక్తులు శాంతియుతంగా పూజలు చేసి,తమ ప్రస్థానంలో నీటి కష్టాలను ఎదుర్కోవద్దు అన్న ఉద్దేశంతో భక్తుల సౌకర్యార్థం ఈ కార్యక్రమం చేపడుతున్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,పాలకుర్తి, కొడకండ్ల మండలాల అధ్యక్షులు గిరగాని కుమార స్వామి, ధరావత్ సురేష్ నాయక్, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.పాలకుర్తి ఫిబ్రవరి 26(తెలంగాణ పత్రిక):మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పాలకుర్తి మండల కేంద్రంలోని స్వయం భూ శ్రీసోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు త్రాగు నీరు అందించేందుకు పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆదేశానుసారం హనుమాండ్ల ఝాన్సీ



రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ ట్రస్ట్ ఆధ్వర్యంలో 50,000 వాటర్ బాటిల్స్ ను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు ఝాన్సీ రెడ్డి తెలిపారు. భక్తుల నిదృష్టిలోఉంచుకునివేసవిలోనీటిఅవసరాలుతీర్చడంలోసహాయంచేయ ాలనిలక్ష్యంగాఈనీటినిఅందజేయనున్నారు.దీనితో భక్తులు శాంతియుతంగా పూజలు చేసి,తమ ప్రస్థానంలో నీటి కష్టాలను ఎదుర్కోవద్దు అన్న ఉద్దేశంతో భక్తుల సౌకర్యార్థం ఈ కార్యక్రమం చేపడుతున్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,పాలకుర్తి, కొడకండ్ల మండలాల అధ్యక్షులు గిరగాని కుమార స్వామి, ధరావత్ సురేష్ నాయక్, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శివరాత్రి వేళ.రెట్టింపైన పండ్ల రేట్లు...

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 26మహా శివరాత్రి పర్వదినం రోజున ఉపవాసం ఉండడం, ఉపవాస దీక్ష విరమణ సమయంలో శివునికి ఇష్టమైన పండ్లు తినడం మాని సంసృతి సాంప్రదాయం.ఆలేరు మండల కేంద్రము,ఇతర పట్టణాల్లో పట్టణంలో పండ్ల మార్కెట్లన్నీ జనం రద్దీతోకళకళలాడుతున్నాయి.ద్రాక్ష,యాపిల్,పుచ్చ,కర్బూజ,బొప్పాయి, సపోటా,మొరంగడ్డ, పైనాపిల్,దానిమ్మ,బత్తాయి,కర్జూర,అరటి, ఇతర పండ్ల ధరలు రెట్టింపు తప్పనిసరై అయినా కూడా పండ్లు కొంటున్నారు.సంస్కృతి, సంప్రదాయం ప్రకారం మహాశివరాత్రి పండుగ జరుపుకోవాలి కాబట్టి ఎంత ఖర్చైనా కూడా వెచ్చించి పండ్లు తీసుకునివెళుతున్నారు.శివరాత్రి పండుగ రోజు అధిక శాతం ఉపవాసం ఉండి ఎక్కువగా పండ్లు ఆరగిస్తుంటారు భక్తులు.రెండు మూడు రోజులు ఎక్కువగా పూజా కార్యక్రమాలు ఉంటున్నందున పండ్ల విక్రయం అధికమే.సాధారణంగా పండుగల సమయంలో లాభాల కోసం వ్యూహాత్మకంగా నాలుగైదురోజుల నుంచే నిల్వచేసి తాము ధరలు పెంచి అమ్మడం పరిపాటి అని,ఈసారి





దందాబాగుందని వ్యాపార వర్గాలు సంతోషం వ్యక్తం చేశాయి.

# జిల్లా ఎమ్మార్పీఎస్ సహాయ కార్యదర్శికి ఘన సన్మానం.

పోతంగల్ (తెలంగాణపత్రిక)పిబ్రవరి 26.నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలంలోని చేతనగర్ ఏం.ఆర్.పి.ఎస్.గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకోబడిన ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి సోంపూర్ పోచీరాంకు పూల మాల వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమం సందర్భంగా గ్రామ అధ్యక్షులు నాక్కెవర్ హరిదాసు మాట్లాడుతూ... 25 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగతో ఉద్యమాలలో పాల్గొంటూ



మాదిగ సమాజానికి ఏకతాటిపై తెచ్చిన ఘనత కోచిరాంకే దక్కిందన్నారు. బాన్సువాడ నియోజకవర్గంలోని గ్రామ గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ కమిటీలను వేస్తూ మాదిగ నాయకులకు బలోపేతం చేసిన నాయకుడని అన్నారు. మాదిగల రిజర్వేషన్ ఉద్యమాలలో చురుకైన పాత్ర పోషించి హైదరాబాదులో నిర్వహించే సభలకు గ్రామ గ్రామాలకు తిరుగుతూ మాదిగ కులస్తులందరినీ ఏకతాటిపై తీసుకొచ్చి సభలకు తీసుకొని వెళ్లి విజయవంతం చేసిన ఘనత ఆయనకే దకిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు నాక్కేవార్ సాయిలు గ్రామ అధ్యక్షులు హరిదాస్ నాయకులు రాజేందర్ నర్సింలు రాజేష్ శివ సురేష్ సంగ్రామ్ గ్రామ కార్యకర్తల తదితరులు పాల్గొన్నారు.

# వెంకట్ ఖ్వాజా షరీఫ్ దర్గాలో మంత్రి దామోదర్ రాజనర్సింహా ప్రత్యేక ప్రార్థనలు

తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 26. అందోల్ నియోజకవర్గం వట్పల్లి గ్రామంలోని శ్రీ వెంకట్ ఖ్వాజా షరీఫ్ దర్గాలో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య మరియు సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహా పాల్గొని గంధాలు సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు



# ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతపరమైన బందోబస్తు



**-పోలింగ్ కేంద్రాల వద్ద 163 బి.ఎన్.ఎస్.ఎస్ ఆక్ట్ (144సెక్షన్) అమల్లో ఉంటుంది-జిల్లా ఎస్పీ జానకీ షర్మిల**

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-ఫిబ్రవరి 26:- నేడు జరగనున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలలో శాంతి భద్రతలు సమర్థవంతంగా అమలయ్యేలా పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటుందని జిల్లా ఎస్పి తెలిపారు. జిల్లాలోని ఎమ్మెల్సి ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన పలు పోలింగ్ కేంద్రాల భద్రత పరంగా చేయవలిసిన ఏర్పాట్ల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. బుధవారం ఉదయం ఎన్నికల భద్రతా ఏర్పాట్లపై జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి జిల్లా ఎస్పీ పలు సూచనలు చేశారు. పోలింగ్ కి ముందు పోలింగ్ తర్వాత సిబ్బంది తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎస్పి జానకీ షర్మిల మాట్లాడుతూ.. "ప్రజాస్వామ్య వ్యవస్థను బలపరిచే ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ ప్రక్రియ స్వేచ్ఛగా, పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో సాగేందుకు పోలీస్ శాఖ విస్తృత



ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు." ఈ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ కోసం జిల్లా వ్యాప్తంగా 46. పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో 12 పట్టభద్రులు, 04 ఉపాధ్యాయ కేంద్రాలు కాగా ఒకచోట మాత్రం రెండు ఒకే దగ్గర ఉండడంతో 15 పోలింగ్ కేంద్రాలుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీటికి జిల్లాలో నుండి 224 పోలీస్ అధికారులు బందోబస్త్ కోసం నియమితులయ్యారన్నారు. పోలీస్ కేంద్రాల వద్ద బి.ఎన్.ఎస్.ఎస్ ఆక్ట్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని 200 మీటర్ల పరిధిలో ఆంక్షలు ఉంటాయని ఎవరైనా ఎన్నికల నియమాలు ఉల్లంఘించిన లేదా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా ఎన్నికల నియమాలు ఉల్లంఘించినట్లు గమనించినట్లయితే వెంటనే డయల్ 100 నంబర్‌కి సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి ఉపేంద్ర రెడ్డి, అవినాష్ కుమార్ ఐపిఎస్, రాజేష్ మీన ఐపిఎస్, ఇన్స్పెక్టర్ లు నవీన్ కుమార్, సైదా రావు, ప్రేమ్ కుమార్, నైలు, గోపీనాథ్, ప్రవీణ్ కుమార్, మల్లేష్, కృష్ణ, ఆర్.ఐ లు రాం నిరంజన్ రావు, శేఖర్, రమేష్, రామ కృష్ణ, ఎస్ఐ లు, ఆర్ఎస్ఐ లు మరియు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**-పోలింగ్ కేంద్రంలో ఏజెంట్లకు, సిబ్బందికి సెల్ ఫోన్లు అనుమతి లేదు**

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-ఫిబ్రవరి 26:- ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ శాసన మండలి ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గాల ఎన్నికల ఎన్నికల నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం జిల్లా కేంద్రంలోని ఎన్టిఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని నిర్మల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం సందర్శించారు. ఎన్నికల పంపిణీ కేంద్రంలో ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రూట్ల వారిగా ఏర్పాటు చేసిన పంపిణీ కేంద్రాలను పరిశీలించి ఆయా పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన సిబ్బందికి పలు కీలక సూచనలు జారీ చేశారు.



ఎన్నికల అధికారులు అంతా అందుకున్న పోలింగ్ సామాగ్రిని ఒకటికి రెండుసార్లు జాగ్రత్తగా సరిచూసుకోవాలన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, నిర్ణిత సమయానికి పోలింగ్ కేంద్రానికి చేరుకొని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వసతులు అన్నింటిని సరి చూడాలన్నారు. పోలింగ్ కేంద్రంలో ఏజెంట్లకు, సిబ్బందికి సెల్ ఫోన్లు అనుమతి లేదన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో పోటీ చేస్తున్న అభ్యర్థుల వివరాలు, ఓటర్లకు సూచనలు తెలిపేలా పోస్టర్లను అతికించాలన్నారు. ఎన్నికల విధుల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే పై అధికారులకు సమాచారం అందివ్వాలి అన్నారు. కాగా, జిల్లాలో 46 పోలింగ్ కేంద్రాలలో గురువారం ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు ఓటింగ్ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కలిగి ఉన్న ప్రతి ఓటరు ప్రలోభాలకు గురి కాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, అదనపు ఎస్పీ లు రాజేష్ మీనా, ఉపేంద్ర రెడ్డి, ఆర్డీఓలు రత్నాకళ్యాణి, కోమల్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# మునిగల వీడు హైస్కూల్లో నీటి సమస్య.

**-ఇబ్బంది పడుతున్న బాల బాలికలు.**
**-నీటి సమస్య నిజమే.. హెచ్ఎం స్వప్న.**

(తెలంగాణ పత్రిక),నెల్లికుదురు ఫిబ్రవరి 27: మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మునిగల వీడు జిల్లా పరిషత్ హై స్కూల్ లో విద్యార్థినీ విద్యార్థులు మంచి నీటి సమస్యతో ఇబ్బందులకు గురవుతున్నారు.వేసవి ఆరంభం కావడంతో సమస్య మరింతగా ఉత్పన్నమయింది.మిషన్ భగీరథ నీరు గ్రామ అవసరాలకు హై స్కూల్ లో ఉన్న వాటర్ ట్యాంక్ కి సరఫరా చేస్తారు. గ్రామస్తులకు నీరు విడుదల చేసినప్పుడే హై స్కూల్ కు నీరు వస్తుంది.ఎప్పుడు విడుదల చేసేది ఆ గ్రామ పంచాయితీ సిబ్బంది వెసలు బాటు పై ఆధారపడి ఉంటుంది.దీంతో పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు అవసరమైన సమయంలో నీరు లభించక పోవడంతో సుమారు



200 మంది విద్యార్థినీ విద్యార్థులు నీటి సమస్యతోఇబ్బందులకుగురవుతున్నారు.సమస్య తీర్చడానికి పాఠశాలకు ప్రత్యేక బోరుబావితోపాటు మోటర్ సౌకర్యం కల్పించాలని బాల బాలికలతో పాటు గ్రామస్తులు కోరుతున్నారు.

# శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన బీర్ల దంపతులు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 26రాజపేట మండల కేంద్రంలోని శివాలయంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దంపతులు శివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆలయ అర్చక స్వాములు వైరాగ్యం చంద్రశేఖర్ పంతులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అష్టోత్తర, అభిషేక పూజలు నిర్వహించారు.అనంతరం బీర్ల దంపతులను సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండలంలోని నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సిద్ధులగుట్ట దేవస్థాన బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య




యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 26జనగామ జిల్లా బచ్చనపేట మండలం కొడువటూరు గ్రామంలోని స్వయంభూ సిద్దేశ్వర స్వామి దేవస్థానం సిద్ధులుగుట్ట లో శివరాత్రి సందర్భంగా అంగరంగ వైభోపేతంగా నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.మహా శివరాత్రినిపురస్కరించుకునిస్వామివారినిదర్శించుకున్నారు.ముందుగ ా స్వామివారికి అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వచనం పదయ్యగా ఆలయ అధికారులు శాలువాతో సన్మానించి ప్రసాదాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ సిద్దుల గుట్టను దర్శించుకోవడం సంతోషకరంగా ఉందని ఈ ఆలయ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర,ఆలేరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు.

# మిత్రునికి ఆర్థికంగా చేయూతనిచ్చిన మిత్రబృందం.

నంగునూరు, ఫిబ్రవరి 26 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా మండల కేంద్రమైన నంగునూరులోని రామాలయ పూజారి రామాచారి తల్లి పది రోజుల కిందట అనారోగ్యంతో మరణించింది. రామాచారితో కలిసి నంగునూరు ఉన్నత పాఠశాలలో 2003-04 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న మిత్ర బృందం ఈ విషయం తెలిసింది. దీంతో మిత్రులందరు కలసి వెళ్లి బుధవారం కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిత్రులకు ఏదైనా సమస్య వచ్చినప్పుడు తామంతా కలిసి కుటుంబానికి భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో దాసరి పెంటయ్య, రాగీరు రాజ్ కుమార్, ఇరుకుల్ల రంజిత్, తోట రాధాకృష్ణ, సిరికొండ కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.



# తేగడ శ్రీ సరస్వతి విద్యానికేతన్ సహకారంతో ఐశ్వర్య మహిళా శక్తి ఆధ్వర్యంలో వేలాది భక్తులకు ఉచిత సేవలు

చర్ల ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక)మహా శివరాత్రి సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల పరిధిలో గల తేగడ గ్రామంలో ఉన్న శ్రీ వీరభద్రస్వామి భద్రకాళి అమ్మవారి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఐశ్వర్య మహిళా శక్తి ఆధ్వర్యంలో తేగడ తేగడ గ్రామంలో ఉన్న శ్రీ సరస్వతి విద్యానికేతన్ వారి సహకారంతో ఉచితంగా తాగునీరు, రాగి జావ, మజ్జిగ, పానకం, పులిహోర వేలాది మంది భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తేగడ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి పాల్గొని మాట్లాడుతూ ఐశ్వర్య మహిళా శక్తి ఆధ్వర్యంలో భక్తులకు సేవలందించడం చాలా అభినందనీయమని, మహిళలు సేవా కార్యక్రమాల్లోనే కాకుండా అన్ని రంగాల్లో ముందుండాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఐశ్వర్య మహిళా శక్తి మరింత బలోపేతమై సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. అనంతరం సరస్వతి విద్యానికేతన్ హెచ్ఎం లిఖిత మాట్లాడుతూ తేగడ గ్రామంలో ఐశ్వర్య మహిళా శక్తి సంఘం భక్తులకు సేవలందించడం గొప్ప విషయమని ఈ కార్యక్రమంలో తాను భాగమైనందుకు గర్వపడుతున్నానన్నారు. సేవలో పాల్గొన్న మహిళలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐశ్వర్య మహిళా శక్తి సభ్యులు, తేగడ గ్రామ పంచాయతీ కార్యదర్శి హర్షిని, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, శ్రీ సరస్వతి విద్యానికేతన్ హెచ్ఎం లిఖిత, గ్రామ పెద్దలు వీర వెంకట కుమార రాజా, కంద్రపు చిట్టిబాబు, సావిత్రి, సంజీవ రెడ్డి, మురళి, స్వామి రెడ్డి నరసింహారెడ్డి, వంశీ, తదితరులు పాల్గొన్నారు.



# నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలి

మునగాల - ప్రతినిధి, ఫిబ్రవరి26 ( తెలంగాణ పత్రిక)మునగాల మండలంలో వరి పొలాలు కాపాడేందుకు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నీటిని విడుదల చేయాలని ఇరిగేషన్ సిఇ కి కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పద్మావతి ఫోన్లో మాట్లాడారు. బుధవారం మండలంలో తాడువాయి గ్రామం వచ్చిన ఎమ్మెల్యేకు నేలమర్రి, తాడువాయి గ్రామాల రైతులు నీళ్ల లేక వరి పొలాలు ఎండిపోతున్నాయని, ఎండల తీవ్రత ఎక్కువ ఉండటం నీటి సమస్య ఉందని రైతులు ఎమ్మెల్యేకు వివరించగా శ్రీరాంసాగర్ నీటిని రైతుల పంటపొలాలు, కొరకు, విడుదల చేపించాలని, కోరగా ఉన్నతాధికారులకు, ఫోన్ ద్వారా, విషయాన్ని వివరించి, తక్షణమే పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు.



# దశదిన కర్మకు హాజరై గోగుల జయశ్రీ చిత్రపటానికి నివాళులర్పించిన

### -మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నర్సంపేట ఫిబ్రవరి 26 (తెలంగాణ పత్రిక)బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి బిజెపి రాష్ట్ర నాయకురాలు రాణి రుద్రమ రెడ్డి తల్లి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి సోదరి గోగుల జయశ్రీ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా వారి దశ దిన కర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అద్యక్షులు, పార్టీ ముఖ్యనాయకులు, పాల్గొన్నారు..



# ఆత్మహత్య చేసుకున్న కుటుంబాన్ని పరామర్శించిన జశ్వంత్ రెడ్డి

గజ్వేల్ ప్రతినిధి, ఫిబ్రవరి 26,(తెలంగాణ పత్రిక):గజ్వేల్ మండలం గిరిపల్లి గ్రామంలో ఆర్థిక ఇబ్బందులతో ఆత్మ హత్య చేసుకొని బండారు రవి అనే వ్యక్తి కొన్ని రోజుల క్రితం చనిపోయాడు. విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర నాయకులు మాదాడి జశ్వంత్ రెడ్డి బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మండల అధ్యక్షులు అశోక్ గౌడ్, సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, భీం కుమార్, శాతం స్వామీ, నర్సింహా రెడ్డి, కుమార్ గౌడ్, లక్ష్మణ్ రెడ్డి, వినోద్ కుమార్, మణికంఠ, భాను, మహేష్, మల్లేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# మండల ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు.

-కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు రేఖల ప్రభాకర్ . తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఫిబ్రవరి 26. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని టేకుల సోమవారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లానాయకులు రేకల ప్రభాకర్



మాట్లాడుతూ.మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని ప్రజలందరికీ ఎల్లవేళలా శివునీ ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని ఆయన మాట్లాడినా.

# రాజన్న ఆలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

వేములవాడ, ఫిబ్రవరి 26,(తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ప్రముఖ శైవ క్షేత్రమైన రాజన్న ఆలయ అభివృద్ధిని ప్రభుత్వం కొనసాగించాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రభుత్వానికి రిక్వెస్ట్ చేశారు.శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని ఎమ్మెల్సీ కవిత బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ చెల్మెడ లక్ష్మీనరసింహారావుతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ మహా శివరాత్రి పర్వదినాన వేములవాడ రాజన్నను దర్శించుకోవడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని, లక్ష్మీ గణపతి దర్శనం కూడా చాలా అద్భుతంగా జరిగిందన్నారు.వేములవాడ రాజన్న దయతో దేశ, రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరారు. తెలంగాణ ప్రజలకు కోడే మొక్కుల దేవుడు, కోరుకున్న కోర్కెలు తీర్చే కొంగు బంగారం వేములవాడ రాజన్న అని అన్నారు. వేములవాడ రాజన్నను దర్శించుకుంటే ఎన్నికల్లో ఓడిపోతారన్న ఒక అపవాదును గత ఆంధ్ర పాలకులు క్రియేట్ చేశారని, కానీ వేములవాడ రాజన్న దర్శనానంతరం ఈ ప్రాంతాన్ని జిల్లాగా ఏర్పాటు చేసి, రాజన్న సిరిసిల్ల జిల్లాగా కేసీఆర్ నామకరణం చేశాడని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ రాజన్న ఆలయ అభివృద్ధి కోసం 250 కోట్లను కేటాయించి ఆలయ అభివృద్ధి చేశారని, భక్తుల సౌకర్యాల కోసం ప్రభుత్వాలు మారినా కూడా ఆలయ అభివృద్ధిని కొనసాగించాలని తెలిపారు. కరీంనగర్ ఎంపీగా వినోద్ కుమార్ ఉన్నప్పుడు రాజన్న ఆలయ అభివృద్ధి కోసం కేంద్రం నుంచి నిధులను తీసుకొచ్చారని తెలిపారు.పండగపూట రాజకీయం మాట్లాడవద్దని అనుకున్నానని, కానీ సిరిసిల్ల అధికారులు, నాయకుల వైఖరిని చూస్తే మాట్లాడడం తప్పడం లేదన్నారు.




# ఉత్తమ్ పద్మావతి యువసేన ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

మునగాల - ప్రతినిధి, ఫిబ్రవరి 26, (తెలంగాణ పత్రిక)మునగాల మండలం తాడ్వాయి గ్రామంలో శీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి దేవాలయం మహాశివరాత్రి పర్వదినం రోజున ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఉత్తమ్ పద్మావతి రెడ్డి యువ సేవా వ్యవస్థాపకులు తొగటి వేదాద్రి హైమవతి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ గరిణే కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నల్లపాటి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మాతంగి బసవయ్య,మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వెనేపల్లి వీరబాబు, మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, యువజన కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు సోమపంగు గోపి, జిల్లేపల్లి శ్రీనివాస్ ,కొండమీది గుర్వయ్య, రేసు సైదులు, సోమయ్య, సుధీర్ రెడ్డి, దేవాలయం పురోహితులు వారనాసి సత్యనారాయణ, బాలాజీ రైస్ మిల్లు హమాలీ కార్మికులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# రాజపేట లో ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు

### -ఉపవాస దీక్షలతో శైవక్షేత్రాలను దర్శించుకున్న భక్తజనులు

### -శంభో శంకర నామస్మరణతో మార్మోగిన ఆలయాలు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 26 రాజపేట మండలంలో శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని బుధవారం శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాలి.రాజపేట మండలంలోని సింగారం, రాజాపేట,చల్లూరు, కుర్రారం, బూర్గుపల్లి ఇతర గ్రామాల్లోని శివాలయాల్లో భక్తులు ఉదయం నుండి స్వామివారి దర్శనం అభిషేకం కోసం క్యూలు కట్టారు.శ్రీ స్వామివారికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు.రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో రుద్రాభిషేకం పంచామృతాభిషేకాలు, వివిధ పూలతో అలంకరణ భజన భక్తి గీతాలు పల్లకి సేవ లింగోద్భావ కార్యక్రమాలు జరిగాయి. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శివరాత్రి పర్వదిర ప్రత్యేకత వివరించారు.



# మండల ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు.

### -బిజెపి పార్టీ జిల్లా నాయకులు కొప్పుల యాదిరెడ్డి.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఫిబ్రవరి 26. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వర్కుడు పెల్లి గ్రామానికి చెందిన బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కొప్పుల యాగిరెడ్డి మాట్లాడుతూ.మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని ప్రజలందరికీ ఎల్లవేళలా శివునీ ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని ఆయన మాట్లాడినా.



# బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షునిగా నియమితుల్కైన



-గండు శ్రీధర్ యాదవ్

నల్లబెల్లి ఫీబ్రవరి (తెలంగాణ పత్రిక) నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు నల్లబెల్లి మండలం నందిగామ గ్రామ పార్టీ నూతన ఎన్నిక బిఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షునిగా గండు శ్రీధర్ యాదవ్ ను ప్రకటించిన బిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డా. బానోతు సారంగపాని. నాప్కె నమ్మకంతో నాకు ఈ పదవి ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి మండల పార్టీ అధ్యక్షులు బానోత్ సారంగపానికి నాకు సహకరించిన గ్రామ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు .

# సోమన్న ఆలయంలో మాస్ లీడర్ ప్రత్యేక పూజలు





పాలకుర్తి ఫిబ్రవరి 26(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రంలోని స్వయంభూ శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహా స్వామి దేవస్థానంలో శివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు చేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పాలకుర్తి దేవాలయానికి పెద్ద చరిత్ర ఉంది,ఈ దేవాలయాన్ని ఎవరు పట్టించుకోలేదని,కేసిఆర్ హయాంలో దేవాలయానికి పూర్వ వైభవన్ని తీసుకచ్చామని అన్నారు.సోమనాధుని విగ్రహ ప్రతిష్ఠ చేసాం,ఏడు కోట్లతో కల్యాణ మండపంఏర్పాటు,దేవాలయాన్ని అద్భుతంగా తీర్చి దిద్దామని అన్నారు.పాలకుర్తి దేవస్థానంలో అభివృద్ధి చేయవాల్సింది ఇంకా ఉంది,పాలకుర్తి కవులు, కళాకారులు పుట్టిన నేలని,బమ్మెర ,పాలకుర్తి ,వల్మీడి లకు చరిత్ర ఉంది.రేవంత్ రెడ్డి పాలకుర్తి ని గుర్తించాలని,పాలకుర్తి నియోజకవర్గనికి నిధులు మంజూర్కైన పనులు ఎందుకు చేస్తాలేరు..?ఈ కార్యక్రమంలోపసునూరి నవీన్,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పుస్కూరి శ్రీనివాసరావుమాజీ జెడ్పిటిసి,మాచర్ల ఎల్లయ్య, కడుదుల కరుణాకర్ రెడ్డి, కారుపోతుల వేణు, జోగు గోపి, గర్వందుల మల్లేష్, పోశాల వెంకన్న, మహేందర్ నాయక్, ముత్తారం మురళి రావు, స్కెదులు, ఆంజనేయులు, సోమన్న,కోల నారాయణ, గాదపాక శ్రీనివాస్, రాజేంద్ర చారి,వెంకట్ నాయక్, శత్రు నాయక్, వెంకట్ ముదిరాజ్, యాకూబ్, సురేష్, శ్రావణ్ ముదిరాజ్, సంపత్ రెడ్డి, శంకర్ నాయక్,గడ్డం హరి, తదితరులు ఉన్నారు.

# నేరడ శివాలయంలో స్నాన ఘట్టం ప్రారంభోత్సవంలో పాల్గొన్న తంబూరి దయాకర్ రెడ్డి





తెలంగాణ పత్రికా ప్రతినిధి ఫిబ్రవరి 26): చింతకాని : చింతకాని మండలం నేరడ గ్రామంలోని శివాలయంలో స్నాన ఘట్టం ఏర్పాటు చేసేందుకు తన వంతుగా తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఇటీవల రూ.3 లక్షల రూపాయలను విరాళం ఇవ్వగా. ఆ స్నానఘట్టాన్ని మహా శివరాత్రి సందర్భంగా మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చాంపజేశారు. అనంతరం శివాలయంలో దయాకర్ రెడ్డి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగించుకోవాలి : కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**-పీఓలు, ఏపీఓలకు ఇప్పటికే శిక్షణ రేపు ఎమ్మెల్సీ పోలింగ్**

**-22,397 మంది గ్రాడ్యుయేట్లు.. 950 మంది టీచర్లు**






సిరిసిల్ల, ఫిబ్రవరి 26,(తెలంగాణ పత్రిక)కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల, టీచర్ల స్థానాలకు ఈ నెల 27 (గురువారం)వ తేదీన ఎమ్మెల్సీ పోలింగ్ నిర్వహించేందుకు సర్వం సిద్ధమవుతుంది. ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బందికి ఇప్పటికే శిక్షణ పూర్తి అయింది.గ్రాడ్యుయేట్ అభ్యర్థులు 56.. టీచర్ అభ్యర్థులు 15..కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల, టీచర్ల ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల కోసం ఎలక్షన్ కమిషన్ ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేసి, నామినేషన్ స్వీకరించారు. 22,397 మంది గ్రాడ్యుయేట్లు.. 950 మంది టీచర్ ఓటర్లు ఉన్నారు. నామినేషన్ల ఉపసంహరణ ముగిసిన తరువాత గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీలో ఉన్న అభ్యర్థులు 56 కాగా, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీల్లో ఉన్న అభ్యర్థులు 15 బరిలో ఉన్నారు. జిల్లాలో పీఓలు, ఏపీఓలు, ఓపీఓలు, మైక్రో అబ్జర్వర్స్ కలిపి మొత్తం 185 మందిని కేటాయించారు. జిల్లా పరిధిలోని సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాలతోపాటు బోయినపల్లి, ఇల్లంతకుంట మండలాల్లో కలిపి మొత్తం 41 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలు 28, టీచర్ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలు 13 కేంద్రాలు గుర్తించారు. జంబో పోలింగ్ బాక్స్ లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు వేములవాడ ఆర్డీవో, సిరిసిల్ల ఇన్ ఛార్జ్ ఆర్డీవోలు రాజేశ్వర్, రాధాభాయి ఐదు రూట్లు, ఐదు జోన్లు గా విభజించి ఐదుగురు సెక్టార్ ల ఆద్వర్యంలో సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పోలింగ్ సామాగ్రిని పంపిణీ చేశారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక కోసం జంబో పోలింగ్ బాక్స్ లు, టీచర్ల ఎన్నిక కోసం రెగ్యులర్ పోలింగ్ బాక్స్ లు వినియోగిస్తున్నారు. అధికారులు, సిబ్బందికి శిక్షణ.. పీఓలు, ఏపీఓలు, ఓపీఓలు, సిబ్బందికి పోలింగ్ పై మరోసారి శిక్షణ ఇచ్చారు. ఓటు వేసే విధానం, బ్యాలెట్ బాక్స్ లు సీల్ వేయడం తదితర అంశాలపై తర్ఫీదు ఇచ్చారు. కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు సమ్మయ్య, అన్వేశ్ తదితరులు పాల్గొన్నారు. ఓటు హక్కు వినియోగించుకోవాలి సందీప్ కుమార్ ఝా కలెక్టర్ రాజన్న సిరిసిల్ల.జిల్లాలో గ్రాడ్యుయేట్, టీచర్ ఓటర్లు సంబంధిత పత్రాలు వెంట తీసుకొని వెళ్లి తప్పకుండా తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలి. పోలింగ్ అధికారులు సూచించిన విధంగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి. ఎన్నికల సంఘం ఆదేశాలమేరకు జిల్లాలోని 41 ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సంబంధించిన ఏర్పాట్లు చేస్తున్నాము.

# కులగణనను కేంద్రం ఎందుకు చేయడం లేదు

**-జాతీయ మాల మహానాడు జిల్లా కార్యదర్శి రాగుల రాములు నిలదీత**

**-ఢిల్లీలో అంబేద్కర్ ఫోటో తొలగింపు పై నిరసన**

సిరిసిల్ల టౌన్ ఫిబ్రవరి 26( తెలంగాణ పత్రిక)సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో బుధవారం పాత్రికేయులతో మాల మహానాడు జాతీయ కార్యదర్శి రాగుల రాములు సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, మాజీ కౌన్సిలర్ సిరిగిరి రమేష్, మాల మహానాడు అధ్యక్షులు వంకాయల భూమయ్య, యువజన సంఘం అధ్యక్షులు కొంపెల్లి విజయకుమార్, పండుగ రవి, బూర బాలు తో కలిసి మాట్లాడారు. దేశంలో ఉన్న ఎస్సీలు బీసీలు రాజ్యాధికారం కోసం శ్రమిస్తున్న సందర్భంలో మనువాదాన్ని తీసుకువచ్చే కుట్ర జరుగుతోందని అన్నారు. ఢిల్లీ అసెంబ్లీలో అంబేద్కర్ భగత్ సింగ్ ఫోటోలను తొలగించి మోడీ రాష్ట్రపతి ఫోటోలను పెట్టడాన్ని గమనించాలని పేర్కొన్నారు. రేపటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయబోతున్న బీసీ, ఎస్సీ ఓటర్లు గమనించి ఓటు వేయాలన్నారు. దేశంలో కుల గణనను కేంద్రం చేపట్టక పోవడాన్ని ఈ కోణం నుండే చూడాలని సూచించారు. బిజెపి అభ్యర్థికి ఓటు వేస్తే మళ్లీ ఎస్సీ, బీసీలు వెనుకబడే ఉంటారని పేర్కొన్నారు. ఢిల్లీ అసెంబ్లీలో అంబేద్కర్ ఫోటో తొలగించినందుకు నిరసనగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపికి తగిన శాస్తి చేయాలని కోరారు. ఆ మహనీయులను ప్రపంచం కొనియాడుతుండగా దేశంలో వారిని తొక్కి వేయాలనుకోవడం పట్ల నిరసన వ్యక్తం చేశారు. అణగారిన వర్గాలకు ఈ జీవితాన్ని అంబేద్కర్ ప్రసాదించాడని అన్నారు. ఢిల్లీలో అంబేద్కర్ ఫోటోను పెట్టేంత వరకు తమ నిరసన కొనసాగిస్తామని వెల్లడించారు. ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు రానున్న పంచాయతీ ఎన్నికల్లో స్కెతం బిజెపికి ఓటు వేయద్దని పిలుపు ఇచ్చారు. బీసీ వర్గానికి చెందిన కేంద్రమంత్రి బండి సంజయ్ ఢిల్లీలో అంబేద్కర్




ఫోటో తొలగింపు ఘటనను ఖండించాలని కోరారు. ఏప్రిల్ 14వ తేదీన అంబేద్కర్ జయంతి రోజున దళిత సోదరులందరూ బ్లూ డ్రెస్సులు కచ్చితంగా ధరించాలని రాగుల రాములు కోరారు.

# డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను సందర్శించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**-పోలింగ్ సామాగ్రిని సరిగా చూసుకోండి**

**-ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్**

**-ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి**

**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**






సిరిసిల్ల, ఫిబ్రవరి26,(తెలంగాణ పత్రిక)పోలింగ్ సామాగ్రిని సరిగా చూసుకొని తరలించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల, నియోజకవర్గాల ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తాగునీటి, భోజన వసతి, షామియానాలు ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేయగా, పీఓ, ఏపీఓ, ఓపీఓలతో కూడిన బృందాలన్నీ హాజరయ్యాయా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. బ్యాలెట్ పద్ధతి ద్వారా పోలింగ్ ప్రక్రియను జరిపించాల్సిన తీరు గురించి, వెంట తీసుకెళ్లాల్సిన బ్యాలెట్ పత్రాలు, పోలింగ్ సామాగ్రి గురించి ప్రయోగాత్మకంగా వివరిస్తున్న తీరును గమనించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల విధులు నిర్వహించడానికి వచ్చిన ఏపీవో , పిఓ, ఓపిఓ, మైక్రో అబ్జర్వర్లు, అధికారులు పోలింగ్ లో ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని సూచించారు.పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన బస్సులను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి పీ.ఎస్ లకు తీసుకెళ్తున్న సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తేవాలని సూచించారు. గురువారం ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు ఓటింగ్ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేసి ఎన్నికల సిబ్బందికి అందించామని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి సిబ్బంది తమకు కేటాయించిన వాహనాలలో నేరుగా పోలింగ్ స్టేషన్లకు చేరుకుని పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేసుకుంటారని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కలిగి ఉన్న వారు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.అందించామని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి సిబ్బంది తమకు కేటాయించిన వాహనాలలో నేరుగా పోలింగ్ స్టేషన్లకు చేరుకుని పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేసుకుంటారని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కలిగి ఉన్న వారు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# బస్వాపురం ప్రాజెక్టు పూర్తి కోసం తక్షణం రూ. 300 కోట్లు కేటాయించాలి

**-వడపర్తి కత్వలోకి ప్రాజెక్టు నుండి నీళ్లను అందించడానికి కాల్వకు 6 కోట్లు కేటాయించాలి**

**-సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యం.డి.జహంగీర్ డిమాండ్**



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 26రాష్ట్ర ప్రభుత్వము బస్వాపురం రిజర్వాయర్ కు తక్షణం 300 కోట్ల రూపాయలు కేటాయించి వెంటనే పూర్తి చేయాలని,ముంపునకు గుర్కైన నిర్వాసితులకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని,ప్రాజెక్టు నుండి వడపర్తి కత్వ వరకు కాల్వను పూర్తి చేయడానికి 6 కోట్ల రూపాయలు విడుదల చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యం.డి.జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం సిపిఎం ఆధ్వర్యంలో భువనగిరి మండల పరిధిలోని వడపర్తి పరిధిలోని వాగు చెరువును, చౌకులతండా దగ్గర నిర్మాణం అవుతున్న కాలువను రైతులతో కలిసి పరిశీలన చేయడం జరిగింది.ఈ సందర్భంగా జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో సాగు, త్రాగు నీటికి కీలకంగా ఉపయోగపడే బస్వాపురం రిజర్వాయర్ నిర్మాణంకు 300 కోట్ల రూపాయలు కేటాయించి విడుదల చేస్తే నిర్వాసితులుకు పూర్తిస్థాయి నష్టపరిహారం చెల్లించడానికి, ప్రాజెక్టు పూర్తి చేయడానికి అవకాశం ఉందని అన్నారు.ఇప్పటికైనా స్థానిక శాసనసభ్యులు,జిల్లా మంత్రి,నీటిపారుదల శాఖమంత్రి బాధ్యత తీసుకొని వచ్చే బడ్జెట్ సమావేశాల్లో నిధులు కేటాయించి విడుదల చేయాలని సూపదుల సంఖ్యలన్నదని ఈ కాల్వ నిర్మాణానికి కేవలం 6 కోట్ల రూపాయలు కేటాయిస్తే పూర్తి కావడానికి అవకాశం ఉందని ఇప్పటికైనా ప్రభుత్వము ఈ 6 వాలని డిమాండ్ చేశారు. రానున్న కాలంలో ప్రాజెక్టు పూర్తి కోసం,కాలువల నిర్మాణం కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని వారు తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా,జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ,మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య , మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం,మండల కమిటీ సభ్యులు పాండాల మైసయ్య, శాఖ కార్యదర్శి పాండాల ఆంజనేయులు,నాయకులు తెల్జూరి మాణిక్యం, రైతులు ఎర్ర మహేష్,మేడబోయిన బాలయ్,ముత్తయ్య, పెద్దగోల్ల సుదర్శన్,బాలయ్,జిన్నా రామచంద్ర,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అల్లం స్వప్న దేవి ని ఘనంగా సన్మానించిన కోకో టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు

వరంగల్ జిల్లా ఫిబ్రవరి 26 (తెలంగాణ పత్రిక) గీసుగొండ మండల కేంద్రంలోని స్థానిక జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గత నెలలో తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్ ఖో ఖో పోటీలు విజయవంతంగా నిర్వహించిటకు 5 లక్షల రూపాయలు డొనేషన్ చేసి టోర్నమెంట్ కు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసి దగ్గరుండి అన్ని పనులు సక్రమంగా జరిగేటట్లు మాకు సలహాలు సూచనలు అందించి సహకరించిన అల్లం బాల కిషోర్ రెడ్డి సతీమణి అల్లం స్వప్న దేవి ని హృదయపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోట రాంబాబు కోకో అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ వీరగోని స్వప్న ప్రభుత్వ ఉపాధ్యాయులు రామ్మూర్తి. ఈ సందర్భంగా అల్లం సప్న దేవి మాట్లాడుతూ రాష్ట్రస్థాయి టోర్నమెంటును గీసుకొండ లో అంగరంగ వైభవంగా నిర్వహించినందుకు టోర్నమెంట్ ఆర్గనైజర్స్ కు వరంగల్ డిస్ట్రిక్ట్ కోకో అసోసియేషన్ వారికి శుభాకాంక్షలు తెలిపారు



# శివోహం.. భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి

(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు ఫిబ్రవరి 26: మహాశివరాత్రి పర్వదినాన్ని బుధవారం ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. వేకువజామునే తలంటు స్నానాలాచరించి శివాలయాలకు వెళ్లి అభిషేకాలు చేశారు.శివనామ స్మరణలో మునిగిపోయారు. ఉపవాసాలు,జాగరణలు పాటించారు.మండల కేంద్రం నెల్లికుదురులో చారిత్రక పురాతన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం పునరుద్ధరించడంతో భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. శ్రీరామగిరి శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయానికి పలు గ్రామాలకు చెందిన భక్తులు వెళ్లి పూజలు అభిషేకాలు చేసుకున్నారు.కాగా పలు గ్రామాలకు చెందిన శివ భక్తులు పాలకుర్తి వేములవాడ తదితరశైవక్షేత్రాలకు తరలి వెళ్లారు.



# మహాశివరాత్రి సందర్భంగా ఎడ్ల బండ్ల పోటీలను ప్రారంభించిన జగిత్యాల్ ఫస్ట్ అడిషనల్ జడ్జి ఎస్ నారాయణ

గొల్లపల్లి ఫిబ్రవరి 26 తెలంగాణ పత్రిక గొల్లపెల్లి మండలం రాపల్లే శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్న మహాశివరాత్రి జాతర ఉత్సవాల్లో భాగంగా జగిత్యాల్ ఫస్ట్ అడిషనల్ జడ్జి ఎస్ నారాయణ దర్శించుకున్నారు వారికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి ప్రత్యేక ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు అనంతరం ఎడ్లబండ్ల పోటీలు ప్రారంభించారు హోరాహోరీగా సాగాయి. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన 17,ఎడ్ల బండ్లు పోటీల్లో పాల్గొనగా ఆధ్యంతం తీవ్ర ఉత్కంఠభరితంగా సాగాయి ఎడ్లబండ పోటీలను తిలకించేందుకు మండలం నలుమూలల నుంచే కాక చుట్టుపక్కల మండలాల నుంచి ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చారు .ప్రథమ స్థానంలో నిలిచేందుకు ఎడ్లబండ్లు నువ్వా- నేనా అన్న రీతిలో పోరాడాయి ఆద్యంతం తీవ్ర ఉత్కంఠ సాగిన ఎడ్లబండ్ల పోటీల్లో మొదటి స్థానంలో దెబ్బట సాయి వెంకటి సీతారాంపల్లె గెలుపొందగా వారికి ఆలయ కమిటీ నుండి పావు తులం బంగారం అందజేశారు రెండవ స్థానం గెలుపొందిన నేరెళ్ల నరేష్ గౌడ్, వేణుగుమట్ల 10 తులాల వెండి రాజరాజేశ్వర స్వామి ఆలయ కమిటీ వారు అందజేశారు మూడవ స్థానంలో మాదాస్ వెంకట శివ చర్లపల్లి గారికి 5 తులాల వెండి మాజీ



సర్పంచ్ నల్ల శ్యామ్ -రాజమణి అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గంద్ర రామారావు ,ఉపాధ్యక్షులు కొక్కుల భూమయ్య, కొక్కుల జలేందర్,ప్రధాన కార్యదర్శి కొక్కుల శ్రీనివాస్, కోశాధికారి భూమయ్య, మెరుగు తిరుపతి, తంగేళ్ల సత్తయ్య,మాజీ సర్పంచ్ నల్ల శ్యామ్ , కార్యవర్గ సభ్యులు ఎడ్ల శేఖర్, బొడ్డు రాజగోపాల్ రావు, కోల శ్రీనివాస్ గౌడ్, కోక్కుల రవి,మాదాసు రాకేష్ , కోల శ్రీనివాస్ గౌడ్ ,నాయకులు సత్యం రావు, మారం పెల్లి బాబు, తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో జరుగుతున్న మహాశివరాత్రి ఉత్సవాలను పరిశీలించిన ప్రభుత్వ విప్



వేములవాడ, ఫిబ్రవరి, 26, తెలంగాణ పత్రిక. మహాశివరాత్రి సందర్భంగా దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న మహాశివరాత్రి ఉత్సవాలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించారు.ఈ సందర్భంగా భక్తులు క్యూ లైన్, ధర్మ గుండం, ఆలయాల పరిసరాలను పరిశీలించారు. క్యూలైన్లలో శానిటేషన్ వెను వెంటనే చేయాలని సూచించారు.



భక్తులతో మాట్లాడుతూ ఏమైనా ఇబ్బందులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు.రాజన్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా అన్నీ ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు.భక్తులకు వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.అలాగే శివ స్వాముల లైన్ పరిశీలించి స్వాములతో కాసేపు ముచ్చటించారు.

# ఇనుగుర్తి లో ఘనంగా బ్రహ్మంగారి కళ్యాణం



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి ఫిబ్రవరి 26: మానుకోట జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రం లోని బ్రహ్మంగారి ఆలయంలో బుధవారం శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమాంబల కళ్యాణం కన్నుల పండువలా కమనీయంగా జరిగింది.బొల్లోజు ప్రభాకరాచారిదంపతుల ఆధ్వర్యంలో జరిగిన స్వామి వారి పరిణయ వేడుకకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై



తిలకించి పులకించిపోయారు.స్వామి వారి కృపకు పాత్రులు అయ్యారు.అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు. ఇనుగుర్తి పట్టణ వీధులలో ఊరేగింపు మహోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో కాయితోజు ఉమేష్,అక్కర హరీష్, తుమ్మనపల్లి పూర్ణాచారి,రాజు,శ్రీనివాస్ చారి, కాయతోజు నరేష్,సోక్కయ్య చారి,బొల్లోజు చంద్రయ్య,సితారాములు,ఉప్పలయ్య, కృష్ణమూర్తి,ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# వేములవాడ రాజరాజేశ్వర స్వామి కి పట్టు వస్త్రాలు సమర్పించిన కేంద్ర హోంశాఖ సహాయం మంత్రి



వేములవాడ, ఫిబ్రవరి, 26, తెలంగాణ పత్రిక. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని దక్షిణ కాశీగా ప్రసిద్ధి గాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ .ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, దేశ, రాష్ట్ర ప్రజలందరూ ఆ రాజరాజేశ్వర స్వామి కృపతో అష్టైశ్వర్యాలు, సుఖశాంతులతో కష్టాలన్నీ తొలగి



ప్రశాంతంగా కలకాలం ఉండాలని వేడుకున్నాడు. ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్న అనంతరం దేశమంతా ఒక చర్చ కొనసాగుతుంది. దేశవ్యాప్తంగా ఉన్న హిందూ సమాజమంతా ఒక్కసారైనా వేములవాడ పుణ్యక్షేత్రానికి వెళ్లి రాజన్నను దర్శించుకోవాలని ఆకాంక్షిస్తున్నారు. వేములవాడ ఆలయ పవిత్రత, శక్తిని నరేంద్ర మోడీ దేశానికి తెలియజేశారని చెప్పుకొచ్చారు

# వేములవాడ మహాశివరాత్రి జాతరలో అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా పటిష్ట భద్రత జిల్లా ఎస్పీ



వేములవాడ, ఫిబ్రవరి,26, తెలంగాణ పత్రిక. వేములవాడ మహాశివరాత్రి జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్ట భద్రత చర్యలు చేపట్టారు.నిరంతరం సిబ్బందికి వైర్లెస్ సెట్ ద్వారా సూచనలు చేస్తూ భక్తులకు సులభంగా దర్శనం అయ్యేలా,ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్., పోలీస్ అధికారులకు, సిబ్బందికి సెట్ ద్వారా సూచనలు ఆదేశాలు ఇస్తూ అధికారులను, సిబ్బందిని సమన్వయ పరుస్తూ,క్యూ లైనలో ఉన్న భక్తులకు తో మాట్లాడుతూ వారికి ఇబ్బందులు ఉంటే సిబ్బందితో మాట్లాడుతూ సులభంగా



దర్శనం అయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు.జాతరకు తరలి వచ్చే వందలాది వాహనాల వల్ల ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా, ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు.సీసీ కెమెరాల నిఘా నీడలో మహాశివరాత్రి జాతర సందర్భంగా దేవాలయ పరిసరాల్లో ఏర్పాటు చేసిన సుమారు 500 సీసీ కెమెరాలు మరియు పట్టణ పరిధిలో ఉన్న సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ కి అనుసంధానం చేసి నిత్యం పర్యవేక్షణ చేస్తూ అవాంతరాలు జరిగిన ప్రదేశాలలో , ట్రాఫిక్ అంతరాయం ఉన్న ప్రాంతాల్లో ఉన్న సిబ్బందికి సెట్ కమ్యూనికేషన్ ద్వారా సూచనలు చేస్తూ ట్రాఫిక్ సమస్యలు , పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు సర్వంసిద్ధం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:- 26పట్టభద్రులు 31,571 మంది. ఉపాధ్యాయ ఓటర్లు 3,751 మంది..ఎమ్మెల్సీ ఎన్నికలపోలింగ్ కు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం జరుగునున్న నేపథ్యంలో.. ఎలాంటి ఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. పోలింగ్ కేంద్రాల వద్ద నిఘా వ్యవస్థ ఏర్పాటు చేశారు.జిల్లాలో పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి 31,571 మంది ఓటర్లు ఉండగా, ఉపాధ్యాయ ఓటర్లు 3,751 మంది ఉన్నారు. జిల్లావ్యాప్తంగా 48 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో పట్టభద్రులకు 48 కేంద్రాలు, ఉపాధ్యాయ సెగ్మెంట్ కు 33 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. జిల్లాలోని అన్ని మండల కేంద్రాలతో పాటు మున్సిపాలిటీలు, కార్పొరేషన్ పరిధిలో ఓటర్లకు అనుగుణంగా కేంద్రాలను అందుబాటులో ఉంచారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఒక పీవో, ఒక ఏపీవో ఇద్దరు వోపీవో బృందాలను నియమించారు. జిల్లాలోని 81 పోలింగ్ కేంద్రాలకు సరిపడా సిబ్బందిని నియమించడంతో పాటు మరో 20 శాతం సిబ్బందిని అదనంగా రిజర్వ్ ఉంచారు.పోలింగ్ సామగ్రి సిద్ధం.ఎన్నికలకు అవసరమయ్యే బ్యాలెట్ బాక్స్ లు ఇతర ఓటింగ్ సామగ్రిని సిద్ధంగా ఉంచారు. నిజామాబాద్, ఆర్మూర్ ఆర్డీవో కార్యాలయం, బోధన్ సబ్ కలెక్టర్



కార్యాలయాల్లో సామగ్రిని డిస్ట్రిబ్యూషన్ చేశారు. ఇక్కడి నుంచి పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా రవాణా సౌకర్యం కల్పించారు. పోలింగ్ ముగిసిన వెంటనే బ్యాలెట్ బాక్స్ లను కట్టుదిట్టమైన భద్రత నడుమ కరీంనగర్ లో ని కేంద్రానికి చేర్చేలా వ్యవస్థను ఏర్పాటు చేశారు.సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరగనుంది. నిర్ణీత సమయంలోపు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. కాగా.. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి ప్రచారాలు చేపట్టకుండా ఆంక్షలు అమలు చేశారు.డిస్ట్రిబ్యూషన్ సెంటర్ సందర్శించిన కలెక్టర్శాసనమండలి ఉపాధ్యాయ పట్టభద్రుల పోలింగ్ కోసం సిబ్బందికి బుధవారం సామగ్రిని పంపిణీ చేశారు. ఇందులో భాగంగా నిజామాబాద్లోని పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పరిశీలించారు. పీవో, ఏపీవో, ఓపివో బృందాల హాజరును తెలుసుకున్నారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి సామగ్రిని అందించాలని సూచించారు. సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు సిద్దంగా ఉంచిన ఆర్టీసీ బస్సులను కూడా పరిశీలించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో రాజేంద్రకుమార్, ఇతర అధికారులు ఉన్నారు

# స్వయంభు వెంకటేశ్వర స్వామి మాస కళ్యాణ మహోత్సవం

గంగాధర మండలం (తెలంగాణ పత్రిక 26 ఫిబ్రవరి)గంగాధర మండలంలోని గర్శకుర్తి గ్రామంలో మహాశివరాత్రి పర్వదినం మరియు స్వయంభు వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు శ్రావణ నక్షత్ర మాస కళ్యాణం మహోత్సవం అంగరంగ వైభవంగా కల్వకుంట వెంకట హైమావతి చంద్రశేఖర రావు (మాజీ సైనికుడు), దూస గంగారం కుటుంబ సభ్యులు ఆలయ కమిటీ చైర్మన్ కల్వకోట శ్రీనివాసరావు దంపతులు ఆధ్వర్యంలో సౌమిత్ రామానుజం స్వామి, మంగయ్య పంతులు వారిచే కళ్యాణం జరిపించినారు, అధిక సంఖ్యలో భక్తులు ప్రజలు ప్రతినిధులు పాల్గొన్నారు కళ్యాణం తదుపరి తీర్థ ప్రసాదం కార్యక్రమం జరిపించారు





## నంది కంది లో వైభవ్వేత్తంగా మహాశివరాత్రి ఉత్సవాలు




**- శివాలయాలలో దర్శనం కోసం బారులు తీరిన భక్తులు**
**- భక్తులకు ఉచిత పండ్ల పంపిణీ.**

(తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట ఫిబ్రవరి 26)సదాశివపేట మండలంలోని నంది కంది గ్రామంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పురాతన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారిని దర్శించేందుకు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మరియు పట్టణంలోని ఈశ్వర మార్కండేయ మందిరం. రామలింగేశ్వరమందిరం. శంభు లింగేశ్వర మందిరం. భ్రమరాంబ సమేత మల్లికార్జున ఆలయం. చెన్న బసవేశ్వర. ఎడ్ల బజార్ బసవేశ్వర మందిరం. శ్రీ సంగమేశ్వర మందిరం ఆలయ కమిటీ భక్త బృందం ఆధ్వర్యంలో ఉదయం ఐదు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు లింగానికి రుద్రాభిషేకం బిల్వార్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు. నంది కంది లోని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఉపవాస దీక్షలో ఉన్న భక్తులకు రాచర్ల విజయభాస్కర్ రెడ్డి, రఘువీరా రెడ్డి, వెంకట్రాంరెడ్డి, ప్రవీణ్ గౌడ్, శివరాం, ఈశ్వరప్ప, సతీష్, వీరన్న, సాయిరాం ఆధ్వర్యంలో ఉచిత పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి మహాశివరాత్రి పర్వదినాన భక్తులకు ఉచిత పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, శ్రీరామలింగేశ్వర స్వామివారి దయవల్ల ప్రతి సంవత్సరం ఉచిత పండ్ల కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు.

# పేద మధ్య తరగతి కుటుంబాల వారికి దేవుడు దూరమవుతున్నాడా..!?

**- ఆలయాల అభివృద్ధి పేరిట దోపిడికి ఇష్టారాజ్యంగా పూజలకు రుసుములు**
**- మహాశివరాత్రి వేళ పేద మధ్య తరగతి భక్తులకు కనికరించని దైవం, ఫలితంగా దక్కని అభిషేకం**
**- నిర్మల్ జిల్లా చిట్యాల ఆలయం నుండి వెనుదిరిగిన భక్తులు..**
**- మొద్దు నిద్రలో దేవాదాయ శాఖ అధికారులు-అసలు ఆలయాలు ఎక్కడున్నాయి..!? వాటి ఆస్తుల వివరాలు సైతం తెలియని పరిస్థితుల్లో దేవదాయ శాఖ యంత్రాంగం**

నిర్మల్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 26:- మహాశివరాత్రి వేళ భక్త జన సందోహంతో పలు ఆలయాలు నిండిపోయి కనిపించగా, మరికొన్ని చోట్ల ఆలయాలలో అనధికారికంగా కేవలం అభివృద్ధి పేరిట చాలా గ్రామాలలో గ్రామ కమిటీ పెద్దలు, ఆలయ కమిటీ పెద్దలు అని పిలువబడే వారి చేత పండగ పూట దైవాన్ని దర్శించుకునే సామాన్య మధ్య తరగతి పేదలకి దేవుని దర్శనమే కాకుండా సంవత్సరానికి ఒకసారి వచ్చే మహాశివరాత్రి సందర్భంగా కనీసం అభిషేకం చేసుకునే అవకాశం దక్కకుండా పోయింది.. శివరాత్రి వేళ ఎంతో భక్తితో శివాభిషేకం చేసుకుందామనే భక్తులకు ఇంత ఖరీదుతో దైవ దర్శన అభిషేకమా అనే రీతిలో షాక్ ఇచ్చారు పలు ఆలయ కమిటీల పెద్దలు కొన్ని గ్రామాల గ్రామ కమిటీ పెద్దలు. అలాంటి విషయమే ఒకటి చిట్యాల ఆలయ అభివృద్ధి కమిటీ.. దీంతో సాధారణ భక్తులకు అభిషేకం అందకుండా పోయింది.. భక్తితో వెళ్లిన భక్తులకు నిరాశే ఎదురైంది.. అభిషేకం చేయకుండానే వెను తిరిగాల్సిన పరిస్థితి ఏర్పడింది. హిందూ దేవాలయాల్లో పూజలు సాధారణ భక్తులకు అందుబాటులో లేకుండా పోతున్నాయి. నిర్మల్ జిల్లాలోని చాలా గ్రామాలలో ఆలయాల అభివృద్ధి పేరిట కమిటీలు వేసుకొని పూజలకు రుసుములను నిర్ణయించి సాధారణ భక్తులకు భగవంతుని సేవ అందుబాటులో లేకుండా చేస్తున్నారు. ఆర్థికంగా ఉన్నవారు ఎంత రుసుమైనా చెల్లించి పూజలు చేసుకోగలరు. కానీ సాధారణ, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారు భగవంతుడి సేవకు దూరం కావాల్సిన పరిస్థితిని ఆలయ కమిటీలు కల్పిస్తున్నాయి. కమిటీలు అభివృద్ధి పేరిట సాధారణ ప్రజలకు భగవంతుడి సేవను




దూరం చేస్తున్నారు. ఇష్టారాజ్యంగా వివిధ రకాల పూజలకు రుసుములను నిర్ణయించి ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. రుసుము చెల్లిస్తేనే పూజలు చేసుకునే అవకాశం కల్పిస్తామని పూజారులు నిర్మొహమాటంగా చెబుతున్నారు. దీంతో అంత ఆర్థిక స్తోమత లేని అనేకమంది దేవుణ్ణి పూజించకుండానే దూరం నుండి దండం పెట్టుకొని వెను తిరగాల్సిన పరిస్థితిని ఆలయ కమిటీలు కల్పిస్తున్నాయి. దీంతో అనేకమంది హిందువులు వివిధ రకాల పూజలకు నిర్ణయించిన రుసుములను చెల్లించుకునే ఆర్థిక స్తోమత లేక నిరుత్సాహంతో వెళ్లిపోతున్నారు.

### శివరాత్రి వేళ మధ్యతరగతి, పేదవాళ్లకి అందని అభిషేక పూజలు..

శివరాత్రి పండుగ వచ్చిందంటే శివుడికి అభిషేకం చేసి శివానుగ్రహం పొందాలనే ఆశ ప్రతి ఒక్కరిలో ఉంటుంది. కానీ శివరాత్రి వేళ ఆలయాలలో అభివృద్ధి కమిటీలు నిర్ణయించిన రుసుములను చెల్లించుకోలేక అనేకమంది శివుడి అభిషేకానికి దూరమయ్యారు.. సాధారణ సమయాల్లో అభిషేకాలకు రుసుములను అందుబాటులో ఉండే విధంగా నిర్ణయిస్తే పరవాలేదు. కానీ శివరాత్రి పర్వదినం వేళ అభిషేకానికి భారీగా రుసుములను నిర్ణయించడంతో అనేకమంది పేద మధ్యతరగతి కుటుంబాలు శివుని అభిషేకానికి దూరం కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. అలా నిర్మల్ జిల్లా చిట్యాల







వెంకటేశ్వర స్వామి ఆలయంలో రుసుముల పట్టికను చూస్తే అబ్బో అనక మానరు. ఆలయ కమిటీ అభివృద్ధి పేరిట నిర్ణయించిన రుసుములు సాధారణ భక్తులకు భగవంతుని సేవించే అవకాశం లేకుండా చేసింది. శివుడి అభిషేకానికి 300 రూపాయల రుసుమును నిర్ణయించడంతో శివరాత్రి వేళ అంత రుసుము చెల్లించుకునే ఆర్థిక స్తోమత లేని అనేకమంది భక్తులు వెనుతిరిగి పోయారు. అందరికీ అందుబాటులో ఉండే విధంగా అభిషేక రుసుమును నిర్ణయిస్తే ఎవరికి అభ్యంతరం ఉండదు. ఏకంగా 300 రూపాయలు అభిషేకానికి రుసుముగా పెట్టడంతో ప్రతి ఒక్కరూ వ్యతిరేకిస్తున్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ పునరాలోచించి రుసుములను తగ్గించాలని భక్తులు కోరుతున్నారు.

### దేవాదాయ శాఖ అధికారులు చొరవచూపాలి...

జిల్లాలోని వివిధ ఆలయాల్లో అభివృద్ధి కమిటీల పేరిట ఇష్టారాజ్యంగా నిర్ణయిస్తున్న రుసుములపై దేవాదాయ శాఖ అధికారులు స్పందించాలని పలువురు భక్తులు కోరుతున్నారు. ఆలయాల్లో వివిధ పూజలకు పెంచిన రుసుములతో సాధారణ, మధ్యతరగతి కుటుంబాలు ఆలయాల్లో పూజలు చేసుకునే అవకాశం కోల్పోతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై అధికారులు స్పందించి అందరికీ అందుబాటులో ఉండే విధంగా రుసుములను నిర్ణయించాలని కోరుతున్నారు.

## ముక్తేశ్వర స్వామి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ ధర్మపురి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



గొల్లపల్లి ఫిబ్రవరి 26 (తెలంగాణపత్రిక ) మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా గొల్లపల్లి మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో ముక్తేశ్వర స్వామి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను వారికి అందజేసి శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## స్థానాల లక్ష్మీపురం మహాశివరాత్రి వేడుకల్లో డిప్యూటీ సీఎం

తెలంగాణ పత్రిక ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 26 రాష్ట్ర ప్రజలు సబీక్షంగా ఉండాలని, ప్రపంచం లో తెలుగు ప్రజలు ఎక్కడ ఉన్నా వారంతా క్షేమం గా ఉండాలని ఆ శివపార్వతులను వేడు కున్నట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దంపతులు కలిసి స్వగ్రామమైన వైరా మండలం స్నానాల లక్ష్మీపురం లోని అతి పురాతన శివాలయం లో, శ్రీ రామలింగేశ్వరి స్వామి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శివరాత్రి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, దేశ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తండ్రి రాజీవ్ గాంధీ కుటుంబం పేరిట దేవాలయాల్లో పూజలు చేయించారు. ప్రజాసంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న ప్రభుత్వానికి శివపార్వతుల ఆశీస్సులు ఉండాలని ఆయన పూజలు నిర్వహించారు. స్వగ్రామమైన స్నానాల లక్ష్మీపురంలో శివపార్వతుల పూజ అనంతరం జాతరలో ఏర్పాటుచేసిన దుకాణాల్లో చిన్ననాటి మిత్రులతో కలిసి కలియతిరిగారు. మిఠాయిలు కొనుగోలు



చేసి మిత్రులకు పంచుతూ ఆనందంగా గడిపారు. ఆలయ పరిసరాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను సమీక్షించారు. ఈ



కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామరెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే డిసిఎంఎస్ చైర్మన్





తెలంగాణ పత్రిక ప్రతినిధి బీ బాబురావు ఫిబ్రవరి 26 ఝరసంఘం మండల కేంద్రంలో దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి వారి ఆలయంలో మహా శివరాత్రి పర్వదినాన్ని వు ర న్క రిం చు కొ ని శాసనసభ్యులు శ్రీ కొనింటీ మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజి మార్కెట్ చైర్మన్ గుండప్ప ,మాజి ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం ,మోగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి,ఝరసంఘం మాజి ఎంపీపీ బొగ్గుల సంగమేశ్వర్ ,సీనియర్ నాయకులు నామ రవికిరణ్,కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయ మాజి చైర్మన్ నర్సింహ గౌడ్,పట్టణ అధ్యక్షులు ఏజాస్ బాబా,నాయకులు ప్రభు పటేల్ ,ప్రవీణ్ పాటిల్ ,విజయ్ రాథోడ్ శివశంకర్ ,తదితరులు పాల్గొన్నారు

## సంగమేశ్వర స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించిన ఎమ్మెల్సీ - ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఫిబ్రవరి 26): నేడు మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ఎమ్మెల్సీ %ఢ% బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాతా మధు ఖమ్మం రూరల్ మండలం తీర్థాల గ్రామంలోని సంగమేశ్వర స్వామి దేవాలయంలో ఇవాళ ప్రత్యేక పూజలు చేశారు, దేవాలయంలో ఘనంగా పూజలు కొనసాగుతున్నాయి. బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాతా మధు, మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి ఇవాళ ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్టీ నాయకులతో కలిసి దేవాలయానికి వచ్చిన ఇరువురికి ఆలయ అర్చకులు స్వాగతం పలికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం రూరల్ అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, మాజీ ఎంపీపీ బెల్లం ఉమ, డీసీసీబీ మాజీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, సొసైటీ చైర్మన్ లక్ష్మణ్ నాయక్, తీర్థాల గ్రామ





మాజీ సర్పంచ్ బాలు నాయక్, ముత్యాల వెంకటప్పారావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కూసుమంచి శివాలయంలో పూజా కార్యక్రమంలో పాల్గొన్న రామసహాయం రఘురాం రెడ్డి




(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఫిబ్రవరి 26):-ఈరోజు శివరాత్రి సందర్భంగా కుసుమంచి మండలంలోని శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన ఖమ్మం జిల్లా పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి దయాకర్ రెడ్డి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లిబెల్లం శ్రీనివాస్ రామసహాయం అరవింద్ రెడ్డి పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు చెన్నూ వెంకటరమణ తదితరులు ఉన్నారు

## లివర్ ఆరోగ్యాన్ని పెంచుతోన్న
# అందరికీ ఇష్టమైన ఆకుకూర..!!



సాధారణంగా గోంగూర అంటే చాలా మంది ఇష్టపడుతారు. గోంగూర రుచిలో మాత్రమే కాకుండా ఆరోగ్యానికి కూడా ఎంతో మంచిది. గోంగూరలో విటమిన్ సి, విటమిన్ ఎ, విటమిన్ బి 1, విటమిన్ బి2 , విటమిన్ బి 9 పుష్కలంగా ఉంటాయి.అంతేకాకుండా దీనిలో మెగ్నీషియం, , పొటాషియం ఐరన్, రైబోఫ్లేవిన్ , కాల్షియం, ఫాస్పరస్, కెరోటిన్‌లు ఉంటాయి. ఇవన్నీ కూడా ఆరోగ్యానికి చాలా మంచిది. కాగా వారంలో రెండు సార్లైనా గోంగూర తింటే హెల్త్ కు ఎంతో మంచిది అంటున్నారు నిపుణులు. గోంగూర ఆకులు ఆరోగ్యకరమైన చర్మం అండ్ జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. గోంగూర తింటే క్యాన్సర్ కణాల పెరుగుదల అదుపులో ఉంటుంది. ఎముకలను స్ట్రాంగ్‌గా ఉంచడంలో మేలు చేస్తుంది. హైబీపీని తగ్గించడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా లివర్ ఆరోగ్యాన్ని కాపాడుతుంది. గోంగూర చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో తోడ్పడుతుంది. గోంగూర ఆకుల్లో విటమిన్ సి రోగనిరోధక వ్యవస్థకు అవసరమైన పోషకం. ఈ ఆకు కూరలో ఉండే విటమిన్ సి శరీరం ఇన్ఫెక్షన్, వ్యాధులతో పోరాడటానికి మేలు చేస్తుంది. గోంగూర తింటే క్యాన్సర్ కణాల పెరుగుదల అదుపులో ఉంటుంది. ఎముకలను స్ట్రాంగ్‌గా ఉంచడంలో మేలు చేస్తుంది. గోంగూర శరీరంలో మంటను తగ్గిస్తుంది. గుండె జబ్బుల్ని, ఆర్థరైటిస్ , క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో పోరాడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిల ను తగ్గించడంలో మేలు చేస్తుంది. దీనిలోని ఫైబర్ రక్తప్రవాహంలోకి చక్కెర శోషణను నెమ్మదిస్తుంది. దీంతో షుగర్ లెవల్స్ పెరగకుండా నిరోధిస్తుంది. అంతేకాకుండా బరువు తగ్గడాన్ని ప్రోత్సహిస్తుంది. మెరుగైన జీవక్రియను అందిస్తుంది.

## కిస్మిస్‌లను ఇలా తీసుకోండి..
# లాభాలు తెలిస్తే షాక్ అవ్వాల్సిందే..!



కిస్మిస్‌లు ఆరోగ్యానికి ఎంతలా మేలు చేస్తాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇందులోని విటమిన్లు, మినరల్స్ శరీర నిర్మాణానికి తోడ్పడుతాయి. అయితే సహజంగా మనం కిస్మిస్‌లను నేరుగా అలాగే తినేస్తుంటాం. అయితే అలా కాకుండా కిస్మిస్ నీటిని తీసుకోవడం వల్ల మరిన్ని గొప్ప ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. రాత్రంతా కిస్మిస్‌లను నానబెట్టి ఉదయాన్నే పడగడుపు ఆ నీటిని తాగితే శరీరంలో మార్పులు జరుగుతాయని అంటున్నారు. రోజూ ఉదయం పరగడుపున కిస్మిస్ నీళ్లు తాగితే కలిగే ప్రయోజనాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.. ప్రతీరోజూ కిస్మిస్ నీటిని తాగడం వల్ల చర్మం ఆరోగ్యం మెరుగవుతుంది. రోజూ ఈ నీటిని తీసుకోవడం వల్ల చర్మం నిగనిగలాడుతుంది. ఇందులోని విటమిన్లు, మినరల్స్ చర్మం రంగు మెరుగుపడుతుంది. కేశ సంరక్షణకు కూడా ఈ నీరు ఎంతో తోడ్పడుతుందని నిపుణులు చెబుతున్నారు. రక్త హీనత సమస్యను దూరం చేయడంలో ఈ కిస్మిస్ నీరు ఉపయోగపడుతుందని నిపుణులు అంటున్నారు. ప్రతీరోజూ ఈ నీటిని తీసుకోవడం వల్ల శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిలు పెరుగుతాయి. దీంతో ఎనీమియా సమస్యకు చెక్ పెట్టొచ్చు. ముఖ్యంగా గర్భిణీలకు ఎంతో మేలు చేస్తుంది. కిస్మిస్ నీళ్లలో యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్ సి పెద్ద మొత్తంలో ఉంటాయి. ఇవి శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో ఉపయోగపడుతుంది. ప్రతీ రోజూ కిస్మిస్ నీటిని తాగడం వల్ల జలుబు, దగ్గు వంటి సీజనల్ వైరల్ వ్యాధులు రాకుండా అడ్డుకట్ట వేయడంలో ఉపయోగపడుతుంది.ఈ నీటిని తీసుకోవడం వల్ల చర్మం నిగనిగలాడుతుంది. ఇందులోని విటమిన్లు, మినరల్స్ చర్మం రంగు మెరుగుపడుతుంది. కేశ సంరక్షణకు కూడా ఈ నీరు ఎంతో తోడ్పడుతుందని నిపుణులు చెబుతున్నారు. రక్త హీనత సమస్యను దూరం చేయడంలో ఈ కిస్మిస్ నీరు ఉపయోగపడుతుందని నిపుణులు అంటున్నారు. ప్రతీరోజూ ఈ నీటిని తీసుకోవడం వల్ల లివర్ సంబంధిత సమస్యలను దూరం చేయడంలో కూడా కిస్మిస్ నీరు ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా లివర్ డీటాక్స్ చేసేందుకు ఈ నీళ్లు బాగా పనిచేస్తాయి. లివర్ ఎక్కువ కాలం ఆరోగ్యంగా ఉండాలంటే ఈ అలవాటును చేసుకోవాలని సూచిస్తున్నారు. జీర్ణ సంబంధిత సమస్యలు దూరం కావడంలో కూడా కిస్మిస్ నీళ్లు కీలక పాత్ర పోషిస్తాయి. ముఖ్యంగా మలబద్ధకం, ఎసిడిటీ, గ్యాస్ వంటి సంబంధితన సమస్యలను దూరం చేయడంలో ఇవి బాగా పనిచేస్తాయి. అంతేకాకుండా బరువు తగ్గడంలో కూడా కిస్మిస్ నీళ్లు ఉపయోగపడతాయని నిపుణులు చెబుతున్నారు.

# దానిమ్మ తొక్కలను పడేస్తున్నారా.?

దానిమ్మ.. రుచితో పాటు ఆరోగ్యంలో భేష్ అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. దానిమ్మలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతుంటారు. అయితే దానిమ్మ తినే సమయంలో పైన ఉండే పొట్టును పడేస్తుంటాం. కానీ దానిమ్మ తొక్కలో టీ చేసుకొని తాగితే మరిన్ని లాభాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. దానిమ్మ తొక్కతో చేసే టీతో ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయో ఇప్పుడు తెలుసుకుందాం.

దానిమ్మ తొక్కలను వేడి నీటిలో వేసి బాగా మరిగించాలి. అనంతరం ఆ నీటిని చల్లార్చి, వడకట్టి తాగాలి. ఇలా క్రమంతప్పకుండా తీసుకుంటే చర్మం డీటాక్స్ అవుతుందని నిపుణులు చెబుతున్నారు. దానిమ్మ తొక్కల్లో యాంటీ వైరల్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు అధికంగా ఉంటాయి. పింపుల్స్, ర్యాషెస్ వంటి సమస్యలు దూరమవుతాయి. చర్మం డీటాక్సిఫికేషన్ అవుతుందని నిపుణులు చెబుతున్నారు. కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో కూడా దానిమ్మ తొక్కల టీ ఉపయోగపడుతుంది. దానిమ్మ తొక్కలతో తయారు చేసి టీని తీసుకోవడం వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గిపోతుంది. ఇది బరువు తగ్గడంలో సహాయపడుతుంది. ఇక గుడ్ కొలెస్ట్రాల్ పెరగడంలో కూడా దానిమ్మ తొక్కల టీ బాగా ఉపయోగపడుతుంది. ఇక వీటితో క్యాన్సర్‌కు కూడా చెక్ పెట్టొచ్చని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా బ్రెస్ట్ కేన్సర్, ప్రోస్టేట్ కేన్సర్, పేగుల క్యాన్సర్‌ను దూరం చేయడంలో దానిమ్మ తొక్క టీ ఉపయోగపడుతుందని నిపుణులు అంటున్నారు. నిత్యం జలుబు, దగ్గుతో బాధపడేవారికి కూడా దానిమ్మ తొక్కల టీ బాగా సహాయపడుతుంది. ముఖ్యంగా శ్వాస సంబంధిత సమస్యలు, కఫం సమస్యతో బాధపడేవారు దానిమ్మ తొక్కల టీని తీసుకోవాలని చెబుతున్నారు. గొంతు ఇన్ఫెక్షన్, గొంతులో నొప్పి వంటి సమస్యలను దూరం చేస్తుంది. డయాబెటిస్ వ్యాధితో ఇబ్బందిపడేవారికి కూడా ఈ టీ మేలు చేస్తుంది. క్రమం తప్పకుండా ఈ టీని తీసుకోవడం వల్ల రక్తంలో షుగర్ లెవల్స్ కంట్రోల్‌లోకి వస్తాయి. అలాగే కొలెస్ట్రాల్ తగ్గి గుండె సంబంధిత సమస్యలు రాకుండా ఉపయోగపడుతుందని నిపుణులు అంటున్నారు.

# ఘనంగా మహా శివరాత్రి వేడుకలు

## శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి సందడి - భక్తిశ్రద్ధలతో పూజలు - కిక్కిరిసిన దేవాలయం









తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఫిబ్రవరి 26: మహాశివరాత్రి వేడుకలు వేములపల్లి మండలం అమనగల్లు గ్రామంలోని శ్రీపార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. భక్తులు ఉపవాసాలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. క్రీడాకారులకు,సందర్శకులకు మిర్యాల బిక్షమయ్య– గోపమ్మ, మిర్యాల వెంకన్న పద్మావతి వారి ఆధ్వర్యంలో శివరాత్రి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ వారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వాటర్ సౌకర్యం కల్పించారు. రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గ్రామస్థాయి ట్రాక్టర్ రివర్స్ పోటీలు, ముగ్గుల పోటీలను దేవాలయ చైర్మన్ తాళ్ళ వెంకటేశ్వర్లు రిబ్బన్ కట్ చేసి పోటీలను ప్రారంభించారు. గ్రామ ప్రజలు గత ఏడాది కంటే ఎక్కువగా మహా శివరాత్రి ఉత్సవాలలో ఆనందంగా గడిపారు.స్వామివారి విగ్రహాల ఊరేగింపు,గ్రామ యువత శివ నామస్మరణతో కన్నుల పండువగా నిర్వహించారు. శివరాత్రి పురస్కరించుకొని దాదాపు 10,000మంది సందర్శకులు స్వామివారిని దర్శించుకున్నారు.అనతరం గుడివాడ బృందం చే భక్త నాటక ప్రదర్శన,కల్చరల్ ప్రోగ్రామ్ లు నిర్వహించారు.మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు ఆదేశాల మేరకు వేములపల్లి ఎస్ఐ డి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శాంతిభద్రతలను కట్టుదిట్టంగా ఏర్పాటు చేశారు.దేవాలయం భక్తులతో కిటకిటలాడింది.శివరాత్రి పండుగకు భక్తులు అత్యధిక సంఖ్యలో విచ్చేయడమే కాకుండా ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీ పార్వతి రామలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే,బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. పురాతనమైన చరిత్ర కలిగిన దేవాలయం దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. దేవాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ, ఏపీ రాష్ట్రాల ఐఎన్టియుసి కార్యదర్శి బంటు చొక్కాయ్య గౌడ్,తాజా మాజీ సర్పంచ్ సలహాదారు వల్లంపట్ల ప్రవీణ్, మండల నాయకుడు సందీప్ నాయుడు, కాంగ్రెసు పార్టీ జిల్లా మహిళా ఉపాధ్యాయురాలు పత్తిపాటి స్వరాజ్య లక్ష్మి,గ్రామ శాఖ అధ్యక్షులు కోలమల్లయ్య, లోడంగి.సైదులు, ఉప సర్పంచ్ కోల సైదులు,లింగారెడ్డి, మెరుగు జానీ, పిల్లల కృష్ణయ్య, పటేల్ వెంకన్న, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మెరుగు అనిల్ కుమార్, వై.ప్రేమ్ సాగర్, కరుణాకర్,అలయ కమిటీ సభ్యులు,పూజారి రెంటాల మణిశర్మ,గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రత్యేక పూజలు




యాచారం ఫిబ్రవరి 26 (తెలంగాణ పత్రిక): –మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని బుధవారం ఆలయాలలో భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు.యాచారం మండలంలోని గున్గల్,నంది వనపర్తి గ్రామాల్లోని శివాలయాల్లో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాలు శివనామస్మరణతో మారుమోగాయి.ఆలయాలకు భక్తులు పోటెత్తడంతో ఆలయాలు కిటకిటలాడాయి.అనంతరం గడ్డమల్లాయ గూడ మాజీ సర్పంచ్ గుండ్లపల్లి సురేందర్ రెడ్డి ఎమ్మెల్యే కు శాలువాతో సన్మానించి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు అన్నారు.నిత్య జీవితంలో వారానికి ఒక్కసారైనా దేవాలయాల్లో గడపాలని సూచించారు.ఈ యొక్క కార్యక్రమంలో గడ్డ మల్లయ్య గూడ గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇక్కె శరమంద,మాజీ సర్పంచ్ ఇక్కె మల్లేష్,యార అశోక్,ఆచ్చన యాదయ్య,యార జంగయ్య,పాండు రంగారెడ్డి,బీరప్ప,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత్ నీల్ లైనప్.. డౌట్స్ అక్కర్లే!



ఇండియా వ్యాప్తంగా ఎన్నో భాషలు ఉన్నా.. అందులో కొన్ని ఇండస్ట్రీల్లో మాత్రమే పాన్ ఇండియా రేంజ్‌లో పేరున్న దర్శకులు ఉన్నారు. మరీ ముఖ్యంగా సౌత్ ఇండియాలో ఇప్పటికే కొందరు డైరెక్టర్లు తమదైన మార్కును చూపించారు. అలాంటి వారిలో కన్నడ ఇండస్ట్రీకి చెందిన ప్రశాంత్ నీల్ ఒకడు. 'కేజీఎఫ్' ఫ్రాంచైజీతో దేశ వ్యాప్తంగా ప్రభావాన్ని చూపించిన అతడు.. వరుస ప్రాజెక్టులతో దూసుకెళ్తున్నాడు. 'కేజీఎఫ్'తో వరల్డ్ ఫేమస్ అయిన ప్రశాంత్ నీల్.. ఆ తర్వాత పాన్ ఇండియా స్టార్ ప్రభాస్‌తో 'సలార్: సీజ్‌ఫైర్' సినిమాను చేశాడు. ఇది మంచి రెస్పాన్స్‌ను అందుకోవడంతో పాటు బాక్సాఫీస్ మీద భారీ ప్రభావాన్నే చూపించింది. దీని తర్వాత అతడు ఈ చిత్రం సీక్వెల్‌ను చేస్తున్నట్లు ప్రకటించాడు. అలాగే, జూనియర్ ఎన్టీఆర్‌తోనూ ఓ భారీ ప్రాజెక్టును అనౌన్స్ చేసేశాడు. ప్రశాంత్ నీల్ తన తదుపరి ప్రాజెక్టును జూనియర్ ఎన్టీఆర్‌తోనే చేస్తాడని, ప్రస్తుతం ఈ మూవీకి సంబంధించిన వర్క్‌నే చేస్తున్నాడని జోరుగా వార్తలు వస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభాస్ పుట్టినరోజును పురస్కరించుకుని హొంబళే ఫిల్మ్స్ సంస్థ 'సలార్ 2' సినిమా షూటింగ్ ప్రారంభం అయిందని అధికారికంగా ప్రకటించింది. దీంతో ప్రశాంత్ లైనప్‌పై అనుమానాలు పెరిగిపోయాయి. వాస్తవానికి ప్రశాంత్ నీల్ ముందుగా జూనియర్ ఎన్టీఆర్ సినిమానే చేయాలని అనుకున్నా.. హొంబళే సంస్థ 'సలార్ 2'నే కంప్లీట్ చేయాలని పట్టుబట్టినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే, ప్రభాస్ ఇప్పుడు వరుసగా 'ది రాజా సాబ్'తో పాటు 'ఫౌజీ' మూవీలను చేసేందుకు ప్లాన్ చేసుకున్నాడు. కాబట్టి 'సలార్ 2' మూవీకి ఇప్పట్లో డేట్లు కేటాయించలేదు. కాబట్టి ఈ విషయంలో ప్రశాంత్ నీల్ సేఫ్ అయిపోయాడని అనుకోవచ్చు. జూనియర్ ఎన్టీఆర్ కూడా ఇప్పుడు 'వార్ 2' సినిమా షూటింగ్‌లోనే పాల్గొంటున్నాడు. వచ్చే జనవరి లేదా ఫిబ్రవరి వరకూ అతడు కూడా ఖాళీగా ఉండడు. కాబట్టి అప్పటి వరకూ ప్రశాంత్ తన పనులతో తాను బిజీగా ఉండొచ్చు. ఆ తర్వాత ఎన్టీఆర్ సినిమాను పట్టాలెక్కించే అవకాశం ఉంది. అంటే ప్రస్తుతానికి ప్రశాంత్ నీల్ ఓటు తారక్‌కు మాత్రమే వేయాలని చూస్తున్నట్లు చెప్పుకోవచ్చు. ఈ టైంలో అతడు ఈ సినిమాకు సంబంధించిన బౌండెడ్ స్క్రిప్టును రెడీ చేసుకోవాలని చూస్తున్నట్లు తెలిసింది. మొత్తానికి ఇద్దరు బడా హీరోలతో కమిట్‌మెంట్లు ఉన్నా.. వాళ్ల వాళ్ల పనుల వల్ల ప్రశాంత్ నీల్‌పై మాత్రం ఎలాంటి ఒత్తిడి లేదని చెప్పొచ్చు. ఇది ఒకరకంగా అతడి రాబోయే ప్రాజెక్టుకు ప్లస్ అవుతుందని విశ్లేషకులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

మహా శివరాత్రి
శుభాకాంక్షలు
ఉమ్మడి కోటగిరి మండల అధికారులు,
ప్రజా ప్రతినిధులు,
నాయకులు.. మరియు ప్రజలకు
మహా శివరాత్రి శుభాకాంక్షలు



ధనరాజ్
ఉమ్మడి కోటగిరి
మండల
RWS AE


Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# వైభవంగా శివరాత్రి వేడుకలు

## - బద్దిపడగ, ఖాతా దేవాలయాల్లో హరీశ్ రావు ప్రత్యేక పూజలు




నంగునూరు, ఫిబ్రవరి 26 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని వివిధ గ్రామాలలోని దేవాలయాల్లో మహా శివరాత్రి వేడుకలు వైభవంగా సాగుతున్నాయి. ఖాతా గ్రామంలోని శ్రీ మహాదేవ స్వామి దేవాలయం, బద్దిపడగలోని శ్రీరాజరాజేశ్వర స్వామి దేవాలయం, నర్మెటలోని ప్రాచీన పంచ కూట శివాలయం, సిద్ధన్నపేటలోని స్వయంభూ సిద్దేశ్వర దేవాలయం, అక్కెనపల్లిలోని బుగ్గ రాజరాజేశ్వ రాలయం, నంగునూరులోని శివాలయం, రాజగోపాల పేటలోని శివాల యం, గట్ల మల్యాల, మగ్దూంపూర్ గ్రామాలలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయాలలో ఆది దంపతుల కల్యాణ వేడుకలు ఘనంగా వైభవంగా ఆలయాలన్నీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకుని శివనామస్మరణతో మార్మోగుతున్నాయి. ఖాతా గ్రామంలోని శ్రీ మహాదేవ స్వామి దేవాల యం, బద్దిపడగలోని శ్రీరాజరాజేశ్వర స్వామి దేవాలయాలను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఖాతలోని మహాదేవ స్వామి గుట్టపైకి నూతనంగా ఏర్పాటు చేసిన రోడ్డు మార్గాన్ని ప్రారంభించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు పూజల్లో పాల్గొన్నారు.

## ప్రసన్న హరికృష్ణ గౌడ్ పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతు తెలిపిన ఎమ్మెల్యే మాణిక్ రావు ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (ఫిబ్రవరి 26)జహీరాబాద్ నియోజకవర్గం లోని పట్టభద్రుల ఓటర్ మహాశయులందరూ స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి విద్యావేత్త అయిన ప్రసన్న హరికృష్ణ క్రమ సంఖ్య (3) మూడు దగ్గర తమ (1) మొదటి ప్రాధాన్య ఓటును వేసి అతనిని బలపరచగలరని కోరిన శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు మొదటి ప్రాధాన్యత ఓటు ఓటు మాత్రమే వేయాలని రేపు జగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుకగా ఎమ్మెల్సీగా ప్రసన్న హరికృష్ణ గౌడ్ పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా ఓట్ వేసి గెల్పించి కాంగ్రెస్ బిజెపి పార్టీ బుద్ధి చెప్పాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజి మార్కెట్ చైర్మన్ గుండప్ప మాజి ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్ జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ ఝరాసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం మోగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి మాజి కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయ చైర్మన్ నర్సింహ గౌడ్ నాయకులు ప్రభు పటేల్ ప్రవీణ్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు

## మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జహీరాబాద్ నియోజకవర్గం లోని పలు దేవాలయాలను దర్శించుకున్నకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా-సిద్దం ఉజ్వల్ రెడ్డి



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (ఫిబ్రవరి 26)మహా శివరాత్రి సందర్భంగా జహీరాబాద్ నియోజకవర్గం లోని కేతకీ సంగమేశ్వర దేవాలయం(ఝరాసంఘం)సోమశ్వేర ఆలయం(గడివిధి)శివాలయం (శాంతి నగర్) సిద్దేశ్వర దేవస్థానం (అల్గోల్ రోడ్డు) బుధవారం రోజున కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా సిద్దం ఉజ్వల్ రెడ్డి సందర్శించి మహాశివుడిని దర్శించుకుని స్వామి వారికి అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారుఈ సందర్భంగా ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను వారికి అందజేసి శాలువాతో సన్మానిం చారు వారితో పాటు ఈ కార్యక్రమాల్లో సిడిసి చైర్మన్ ముబీన్ మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హన్మంత్ రావు పాటిల్ పి నర్సింహారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ యం పి టి సిలు మాజీ సర్పంచ్ లు మాజీ కౌన్సిలర్లు యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ జిల్లా రాష్ట్ర నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ మల్లికార్జున స్వామిని దర్శనం చేసుకున్న రాష్ట్ర అధ్యక్షుడు మీసాల లక్ష్మీనివాస్



తెలంగాణ పత్రిక /రంగారెడ్డి జిల్లా బ్యూరో :చుక్కాపూర్ గ్రామంలోని మల్లప్ప గుట్టపై వెలసిన శ్రీ మల్లికార్జున స్వామి ఆలయాన్ని తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల సంఘం (టీఎస్ఎస్ఓ) రాష్ట్ర అధ్యక్షుడు మీసాల లక్ష్మీనివాస్ ఆదివారం రోజు భక్తిశ్రద్ధలతో సందర్శించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, ఆలయ ప్రధాన పూజారి మీసాల లక్ష్మీనివాస్‌కు స్వామివారి ఆశీర్వచనాలను అందజేశారు. ఈ సందర్భంగా పూజారి లక్ష్మీనివాస్ కుటుంబానికి ఆరోగ్యం, సంతోషం శ్రేయస్సు కలగాలని స్వామివారి ఆశీస్సులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు మరియు భక్తులు పాల్గొని పూజ కార్యక్రమాలను వీక్షించారు. పండితుల వేద మంత్రాలతో ఆలయం పునీతమైంది. కార్యక్రమంలో టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర నాయకులు సుదర్శన్ రఘు ముదిరాజ్ సుధాకర్ సంపత్ చిక్కి, స్వామివారి దర్శనం చేసుకున్నారు

## హైదరాబాదులో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపన అధ్యక్షుడు మన్నెశ్రీ మంద కృష్ణ మాదిగ ని మర్యాదపూర్వక కలిసిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా కన్వీనర్ నల్లగట్ల వెంకన్న మాదిగ

కొత్తగూడెం ఆర్సి ఫిబ్రవరి 26 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మన్య శ్రీ మందకృష్ణ మాదిగ మీ హైదరా బాదులో మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు ఆధ్వర్యంలో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చిన జిల్లా బృందం. జిల్లాలో జరుగుతున్న పరిణామాల గురించి చర్చించుకున్న. అధినాయకత్వం ఒక కార్యక్రమంలో, భద్రాద్రి జిల్లా ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి సోమయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా కన్వీనర్ నల్లగట్ల వెంకన్న మాదిగ, చెంగల గురునాథం మాదిగ, తదితరులు పాల్గొన్నారు,



## శివనామ స్మరణతో మారు మ్రోగిన నవనాథ సిద్దేశ్వర ఆలయం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-26ఆర్మూర్ మండలంలోమహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొనీ నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం నవనాథ సిద్దేశ్వర ఆలయంలో ఆ పరమశివుని దర్శనం కోసం భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు.. ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి కుటుంబ సమేతంగా విచ్చేశారు. అర్చకులు శివాలయంలో అభిషేకం అర్చన ప్రత్యేక పూజలు చేయించారు.. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని రకాల ఏర్పాట్లను చేయడంతో పాటు గుట్ట పైకి ఆటోలలో వచ్చే భక్తులకు రహదారి ఇబ్బందికరంగా ఉండడంతో ఆటోలను గుట్ట కిందనే నిలిపివేసి ప్రైవేటు బస్సులలో ఉచితంగా భక్తులను గుట్ట పైకి చేరవేస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలియజేశారు .అధిక సంఖ్యలో భక్తులు మొక్కులు తీర్చుకోవడానికి రావడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు.... ఈరోజు రాత్రి జాగారం చేసే భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లను చేసినట్లు తెలియజేశారు...... అంతేకాకుండా గురువారం ఉపవాస దీక్ష విరామం సందర్భంగా 50 వేల మందికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు....

# ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

## శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి సందడి

### -భక్తిశ్రద్ధలతో పూజలు- కిక్కిరిసిన దేవాలయం





తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఫిబ్రవరి 26:మహాశివరాత్రి వేడుకలు వేములపల్లి మండలం అమనగల్లు గ్రామంలోని శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. భక్తులు ఉపవాసాలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. క్రీడాకారులకు,సందర్శకులకు



మిర్యాల బిక్షమయ్య- గోపమ్మ, మిర్యాల వెంకన్న పద్మావతి వారి ఆధ్వర్యంలో శివరాత్రి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ వారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వాటర్ సౌకర్యం కల్పించారు. రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గ్రామస్థాయి ట్రాక్టర్ రివర్స్ పోటీలు, ముగ్గుల పోటీలను దేవాలయ చైర్మన్ తాళ్ళ వెంకటేశ్వర్లు రిబ్బన్ కట్ చేసి పోటీలను ప్రారంభించారు. గ్రామ ప్రజలు గత ఏడాది కంటే ఎక్కువగా మహా శివరాత్రి ఉత్సవాలలో ఆనందంగా గడిపారు. స్వామివారి విగ్రహాల ఊరేగింపు,గ్రామ యువత శివ నామస్మరణతో కన్నుల పండువగా నిర్వహించారు. శివరాత్రి పురస్కరించుకొని దాదాపు 10,000మంది సందర్శకులు స్వామివారిని దర్శించుకున్నారు. అనతరం గుడివాడ బృందం చే భక్త నాటక ప్రదర్శన,కల్చరల్ ప్రోగ్రామ్ లు నిర్వహించారు. మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు ఆదేశాల మేరకు వేములపల్లి ఎస్ఐ డి. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శాంతిభద్రతలను కట్టుదిట్టంగా ఏర్పాటు చేశారు. దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. శివరాత్రి పండుగకు భక్తులు అత్యధిక సంఖ్యలో విచ్చేయడమే కాకుండా ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ పార్వతి రామలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే,బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. పురాతనమైన చరిత్ర కలిగిన దేవాలయం దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. దేవాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ, ఏపీ రాష్ట్రాల ఐఎన్టియుసి కార్యదర్శి బంటు చొక్కాయ్య గౌడ్,తాజా మాజీ సర్పంచ్ సలహాదారు వల్లంపట్ల ప్రవీణ్, మండల నాయకుడు సందీప్ నాయుడు, కాంగ్రెసు పార్టీ జిల్లా మహిళా ఉపాధ్యాయురాలు పత్తిపాటి స్వరాజ్య లక్ష్మి,గ్రామ శాఖ అధ్యక్షులు కోలమల్లయ్య, లోడంగి. సైదులు, ఉప సర్పంచ్ కోల సైదులు,లింగారెడ్డి, మెరుగు జానీ, పిల్లల కృష్ణయ్య, పటేల్ వెంకన్న, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మెరుగు అనిల్ కుమార్, వై. ప్రేమ్ సాగర్, కరుణాకర్, అలయ కమిటీ సభ్యులు,పూజారి రెంటాల మణిశర్మ,గ్రామస్తులు, పోలిస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన చల్లా లక్ష్మీకాంత్



సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 26(తెలంగాణ పత్రిక ):మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషి మాత దేవాలయంలో వేంచేసి ఉన్న శ్రీ సత్య సాంబ శివ స్వామి వారికి సూర్యాపేట ఆర్యవైశ్య సంఘం కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్, శృతి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో సూర్యాపేట పట్టణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. దేవాలయంలో స్వామి వారి దర్శనానికి వచ్చిన సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు ఇటీవల ఆర్యవైశ్య సంఘం కోశాధికారిగా నియామకం అయిన సందర్భంగా సన్మానించారు. కార్యక్రమంలో శ్రీ సంతోషిమాత దేవాలయం ప్రధాన కార్యదర్శి బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్, కమిటీ సభ్యులు కొత్త మల్లికార్జున్, తాళ్లపల్లి రామయ్య, గోపారపు రాజు, బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, యామా వెంకటేశ్వర్లు, నూకా రవిశంకర్, చల్లా సత్యనారాయణ, ఉప్పల భాగ్యరేఖ,విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

## శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ స్వామి ఆలయంలో ఘనంగా మహా శివరాత్రి వేడుకలు



సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 26(తెలంగాణ పత్రిక ): జిల్లా కేంద్రంలో తహసీల్దారు కార్యాలయం వద్ద గల శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వ నాథ స్వామి వారి ఆలయం నందు మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బుధవారం తెల్లవారుజామున 4 గంటల నుండి మహిళా భక్తులు అధికసంఖ్యలో విచ్చేసి అభిషేకాలు నిర్వహించారు. ఆలయంలో భక్తులు హరహర మహాదేవ శంభో శంకరా అంటూ నినాదాలు చేస్తూ స్వామి వారి పూజలో పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్ర శర్మ ఆధ్వర్యంలో ఆలయంలో రుద్రాభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు మాట్లాడుతూ ఎంతో మహిమాన్వితమైన విశ్వనాథ ఆలయం నందు శివరాత్రి రోజున పూజలో పాల్గొన్న వారికి మహాదేవుని ఆశీస్సులు లభిస్తాయని అన్నారు. ఈ సందర్భంగా ఆలయ ఇవో లక్ష్మణరావు మరియు ఉత్సవాల సందర్భంగా సేవలు చేసిన వారిని ఘనంగా సన్మానించారు. ఆలయంలో జరిగిన పూజలలో సహాయ అర్చకులు సాగర శర్మ పాల్గొన్నారు. గురువారం నాడు ఆలయంలో ఉదయం పూట రుద్రాభిషేకాలు, రాత్రి అన్నపూర్ణ విశ్వనాథ స్వామి వారి కళ్యాణం కన్నులపండువగా నిర్వహిస్తామని తెలిపారు. స్వామి వారి ఉత్సవాల సందర్భంగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొని ఆలయ అభివృద్ధికి తమవంతు సహాయసహకారాలు అందించాలని వారు తెలిపారు.

## మహాశివరాత్రి సందర్భంగా అన్నార్తులకు ఆకలి తీర్చిన మా అమ్మ నాన్న ఫౌండేషన్

### జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల పులిహోర పొట్లాలను పంపిణీ చేసిన ఫౌండేషన్ చైర్మన్ ఎం ఆంజనేయులు





నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-ఫిబ్రవరి 26:- మహాశివరాత్రి సందర్భంగా ఉపవాస దీక్షలో అందరూ ఉండిపోతారని తెలుసుకున్న ఆయన అన్నార్తుల ఆకలి తెలిసిన మా అమ్మానాన్న ఫౌండేషన్ చైర్మన్ ఎం ఆంజనేయులు “ఫుడ్ బ్యాంక్ భైంసా” ద్వారా దాతలు అందించే విరాళాలను పోగేస్తూ ఎప్పటికప్పుడు యాచకులకు ఆకలితో అలమటిస్తున్న ఎందరో మందికి వారి ఆకలి తీరుస్తూ వారి చేత అన్నదాత సుఖీభవ అనే పేరును సంపాదించుకుంటున్నాడు. ఎందుకు కారణం దాతల సహకారం వల్లే ఈ కార్యక్రమాలు చేసేందుకు తాను ముందుకు వస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే బుధవారం అన్ని కుటుంబాలు ఉపవాస దీక్షలో ఉంటారని అందువల్ల అన్నం దొరకక చాలామంది అల్మట్టిస్తారని తెలిసి దాదాపు వందల సంఖ్యలో పులిహోర ప్యాకెట్లను తయారు చేసి స్వయంగా వారికి అందించే ప్రయత్నం చేశాడు. నిర్మల్ జిల్లాలోని మంజులాపూర్, దిలావర్పూర్, నిర్మల్ పరిసర ప్రాంతాలలో ఉన్న నిరుపేదలకు యాచకులకు పులిహోర పొట్లాలను అందించి వారి ఆకలి తీర్చాడు. మహాశివరాత్రి సందర్భంగా నిరుపేదలకు దాతల విరాళాల ద్వారా అందిన డబ్బులు శివరాత్రి సందర్భంగా ఆకలి తీర్చినందువల్ల తనకు ఎంతో సంతోషంగా ఉందని నిరుపేదలు యాచకులు అందించే ఆశీర్వాదాలు ప్రతి ఒక్క దాతకి దక్కుతుందని ఫౌండేషన్ చైర్మన్ ఆంజనేయులు తెలంగాణ పత్రికకి తెలియజేశారు.

# ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తూ మద్యం విక్రయాలు !

**- కమిషనర్ ఆదేశాలు బేఖాతరు చేస్తున్న మద్యం మాఫియా!- గ్రామాలలో విచ్చడివిడిగా మద్యం అమ్మకాలు- నిత్యం కిరాణా షాపుల్లో అమ్మేది మద్యం సీసాలు- నిద్ర వ్యవస్థలో ఎక్సేంజ్ శాఖ- కళ్ళుండి చూడలేని పరిస్థితిలో ప్రభుత్వ యంత్రాంగం- కమిషన్లు కాదు ప్రభుత్వం టార్గెట్లు ఇచ్చిందంటూ ఎక్సేంజ్ శాఖ వివరణ**





భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఫిబ్రవరి 26 (తెలంగాణ పత్రిక) తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఎటువంటి మద్యం విక్రాయలు జరపరాదని ఎన్నికల కమిషనర్ ఆదేశాలు ఇచ్చినప్పటికీ మండలంలోని ఇప్పటికే మద్యాన్ని భారీ స్థాయిలో దిగుమతులను చేసుకొని విచ్చలవిడిగా విక్రాయాలను జరుపుతున్న పట్టించుకోవాల్సిన ఎక్స్పైంజి శాఖ నిద్ర వ్యవస్థకే పరిమితమైంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం లోని అన్నపురెడ్డిపల్లి మండలంలో అన్నపురెడ్డిపల్లి, పెంట్లం, రాజాపురం,

ఎర్రగుంట, అబ్బుగూడెం, మర్రిగూడెం. గ్రామాలలోని ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కంటే రెండు రోజులు ముందే లక్షల రూపాయల మద్యాన్ని ఆయా గ్రామంలోని కిరాణా షాపులలో భారీ స్థాయిలో దిగుమతులు చేసుకొని ఎన్నికల సమయం ఆసన్నమయ్య కొద్ది భారీ స్థాయిలో విక్రయాలు నిర్వహిస్తున్నారు. ఇటువంటి మద్యాన్ని అరికట్టవలసిన ఎక్సైజ్ శాఖ నిద్ర వ్యవస్థకే పరిమితమయ్యాయని కళ్ళుండి చూడలేని పరిస్థితిలో యంత్రాంగం పనిచేస్తుందని కేవలం విధులు తో పాటు మద్యాన్ని విక్రయించే పాత్రలో మేమున్నామంటూ సూచనలు సలహాలు ఇస్తూ మంచినీరు కంటే అతి సవకగా విక్రాయాలు నిర్వహిస్తున్నారు ప్రభుత్వ నిబంధనలను సైతం ఉల్లంఘిస్తూ లక్షల రూపాయలు గడిస్తున్నారు.

కమిషన్ లు కాదు ప్రభుత్వం టార్గెట్ ఇచ్చిందంటూ ఎక్సైజ్ శాఖ వివరణ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఎక్సైజ్ శాఖ పనితీరు చూస్తే వింత గొలుపే సన్నివేశం లా కనిపిస్తుంది నిజానికి ఉద్యోగం చేయాలా లేక మద్యాన్ని విక్రయాలు జరిపి జిల్లా లోని మితిమీరు మద్యాన్ని విక్రయించే విధంగా చర్యలు చేపట్టాలా అన్న సందగ్నంలో పడి ఉంటున్నట్లు విశ్వసనీయ సమాచారం ప్రభుత్వం ఉద్యోగాలు అంటే ఎంతో నిజాయితీగా పని చేయాలి అన్న సిద్ధాంతానికి మారుపేరే ఈ ఎక్సేంజ్ శాఖ అని కొందరు అధికారులు సైతం విమర్శిస్తున్న స్థాయికి చేరుకున్నట్లు తెలుస్తుంది కొందరు అధికారులు మద్యం టెండర్లలో వాటాలు సైతం ఉండటం అధిక లాభాలు కొరకు మద్యాన్ని విక్రయించే సందర్భాలలో కిందిస్థాయి అధికారులకు అనేక నిబంధనలను టార్గెట్లను ఇస్తున్నట్లు తెలుస్తుంది దీనివల్లనే ప్రభుత్వ యంత్రాంగం పూర్తిస్థాయిలో నిద్ర వ్యవస్థలో ఉంటుందని కింది స్థాయి నుండి పై స్థాయి వరకు ముడుపులు తీసుకోవడం అంతేకాకుండా నెల నెల ఎక్సైజ్ శాఖకు మద్యం సిండికేట్లు ముడుపులు చెల్లించటం కొరకు మధ్యవర్తులు నియమించుకోవడమే పనికి భారమైనట్లు తేటతెల్లమవుతుంది.

గ్రామాల్లో మంచినీరు కంటే మధ్యమే అధిక లభ్యం

ఏజెన్సీ ప్రాంతాల్లో కొందరు బడా బాబులు అమాయక యువకులకు మద్యానికి బానిస చేయటంతో పూర్తి స్థాయిలో 12 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల యువకులే బానిసత్వం అవుతున్నారని ఇందువల్లనే గ్రామాలలో మిషన్ భగీరథ మంచినీరు క్రమ పద్ధతిలో అందించే పరిస్థితి ఉన్నప్పటికీ అంతకంటే ఇంకా మెరుగైన సేవలను మద్యం సిండికేట్ దారులు యువకులకు మద్యాన్ని సరఫరా చేస్తున్నారని దీనివల్ల భవిష్యత్తులో యువతరం పూర్తిగా బానిసత్వం గురై వివిధ రకాల ప్రమాదాలకు గురై సందర్భాలు కనిపిస్తుంటాయి ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి ఎక్సైజ్ శాఖ నిద్ర వ్యవస్థను భంగం కలిగించే విధంగా కార్యచరణ రూపకల్పన చేయాలని ప్రభుత్వ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ను సైతం ఉల్లంఘిస్తున్న సిండికేట్ వ్యవస్థను రద్దు చేయాలని అన్నపురెడ్డిపల్లి మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## ఘనంగా బ్రహ్మంగారి కళ్యాణోత్సవం



కొండపాక, ఫిబ్రవరి 26, (తెలంగాణ పత్రిక):కాలజ్ఞానకర్త శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవాన్ని దుద్దెడ బ్రహ్మంగారి ఆలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జరిగిన క్రతువులో తొలుత ఎదుర్కోలు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విశ్వ బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణల మధ్య శాస్త్రక్తంగా గోవిందమ్మ బ్రహ్మంగారి దంపతులకు కల్యాణోత్సవం నిర్వహించారు. అంతకుముందు బ్రహ్మంగారు విగ్రహానికి పలరస పంచామృత అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కలశ స్థాపన కార్యక్రమం నిర్వహించి గణపతి పూజతో కళ్యాణోత్సవ వేడుకలు లాంచనంగా జరిపారు కళ్యాణా అనంతరం వధూవరులు ఇద్దరికీ ఓడిబియ్యం సమర్పించారు కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు. పబ్బోజు వెంకటేశం, నారోజు వెంకటా చారి, పబ్బోజు ఈశ్వర చారి, పబ్బోజు రవి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ మిని శిల్పరామంలో అలరించిన కథ భరతనాట్య నృత్యాలు,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 26( తెలంగాణ పత్రిక )ఉప్పల్ మినీ శిల్పారామం లో శివరాత్రి పండుగ సందర్భంగా పార్కి స్కూల్ అఫ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ డాక్టర్ సాయి జీవన బృందం చే కథక్ భరతనాట్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. గణేష్ వందన, కాళీ కౌతం, అభినయ్ గీత్, కీర్తనై, తులసి దాస్ భజన, వర్ణం, సరస్వతి , శివ కైలాశోన్కి వాసి మొదలైన అంశాలను కళాకారులూ కిషన్, మనస్వి, తేజేశ్వర్, సర్గ, జీవన లు ప్రదర్శించి మెప్పించారు.

## కేతకి సంఘమేశ్వర స్వామిని దర్శించుకున్న టిజిఎస్సిసిడిసి మాజీ చెర్మెన్ వై నరోత్తం



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (ఫిబ్రవరి 26)మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఈ రోజు కేతకి సంఘమేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపిన టీజీఎస్సిసిడిసి మాజీ చెర్మెన్ వై నరోత్తం ఈ సందర్భంగా ఆలయ ఈఓ అధికారులు వై నరోత్తం గారిని శాలువా కప్పి పులమాలతో సత్కరించడం జరిగింది ఆలయాన్ని దర్శించుకున్న వారిలో మాజీ సర్పంచ్ శంకర్ నాయకులు జి.నర్సింలు చెంగల్ జైపాల్ తదితరులు ఉన్నారు

## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర దేవస్థానం లో మహా శివరాత్రిరోజు తీర్థ ప్రసాద వితరణ



కొడిమ్యాల : ఫిబ్రవరి 26. ( తెలంగాణ పత్రిక)జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రములోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం లో స్వామి వారి జన్మ నక్షత్రం శ్రవణా నక్షత్రం పురస్కరించుకొని శివరాత్రి పండగ రోజున గోపూజ, పల్లకి సేవ అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమం అర్చకులు నాగరాజు రమేష్, ఆలయ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో దాతలు, భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.స్వామివారి అనేక అనేక మంగళశాసనములు)

## గొంతులన్నీ హర హర మహాదేవ శంభో శంకర అని నినాదిస్తున్నాయి.

కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 26 (తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని, పలు శివాలయంలో పూజలు జరిపిన, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు, తోటా దేవి ప్రసన్న, గుండెలన్నీ ఓం నమశివాయ, గొంతులన్నీ హర హర మహాదేవ శంభో శంకర నిధిస్తూ శివుని ఆరాధించే పవిత్ర దినం రోజున,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలు అష్ట ఐశ్వర్యాలతో ఆ శివుని ఆశీస్సులు మెండుగా ఉండాలని, ఆ శివుని సన్నిధిలో వేడుకున్నారు,

## శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్శివకుమార్

జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిది (ఫిబ్రవరి 26)ఝరసంఘం మండల కేంద్రంలో దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి వారి ఆలయంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శాసనసభ్యులు కొనింటీ మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారుఈ కార్యక్రమంలో మాజి మార్కెట్ చైర్మన్ గుండప్ప మాజి ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్ ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి ఝరసంఘం మాజి ఎంపీపీ బొగ్గుల సంగమేశ్వర్ సీనియర్ నాయకులు నామ రవికిరణ్ కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయ మాజి చైర్మన్ నర్సింహ



గౌడ్ పట్టణ అధ్యక్షులు ఏజాస్ బాబా నాయకులు ప్రభు పటేల్ ప్రవీణ్ పాటిల్ విజయ్ రాథోడ్ శివశంకర్ తదితరులు పాల్గొన్నారు

## శివునికి పంచామృత అభిషేకం మహా శివరాత్రి వేడుకలు



కొడిమ్యాల ఫిబ్రవరి 26(తెలంగాణ పత్రిక ): కొడిమ్యాల మండల కేంద్రం రామకృష్ణాపూర్ గ్రామాల మధ్యన వందల సంవత్సరాలకి పూర్వం విశిష్టత గల స్వయంభు పురాతన శివలింగంనకు పంచామృత అభిషేకం పుష్ప అభిషేకం మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బుధవారం సాయంత్రం 4 గంటల నుండి మహిళా భక్తులు అధికసంఖ్యలో విచ్చేసి అభిషేకాలు నిర్వహించారు. భక్తులు హరహర మహాదేవ శంభో శంకరా అంటూ నినాదాలు చేస్తూ స్వామి వారి పూజలో పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజు శ్రీనివాస్ నాగరాజు రమేష్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి రోజు న ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు మాట్లాడుతూ శివరాత్రి రోజున పూజలో పాల్గొన్న వారికి మహాదేవుని ఆశీస్సులు లభిస్తాయని అన్నారు. ఈ సందర్భంగా స్వామి వారి ఉత్సవాల సందర్భంగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొని ఆలయ అభివృద్ధికి తమవంతు సహాయసహకారాలు అందించాలని సూచించారు.

# ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

### చిగురుమామిడిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి పొన్నం ప్రభాకర్..





చిగురుమామిడి,ఫిబ్రవరి (తెలంగాణ పత్రిక):మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని శివాలయాలు భక్తులతో నిండిపోయాయి.శివనామస్మరణతో మారుమోగు తున్నా యి. తెల్లవారుజాము నుంచే ఆలయాలకు భక్తులు పోటెత్తి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. చిగురుమామిడి మండల కేంద్రంలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్న ప్రభాకర్,మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణలు ప్రత్యేక పూజలునిర్వహించారు. సుందరగిరి గ్రామంలోని శివాలయంలో మహాశివరాత్రి వేడుకలు అంబరాన్నంటాయి. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.సుందరగిరిలో ఎంపీడీవో బాసం మధుసూదన్, గ్రామపంచాయతీ కార్యదర్శి గోదారి అజయ్,తాజా మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్ లు, జెరుపోతుల బాలచందర్ జయశ్రీలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామస్తులు కల్యాణంలో పెద్ద ఎత్తున పాల్గొని తిలకించారు.సుందరగిరి ఆలయం వద్ద శ్రీరామోజు రాజకుమార్ భక్త మండల ఆధ్వర్యంలో ప్రతిరోజు భజనలను నిర్వహిస్తున్నారు. ఆలయ అభివృద్ధిలో భాగస్వామ్యమైన ప్రముఖ ఉదయ్ కలర్ ల్యాబ్ నిర్వాహకులు మాడిశెట్టి లక్ష్మణ్,యాంసాని శ్రీనివాస్ లను ఆలయ చైర్మన్ బాకం అంజయ్య శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు మహా అన్న ప్రసాద్ ని ఏర్పాటు చేశారు. ఆలయ అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

### మార్మోగిన శివనామ స్మరణ

# శివాలయాలకు పోటెత్తిన భక్తులు

కోరుట్ల, తెలంగాణ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 26.కోరుట్ల పట్టణంలో మహాశివరాత్రి పండుగ వైభవంగా నిర్వహించారు. కోరుట్ల పట్టణంలోని శ్రీ నగరేశ్వరస్వామి దేవాలయం, శ్రీశివ మార్కండేయ కోటి నవదుర్గా దేవాలయం , శ్రీనందీశ్వర దేవాలయం, కోరుట్ల మండలం సంగెం గ్రామంలో శ్రీ సంగమేశ్వర దేవాలయం, కథలాపూర్ మండలం పోతారం గ్రామంలోని లోంక రామేశ్వరాలయంలో ఉదయం నుంచి భక్తులు బారులు తీరారు. స్వామి వారిని దర్శించుకుని గోగు పువ్వు, పత్రిదళాన్ని సమర్పించి, హోమం, పూజలు, శివపార్వతుల కల్యాణం జరిపారు. శ్రీనందీశ్వర దేవాలయంలో కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జీ జువ్వాడి నర్సింగరావు, సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, మాజీ కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం, ప్రత్యేక పూజలు చేశారు. రైతు సమన్వయ సమితి మాజీ జిల్లా అధ్యక్షులు చీటి వెంకట్రావు- మాజీ వైస్ ఎంపీపీ చీటి స్వరూప దంపతుల కూతురు అల్లుడు అఖిల -అజయ్ దంపతులు సంగమేశ్వర ఆలయంలోని లింగానికి ఒక కిలో వెండి తొడుగు చేయించారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షులు తిరుమల గంగాధర్, కొంతం రాజం, అన్నం అనిల్, పద్మశాలీ సంఘం పట్టణ ఉపాధ్యక్షులు కటుకం వినయ్,కార్యదర్శి బండ్ల రవికుమార్, కోశాధికారి అందె రాజ్కుమార్, సహాయ కార్యదర్శి కుమారస్వామి, మాజీ రైతు



సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు చీటి వెంకట్రావ్, మాజీ సర్పంచ్ చెప్యాల నర్సయ్య, సంగెం ఆలయ అధ్యక్షులు మాధవరెడ్డి, కోశాధికారి భాస్కర్, సుధవేణి భూమయ్య, రాంచందర్‌రావు పోతారం లోంక రామేశ్వరాలయం చైర్మన్ ధర్మపురి జలంధర్, కథలాపూర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పులి శిరీష హరిప్రసాద్ పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్బంగా శ్రీశైలం మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న మంత్రికోమటిరెడ్డి వేంకట్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(ఫిబ్రవరి 26) మహాశివరాత్రి పండుగ పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శ్రీశైలం మల్లికార్జున స్వామివారిని తెలంగాణ రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి వర్యులు శ్రీ కోమటిరెడ్డి వేంకట్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి జడ్చర్ల శాసన సభ్యులు అనిరుధ్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ సిబ్బంది వారిని ఘనంగా సన్మానించారు ఈకార్యక్రమంలో ఆలయ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు

## అన్ని వసతులతో ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లు



నూతనకల్,ఫిబ్రవరి26,(తెలంగాణ పత్రిక)నూతనకల్ మండల కేంద్రం లో మండల్ పరిషత్ ప్రాథమిక పాఠశాల పోలింగ్ బూత్ నెంబర్:143,తేదీ 27.02.2025 న ఎమ్మెల్సీ టీచర్ల నియోజకవర్గం ఎన్నికలు నిర్వహించుటకు మండల తహసీల్దార్ శ్రీనివాస్ రావు పర్యవేక్షణలో పోలింగ్ సిబ్బంది అందరూ హాజరైనారు.పోలింగ్ కేంద్రంలో మరియు పోలింగ్ సిబ్బందికి అన్ని వసతులను ఏర్పాటు చేసి ప్రశాంతంగా పోలింగ్ పూర్తి చేయుటకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయనైనది.మండలములో మొత్తం ఓటర్లు 41మంది, పురుషులు 32,మహిళలు 09 మంది, తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఓటింగ్ నిర్వహణలో పక్కడబందిగా సీసీ కెమెరాలను కూడా ఏర్పాటు చేయనైనది.పోలింగ్ కేంద్రమునకు 200 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ ను విధించనైనది మరియు పోలీసు సిబ్బంది కూడా భద్రత కొరకు హాజరైనారు.

## నేరేడుచర్ల శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమం

నేరేడుచర్ల ( సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి:- ఫిబ్రవరి 26మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నేరేడుచర్ల మున్సిపాలిటీ స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించిన భారతీయ జనతా పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి... ఈ సందర్భంగా శ్రీలతరెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ శివయ్య కృపతో అష్టైశ్వర్యాలు, సుఖశాంతులతో కష్టాలన్నీ తొలగి ప్రశాంతంగా కలకాలం ఉండాలని కోరుకుంటూన్నానని అన్నారు, అదేవిదంగా ప్రతి ఒక్కరికి శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు... ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల పట్టణ అధ్యక్షులు కొనతం నాగిరెడ్డి, గరిడేపల్లి మండల అధ్యక్షులు కుక్కడపు వెంకటేశ్వర్లు, మాజీ అధ్యక్షులు ప్రొద్దన పోయిన విజయ్, బీజేపీ సీనియర్ నాయకులు తాళ్ళ నరేందర్ రెడ్డి, జెనగల శ్రీనివాసు, చిత్తలూరు సోమయ్య, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...



## హరీష్ రావు లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికలలో

# అభ్యర్థి వ్యయంపైన అవగాహన లేని ఆరోపణలు మానుకోవాలి



వనపర్తి జిల్లా (తెలంగాణ పత్రిక ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ ఎప్పుడు అధికారంలోకి రాదు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉ పాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడుతూ హరీష్ రావు అవగాహన లేకుండా లోకల్ నాయకుల సమాచారంతో తప్పుడు ఆరోపణలు చేయొద్దని సూచించారు. ఎన్నికల సంఘం నియమాల ప్రకారం ఎంపీ ఎన్నికకు95 లక్షలు ఖర్చు పెట్టాలే, శాసనసభ ఎన్నికకు 40 లక్షలు ఖర్చు పెట్టాలే, జెడ్పిటిసి ఎన్నికకు లక్ష 60 వేలు ఖర్చు పెట్టాలే, ఎంపీటీసీకి 80వేలు ఖర్చు పెట్టాలే, సర్పంచ్ ఎన్నికకు ఐదు నుంచి ఆరు వేలు ఉన్న ఓటర్ల గ్రామానికి రెండున్నర లక్షలు మాత్రమే ఖర్చు పెట్టాలని నియమాలు ఉ న్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికలకు ఎలాంటి వ్యయ పరిమితి లేదని తెలుసుకోవాలని సూచించారు. మీరు అధికారంలో ఉన్న సమయంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు ఎంత ఖర్చు పెట్టారో అందరికీ తెలుసని అది మరిచి ఈరోజు విమర్శలు చేయడం మంచిది కాదని హెచ్చరించారు. ఎమ్మెల్సీ అభ్యర్థి జీవన్ రెడ్డితో నాకు డబ్బులు వస్తున్నాయని ఆరోపణలు సరికావని ఏవైనా ఆధారాలు ఉంటే చూపించాలని అన్నారు. బిజెపి నాయకులు నారాయణ ప్రెస్ మీట్ పెట్టి వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే వర్గంగా చిన్నారెడ్డి వర్గంగా ఏర్పడి అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆరోపణలు చేయడం తగదు అని హెచ్చరించారు. మార్చి 2న సీఎం రేవంత్ రెడ్డి రాకతో వనపర్తి నియోజకవర్గం లో వెయ్యికోట్ల పనులకు ఎమ్మెల్యే, ఎంపీ శ్రీకారం చుట్టారని అంతకన్నా ఈ నియోజకవర్గానికి ఏ విధంగా అభివృద్ధిని చేయాలో చెప్పాలని అన్నారు. ముఖ్యమంత్రి కార్యక్రమంలో అందరం పాల్గొంటూ విజయవంతం చేస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ ఎప్పటికీ అధికారంలోకి రాదు అని అన్నారు. గోపాల్ పేట్ మార్కెట్ యార్డ్ విషయంలో మండల కేంద్రంలో పెడితే మండలం అభివృద్ధి చెందుతుందనే మార్కెట్ యార్డ్ పెట్టాలని సూచించానని దానిని తప్పుగా చిత్రీకరిస్తూ అడ్డుకుంటున్నారని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని హెచ్చరించారు. పోలికపహాడ్ గ్రామ సర్పంచిగా సత్యశిలారెడ్డి పోటీ చేసే సమయంలో అభ్యర్థిగా సుధాకర్ రెడ్డి పోటీ చేశారు. సుధాకర్ రెడ్డి లోక్ నాథ్ రెడ్డి దగ్గర బంధువు కావున నేను లోక్ నాథ్ రెడ్డితో మాట్లాడి అతనిని విత్ డ్రా చేయించి ఏకగ్రీవం చేశామని తెలిపారు. 2004లో ఎమ్మెల్యేగా నేను ఉన్న సమయంలో గోపాల్ పేట్ 16 ఎంపీటీసీ స్థానాలలో 8 కాంగ్రెస్ 8 టిడిపి గెలిచాయని అప్పటి టిడిపి నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే నాగం జనార్దన్ రెడ్డి గారు హాల్లో కూర్చున్న నా ప్రత్యేక చొరవతో ప్రభావతిని ఎంపీపీగా చేశామని ఆ కృతజ్ఞత మరిచి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఒక ఆడబిడ్డ ఆవేశంగా మాట్లాడటం తప్పు అని ఒక చెల్లెలుగా మానుకోవాలని సూచించారు. వనపర్తి నియోజకవర్గంలో 50 వేల సభ్యత్వాలు చేశామని సభ్యత్వ రుసుము నా సొంత డబ్బుతో చెల్లించాలని అన్నారు. రాజశేఖర్ రెడ్డి లాంటి గొప్ప వ్యక్తికి భయపడకుండా 2001 లో 41 మంది ఎమ్మెల్యేలతో తెలంగాణ రాష్ట్రం కావాలని సోనియా గాంధీ గారికి వినతి పత్రం ఇచ్చానని అప్పటి తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమం మొదలైందని అన్నారు. కే రామచంద్రమూర్తి సీనియర్ పాతికేయలు ఒకానొక సందర్భంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో అత్యంతగా ఇష్టపడ్డ ఏకైక వ్యక్తి చిన్నారెడ్డి అని చెప్పేవారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి కమ్మర్ మియా, వనపర్తి పట్టణమున్సిపల్ వైస్ చైర్మన్ బి.కృష్ణ , జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు సమ్మద్, సేవాదళ్ అధ్యక్షుడు జానకి రాములు, పెద్దమందడి మండల అధ్యక్షుడు పెంటన్న యాదవ్, వనపర్తి మండల్ వైస్ ఎంపీపీ సురేష్, సీనియర్ నాయకులు బాబా, నాగార్జున, పరుశరాములు, వెంకటేశ్వర్ రెడ్డి, రామేశ్వర్ రెడ్డి, కోళ్ల వెంకటేష్, గడ్డం వినోద్, అంజిరెడ్డి, చంద్రశేఖర్, సొప్పరి రమేష్, అబ్దుల్లా, విజయ్, నందిమల్ల రాము, ఇర్ఫాన్, వెంకటేష్, కృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## అంగరంగా వైభవంగా శివపార్వతుల కళ్యాణం



ఎల్లారెడ్డిపేట మండలం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 26ఎల్లారెడ్డిపేట మండలం లోని గ్రామంగొల్లపల్లిముడుగుల ఆవరణలోమహాశివరాత్రి సందర్భంగా రాచర్ల గొల్లపల్లి గ్రామంలోని ముడుగుల దేవాలయంలో శివ పార్వతుల కళ్యాణం రంగ రంగా వైభవంగా కళ్యాణం జరిగింది ఆలయ కమిటీ బొల్లు మల్లయ్య యాదవ్ పద్మ దంపతులు ఈ యొక్క కార్యక్రమంలో గుడి చైర్మన్ రాచర్ల విద్యాసాగర్ చర్మా కృష్ణమాచార్యులు నీలేష్ పాటక్ పంతులు గ్రామ ప్రజలు దైవ కార్యక్రమంలో పాల్గొన్నారు

## కోటి లింగేశ్వర స్వామికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



వనపర్తి జిల్లా (తెలంగాణ పత్రిక ప్రతినిధి): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి బుధవారం కొత్తకోట మండలం కానాయపల్లి లో గల కోటిలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారూ. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. శివరాత్రి పర్వదినం రోజున కోటిలింగేశ్వర స్వామిని సందర్శించి పూజిస్తే శుభం చేకూరుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## హరిహరనాథ స్వామి దేవాలయంలో శ్రీకాంత్ రావు ప్రత్యేక పూజలు



గజ్వేల్ ప్రతినిధి, ఫిబ్రవరి 26, (తెలంగాణ పత్రిక):మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు గజ్వేల్ నియోజకవర్గం లోని జాలిగామలో వెలసిన హరిహరనాథ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు బండారు శ్రీకాంత్ రావుతో పాటు ఆయన వెంట వెళ్లిన పలువురికి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, అష్ట ఐశ్వర్య ఆయురారోగ్యాలతో తులతూగాలని భగవంతున్ని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి, సిద్దిపేట జిల్లా ఎస్సి సేల్ అధ్యక్షులు విజయ్ కుమార్, సిద్దిపేట్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ అనిల్ రెడ్డి, గజ్వేల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ సమీర్, యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కిషోర్, నాయకం శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, యాదగిరి, రాజలింగంగౌడ్, ఆనంద్, స్వామి, శివకుమార్, మహేందర్, నవీన్ గౌడ్, మన్నే కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రి లోయు వకుడి అనుమానాస్పద మృతి



మందమర్రి టౌన్ ఫిబ్రవరి 26( తెలంగాణ పత్రిక) మందమర్రి పట్టణంలో ని శ్రీపతి నగర్ కు చెందిన వేల్పుల సురేందర్(35) అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు సురేందర్ కు గత మూడు సంవత్సరాల క్రితం గుండెకు సంబంధించిన సర్జరీ జరిగిందని,ఈ క్రమంలో తన ఇంట్లో బుధవారం మధ్యాహ్నం ఒక్కసారిగా క్రింద పడిపోయి ఉన్నారు గుండెపోటుతో మృతి చెందాడ, ఇతర కారణంతో మరణించాడా అని దర్యాప్తు చేస్తున్నట్లుఎస్సై తెలిపారు

## శ్రీ రామలింగేశ్వరస్వామి దేవస్థానానికి విరాళం



పెబ్బేరు ఫిబ్రవరి 26( తెలంగాణ పత్రిక)పెబ్బేరు మున్సిపాలిటీ లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రామలింగేశ్వర దేవస్థానానికి విరాళంగా పి. సాయి బాబా (బ్యాంక్) 50 వేల రూపాయలు గుడి నిర్మాణానికి కమిటీ వారికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురు స్వాములు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎలక్షన్ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేయలి

# - అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 26 (తెలంగాణ పత్రిక): మెదక్-కరీంనగర్-నిజామాబాద్- ఆదిలాబాద్ పట్టబద్రుల మరియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎలక్షన్ ప్రక్రియలో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన ఎలక్షన్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లాలోని పోలింగ్ స్టేషన్ లా వారీగా సెక్టార్, ప్రీసెండింగ్, అదనపు ప్రీసెండింగ్ అధికారులు మీకు అంజేసిన పోలింగ్ మెటీరియల్ ను క్షుణ్ణంగా చెక్ చేసుకోవాలని సూచించారు. ఎలాంటి సమస్యలు వచ్చిన ఇక్కడే మాస్టర్ ట్రైనర్ లని అడిగి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం ఈ ఎమ్మెల్సీ ఎలక్షన్ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేయలని అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, ఆర్డిఓ లు సదానందం, చంద్రకళ, ఆయా మండల తాసిల్దారులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా నేరేడుచర్ల బ్రహ్మంగారి దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమం



నేరేడుచర్ల (సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి:- ఫిబ్రవరి 26నేరేడుచర్ల పట్టణంలోని బ్రహ్మంగారి దేవాలయంలో మహాశివరాత్రి పూజా కార్యక్రమాలు నిర్వహించినవిశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు దేవులపల్లి జనార్ధన చారి మట్టపల్లి నిత్య అన్నదాన సత్రం అధ్యక్షుడు బొడ్డుపల్లి సుందరయ్య మాజీ సర్పంచ్ ఆకారపువెంకటేశ్వర్లు,కొత్తూరు వెంకటేశ్వర్లు, సహకార సంఘం డైరెక్టర్ దేవులపల్లి శంకరాచారి ,కార్పెంటర్ యూనియన్ అధ్యక్షుడు లంకలపల్లి శంకరాచారి, సూరోజు వెంకటేశ్వర్లు, స్వర్ణకార సంఘం ఉరిమిళ్ళ రామ్మూర్తి, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు తంగళ్ళపల్లి మట్టా చారి శ్రీపాదపు రామాచారి ,వేణు, సతీష్, విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## ఐదుగురు వ్యక్తుల పై కుక్కలు దాడి

చిగురుమామిడి,ఫిబ్రవరి26 (తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సీతారాంపూర్ గ్రామంలో ఒకేరోజు ఐదుగురు వ్యక్తులపై కుక్కలు దాడి చేయడంతో గాయపడి చిగురుమామిడి ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న బాధితులు. వివరాల్లోకి వెళితే సీతారాంపూర్ గ్రామానికి చెందిన భాగ్యవ్వ అనే మహిళను కుక్కలు కరువడంతో,సాయంత్రం చిగురుమామిడి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చేసరికి హాస్పటల్ బంద్ ఉన్నదని మళ్లీ ఇంజక్షన్ వేసుకోవడానికి వచ్చినామని ఆమె తెలిపారు. ఒకటే రోజు నాతో పాటు ఇంకో ఐదుగురు పై కుక్కలు కరిచాయనీ,అన్నారు. కోతూల ,కుక్కల నుండి ప్రజలను కాపాడాలని, గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ 286 వ జయంతిని విజయవంతం చేయండి

### నియోజకవర్గ సంత్ సేవాలాల్ కన్వీనర్, కో కన్వీనర్-తులసి రామ్ నాయక్ , సైదులు నాయక్



మఠంపల్లి: ఫిబ్రవరి 26 (తెలంగాణ పత్రిక)శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286 జయంతి ఉత్సవాలు 28/02/2025 న నియోజకవర్గం కేంద్రం హుజూర్ నగర్ పట్టణంలో నిర్వహించనున్నారు. కావున మఠంపల్లి మండల కేంద్రంలో జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు దరావత్ నవీన్ నాయక్ అధ్యక్షతన బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ కన్వీనర్,కో కన్వీనర్,తులసి రామ్ నాయక్, సైదులు నాయక్ లు, మాట్లాడుతూ మఠంపల్లి మండల పరిధిలోని గిరిజనులు పార్టీ లకు అతీతం గా, గిరిజన మాజీ ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు ,లాయర్లు, డాక్టర్లు, గిరిజన మేధావులు, కార్మికులు, కర్షకులు, విద్యార్థులు, మహిళలు ,పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బానోతు భాస్కర్ నాయక్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ బాబు నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షులు రాముడు, వి టీ నాయక్, రాష్ట్ర సి పి ఎం నాయకులు పాండు నాయక్,యూత్ కాంగ్రెస్ ఎం .ప్రేమ్ నాయక్, ఎం .యంకు, బి. బాలు, ఎం .మోహన్ ,వంకడోతు గోవింద్ నాయక్, ,శ్రీను నాయక్, నాగేశ్వరావు నాయక్, సిరి హాస్పిటల్ నాగు నాయక్, మాలోతు రవీందర్ నాయక్ , బి. మోహన్, బి . బాలాజీ,నాగరాజు కోటేష్ నాయక్, సంతోష్ పాల్గొన్నారు.

## గంభీరావుపేటలో ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 26:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని బుధవారం శివ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి మండల కేంద్రంతోపాటు ఇతర గ్రామాల్లోని శివా లయాల్లో భక్తులు ఉదయం నుండి స్వామి వారి దర్శనం అభిషేకం కోసం క్యూలు కట్టారు వివిధ పూలతో అలంకరణ భజన భక్తి గీతాలు లింగోద్భావ కార్యక్రమాలు జరిగాయి ఆలయ అర్చక స్వాములుచే భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు

## మహా శివరాత్రి సందర్భంగా డీసీసీ అధ్యక్షులు ప్రత్యేక పూజలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-ఫిబ్రవరి 26:- మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్మల్ జిల్లా కేంద్రంలోని పురాతన ఓంకారేశ్వర ఆలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావుని మరియు కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాల చారిని శాలువతో సన్మానించారు. దేవదేవుని ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. ఇందులో కాంగ్రెస్ నాయకులు కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాల చారి, కొట్టే శేఖర్, లక్కాకుల నరహరి తదితరులు ఉన్నారు.



## శివనామస్మరణతో మనశ్శాంతి, ఆధ్యాత్మిక శుద్ధి కలుగుతుంది-ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి



తెలంగాణ పత్రిక /రంగారెడ్డి జిల్లా బ్యూరో శివ నామస్మరణతో ఆధ్యాత్మిక శుద్ధి, మనశ్శాంతి కలుగుతుందని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఫరూక్ నగర్ మండలం రామేశ్వరంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శివలింగానికి అభిషేకం, శ్రీ పార్వతి దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మాట్లాడారు. హిందూ సంస్కృతి సంప్రదాయాలలో మహాశివరాత్రి పర్వదినానికి ప్రత్యేకత ఉందని, ఈ రోజున శివనామ స్మరణ చేస్తే సకల శుభాలు కలుగుతాయని అభిప్రాయపడ్డారు. శివుడు అంటేనే జ్ఞాన, దయ స్వరూపుడని, ప్రత్యేక పర్వదినం రోజున పరమేశ్వరుని కొలుస్తే మంచి జరుగుతుందని తెలిపారు. మహాశివరాత్రి పర్వదినాన శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర మోసవాణి ప్రత్యేక అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం సంతోషకరమని, సకలజనులు జాతర ఉత్సవాలలో పాల్గొని స్వామివారి కృపను పొందాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖశాంతులతో తమ జీవన విధానాలు సాగించాలని శ్రీ రామలింగేశ్వరుడిని కోరుకున్నట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తెలిపారు. జాతర మహోత్సవంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సరైన వసతులు కల్పించాలని, పోలీస్ బందోబస్తు స్థాయిలో నిర్వహించాలని కోరారు.కార్యక్రమంలో మామిడిపల్లి మాజీ ఎంపీటీసీ కాట్న మాధవి, రవీందర్ రాయికల్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, మరియు జనార్దన్ గౌడ్, మాసగళ్ల యాదయ్య, వెంకటేష్, విష్ణు గౌడ్, రామేశ్వరం గ్రామ కమిటీ అధ్యక్షులు రాజు, యాదయ్య బిఆర్ఎస్ యువ నాయకులు దినేష్, శివా చారి, సుధీర్, గుట్ట రాజు, అనుమరి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రసాద వితరణ అభినందనీయం అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:- 26మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో శంభుని గుడి వద్ద భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టడం అభినందనీయం అని తెలిపారు. రోటరీ క్లబ్ సేవలు అన్ని రంగాలలో ఏనాలేనివి అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బీరెల్లి విజయరావు, ప్రసాద్ దాత జుగల్ జాజు, కార్యదర్శి గంగారెడ్డి, సుధీర్ గుప్త, పవన్ పాండే, గోపాల్ సోనీ, జితేంద్రమాలాని, బాబురావు పార్సి రాజేశ్వర్ దంపతులు, రామకృష్ణ,ఆకుల అశోక్, జుగల్ సోనీ, శ్రీరామ్ సోని దంపతులు, శ్రీనివాసరావు, జగదీశ్వర్ రావు, జ్ఞాన ప్రకాష్ తదితరులు సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సోమప్ప సోమేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించిన నేరేడుచర్ల టి ఆర్ ఎస్ కార్యకర్తలు



నేరేడుచర్ల (సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి :-ఫిబ్రవరి 26: బుధవారం సాయంకాల సమయంలో నేరేడుచర్ల టీఆర్ఎస్ మండల పట్టణ పార్టీ కార్యకర్తలు సోమవారంలో కొలువై ఉన్నటువంటి శ్రీ సోమప్ప దేవాలయంలో సోమేశ్వర స్వామి వారి దర్శించుకోవడం జరిగింది

## శ్రీ స్వయంభు శంభు దేవాలయంలో అభిషేకాలు



కొండపాక, ఫిబ్రవరి 26, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గంలోని కొండపాక మండలం కేంద్రంలోని దుద్దెడ గ్రామంలో స్వయంభూ శంభు దేవాలయంలో ఘనంగా ప్రత్యేక పూజలు అభిషేకాలు జన సందోహాలతో జరిగాయి. ఈ కార్యక్రమంలో సిద్దిపేట త్రీటౌన్ సిఐ విద్య సాగర్ దంపతులు, కొండపాక ఎంపీడీవో వెంకటేశ్వర్ దంపతులు ప్రత్యేక అభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో స్వయంభుశంభు దేవాలయ ట్రస్టుచైర్మన్ మంచాల శ్రీనివాస్, పెద్ద అంకుల శ్రీనివాస్ గౌడ్, ట్రస్టు సభ్యులు పెద్ది కుమార్. నూనె కుమార్ యాదవ్, భక్తులు చింత కింద రఘుప్రతాప్, చందర్, మల్లే బాబు తదితరు పాల్గొన్నారు.

## నీటమునిగి యువకుడి మృతి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-26: బోధన్ మండలంలోనిశివరాత్రి పండుగపూట రెంజల్ మండలంలో విషాదం చోటు చేసుకుంది. నదీ స్నానానికి వెళ్లిన ఓ భక్తుడు ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందాడు. బర్దిపూర్ గ్రామానికి చెందిన వర్ధన్ మహా శివరాత్రి సందర్భంగా గోదావరిలో స్నానం చేయడానికి కుటుంబ సభ్యులతో కలిసి వచ్చాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు నీట మునిగి చనిపోయాడు. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

## మహా కుంభమేళా నీటిని కోనేటిలో కలిపిన భక్తులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-26:సిరికొండ మండలంలోప్రయాగ్ రాజ్ జరుగుతున్న కుంభమేళాకు వెళ్లిన భక్తులు అక్కడి నీటిని సిరికొండ పరిధిలోని లొంక రామేశ్వరాలయం కోనేటిలో కలిపారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తులు కోనేటిలో స్నానమాచ రిస్తారని.. ఈ ఉద్దేశంతో మహాకుంభమేళా నీటిని తీసుకొచ్చామన్నారు. భక్తులు లొంక రామేశ్వరాలయానికి అధికసంఖ్యలో తరలిరావాలన్నారు.

## ఓమన్ లో భక్తులతో కిటకిటలాడిన శివాలయం

వేములవాడ. తెలంగాణ పత్రిక. ఫిబ్రవరి 26.మహా శివరాత్రి సందర్భంగా ఓమన్ దేశం లో శివాలయం భక్తులతో కిట కిట లాడింది.ఓల్డ్ మస్కట్‌లోని మత్ర ప్రాంతంలో అల్ ఆలం ప్యాలెస్ సమీపంలో శివాలయం ఉంది.ఇది పురాతన హిందూ దేవాలయాలలో ఒకటి .బుధవారం ఉదయం నుండే భక్తులు ఆలయానికి పోటెత్తారు . ప్రవాసా భారతీయులు ధ్వజస్తంభం వద్ద దీపాలు వెలిగిస్తూ మొక్కులు తీర్చుకున్నారు. శివుడి దర్శనం కోసం క్యూలైన్లలో బారులు తీరారు. ఓం నమః శివాయ్య పంచాక్షరీ మంత్రలతో ఆలయం మారుమోగింది. ఆలయనికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో దర్శనానికి గంటల సమయం పడుతుందని ఆలయ అర్చకులు వేకువజామునే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు వేలల్లో భక్తులు దర్శనం చేసుకున్నారని ప్రవాసా భారతీయులు రామడుగు మహేష్, ముంజ ప్రకాష్ గౌడ్,తెలిపారు.



# పెంబట్లలో ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు

# శివనామ స్మరణతో మార్మోగిన దుబ్బరాజన్న ఆలయం

## ఉపవాస దీక్షలతో భక్తులు ప్రత్యేక పూజలు



సారంగాపూర్ (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 26 జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామంలోని దుబ్బ రాజన్న ఆలయంలో శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని బుధవారం శివ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి మండల కేంద్రంతోపాటు ఇతర గ్రామాల్లోని శివాలయాల్లో భక్తులు ఉదయం నుండి స్వామివారి దర్శనం అభిషేకం కోసం క్యూలు కట్టారు వివిధ పూలతో అలంకరణ భజన భక్తి గీతాలు లింగోద్భావ కార్యక్రమాలు జరిగాయి ఆలయ అర్చక స్వాములుచే భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహా శివరాత్రి



జాగరణ శివరాత్రివేళ ఒక్కసారిగా పుణ్యనదులు, పుణ్యక్షేత్రాలు జనవాహినితో సందడిగా ఉంటాయి. ఒక సమైక్యతకీ, సమన్వయానికీ సంకేతమిది. భాషలు, ఆచార వ్యవహారాలు, కట్టూ బొట్టూ ఇలాంటి తేడాలు ఎన్ని ఉన్నా భారతీయులందరూ ఒకే శివభావంతో ఒక్కటిగా మసలే సుదినమిది. దేవదానవులు క్షీరసాగర మథనం చేసినప్పుడు ముందుగా పుట్టిన హాలాహలాన్ని ఉండలా చేసుకుని కంఠంలో ఉంచి కాపాడిన వాడు శివుడు. ఆ తరువాతపాలకడలిని మథించగా వచ్చిన అద్భుతమైన వస్తువులన్నింటినీ దేవదానవులే పంచుకున్నారు. అవేవీ శివుడు స్వీకరించలేదు. ఆశించలేదు. ఈ లీలద్వారా జగత్పాలకుడైన శివుడు, పాలకులు ఎలా ఉండాలో బోధించాడు. ఒకపాలకుడిగా ప్రజల ధనాలనీ, ప్రయోజనాలనీ తాను అనుభవించకుండా, సుఖాలను మాత్రం అందకి పంచి, కటువైన విషాన్ని తాను దిగమింగిన అమృతమూర్తి రుద్రుడు. భూమికోసం... తన పితరుల మోక్షం కోసం భగీరథుని ప్రార్థన మేరకు గంగను తన జటాజూటాల నుంచి దించిన వేల్పు శివుడు.ఒకపాలకుడిగా ప్రజల ధనాలనీ, ప్రయోజనాలనీ తాను అనుభవించకుండా, సుఖాలను మాత్రం అందకి పంచి, కటువైన విషాన్ని తాను దిగమింగిన అమృతమూర్తి రుద్రుడు. భూమికోసం... తన పితరుల మోక్షం కోసం భగీరథుని ప్రార్థన మేరకు గంగను తన జటాజూటాల నుంచి దించిన వేల్పు శివుడు. లోకక్షేమంకోసం ఎంతటి భారాన్నైనా స్వీకరించి నిర్వహించే సమర్థత, సౌజన్యం శివుని సహజ స్వభావం. లోకకంటకులైన త్రిపురాసురాది



దుష్టుల్ని నిగ్రహించి, తన పరాక్రమాన్ని, ప్రసన్నతనీ ప్రదర్శించిన పరమాత్ముడు. 'శివం' అంటే 'మేలు, మంచి'. లోకాలకి మేలు చేసే స్వభావం కలవాడు కనుకనే శివుడు. ప్రాణికోటికి శుభాన్ని కోరేవాడు, శ్రేయస్సును కలిగించే వాడు శివుడు.రుద్రుడు - దుఃఖాన్నిపోగొట్టేవాడు

శంకరుడు - సుఖాన్నీ, శాంతినీ కలిగించేవాడు

శంభుడు - శాంతికిమూలమైన వాడు

సదాశివుడు - ఎల్లవేళలా శుభస్వరూపుడు.

ఇలా శివుని నామాలన్నీ ఆయనలోని 'మేలు' గుణాల్ని చెబుతున్నాయి. ఈ స్వభావాలను మనలో పెంచుకునేలా చేసేదే శివభావన, శివారాధన. 'శివుని పూజించడం అంటే తపస్సునీ, జ్ఞానాన్నీ, త్యాగాన్నీ ఆరాధించడమే. భారతీయుల ఆదర్శాలివి. అందుకే నిరంతరం త' రూపంలో ఉన్న శివుని ఆరాధిస్తున్నారు" అని స్వామి వివేకానందుల వాగ్భావన. ఈ సుదినాన శివ తత్వాన్ని అర్థం చేసుకుందాం.. చేతనైన మేరకు శివరాత్రిని జరుపుకుందాం. మన చిత్తాలను శుద్ధి చేసుకొని, పవిత్ర భావనతో అంతర్ముఖులమై మనలోని పరమాత్మని ధ్యానించడమే ముఖ్య శివారాధన. అంతర్ముఖత్వానికి సంకేతమే రాత్రి. సత్యాన్ని మరువకుండా జాగరూకతతో మెలగడమే జాగరణ. ఇంద్రియ చపలత్వాన్ని నిగ్రహించడమే ఉపవాసం. సద్భావనలతో పరమాత్మను ఆరాధించడమే అభిషేకం.

## శ్రీ శ్రీ పార్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు





తెలంగాణ పత్రిక ఒలిగొండ మండలం :ఫిబ్రవరి 26: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామంలో పుణ్యక్షేత్రమైన. శ్రీ శ్రీ పర్వతావర్ధిని రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో అంగరంగ వైభవంగా మహాశివరాత్రి సందర్భంగా కళ్యాణ మహోత్సవం,హోమములు,అభిషేకములు, అర్చన కార్యక్రమమూలు, ప్రత్యేక పూజలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఘనంగా పూజలు నిర్వహించారు, ఆలయ ధర్మకర్త పగడాల అశోక్ కుమార్ మాట్లాడుతూ. ఈ దేవాలయం ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమని పురాతనలలో కూడా ఈ దేవాలయం గురించి మనం చదువుకున్నామని భక్తి శ్రద్ధతో పూజలు చేస్తే అనుకున్న పనులు నెరవేరుస్తాయని ఆనాటి నుండి ఈనాటి వరకు ఆ నమ్మకం భక్తులలో కలిగి ఉన్న దేవాలయంఅని అన్నారు మహాశివ రాత్రి పర్వదినం సందర్భంగా పూజా కార్యక్రమంలో సోలిపురం శ్రీకాంత్ రెడ్డి ఆలయ ధర్మకర్త గొల్లపెల్లి ఇంద్రసేనారెడ్డి పగడాల అశోక్, కుమార్ ,మరియు ఆలయ కార్యవర్గ సభ్యులు. పెద్దబోయిన శంకరయ్య బత్తుల నరసింహ గరిసె చిన్న కిష్టయ్య పెద్ద బోయిన అభిరాం దుబ్బ రామకృష్ణ వెంకటగల్ల గణేష్ ఆలయ కమిటీ సభ్యులు. గరిసి నరసింహ పెద్ద బోయిన యాదగిరి పల్సం బాలయ్య దుబ్బ దాసు ఏలేమణిక్యం వడ్డీ బోయిన సత్యనారాయణ గజ్జి లింగయ్య బెలిదే సాయి ప్రసాద్ కుమ్మరి బాలయ్య వేముల సుధాకర్, ఎన్నారం లింగం చెన్నారం శివ మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించినారు.

## నిర్మల్ జిల్లా వ్యాప్తంగా శివరాత్రి సందర్భంగా పలు ఆలయాలలో పూజలు నిర్వహించిన ప్రముఖులు-ప్రజలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-ఫిబ్రవరి 26:- జిల్లావ్యాప్తంగా మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆయా పార్టీల నాయకులు కార్యకర్తలు గ్రామాలలో ప్రజలు ముధోల్ నియోజకవర్గం ఎమ్మెల్యే రామారావు పాటిల్, ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నారాయణరావు పాటిల్ మరియు పలువురు ప్రముఖులు మహాశివరాత్రి సందర్భంగా ప్రధాన ఆలయాలలో ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. పల్లెల్లో ప్రజలు భక్తి ప్రపత్తుల మధ్య ఉపవాస దీక్షలతో పాటు పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు మరోవైపు నిర్మల్ నియోజకవర్గం లోను ఆయా పార్టీల నాయకులు కార్యకర్తలతో పాటు నియోజకవర్గ ప్రజలు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. నిర్మల్ జిల్లా వ్యాప్తంగా అన్ని ఆలయాలలో భక్తజన సందోహంతో ఆలయాలన్ని కిటకిటలాడాయి. బుధవారం ఉపవాస దీక్షలతో ఉండి అర్ధరాత్రి 12 గంటలకి మహా అభిషేకం ద్వారా శివునికి ప్రత్యేక పూజలతో భక్తులు పాల్గొని నేడు అన్న ప్రసాదాల ద్వారా ఉపవాస దీక్షలను విరమించుకుంటారు.







## భీమలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన వంగపల్లి శ్రీనివాస్ గుప్తా కుటుంబ సభ్యు లు

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఫిబ్రవరి26.మండల పరిధిలోని సంగం గ్రామంలో శ్రీ శ్రీ సంఘమేశ్వర భీమ లింగేశ్వర స్వామి దేవాలయంలో శివరాత్రి మహోత్సవం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు హోమాలు, అర్చనలు కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించినారు. జిల్లా నాయకులు కీసరి కిరణ్ రెడ్డి, మండల నాయకులు తానేష్ గౌడ్ బద్దం సంజీవరెడ్డి వరికుప్పల మల్లేశం కీసరి మల్లారెడ్డి సురకంటి మురళీధర్ రెడ్డి మంద నరసింహ బజారు శివ నంద చారి పంతులు,వంగపల్లి శ్రీనివాస్ గుప్తా మరియుకమిటీ అధ్యక్షులు వెల్దుర్తి గిరిధర చారి మాజీ సర్పంచ్ కీసారి రాంరెడ్డి మాజీ సర్పంచ్ కాసుల కృష్ణ గౌడ్ మాజీ సర్పంచ్ తాడూరి యాదగిరి, జిల్లా నాయకులు కీసరి కిరణ్ రెడ్డి, మండల నాయకులు తానేష్ గౌడ్ బద్దం సంజీవరెడ్డి వరికుప్పల మల్లేశం కీసరి మల్లారెడ్డి సురకంటి మురళీధర్ రెడ్డి మంద నరసింహ బజారు శివ నంద చారి పంతులు,వంగపల్లి శ్రీనివాస్ గుప్తా మరియు అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి కి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు తీసుకున్నారు. మీడియాతో గిరిధర్ ఆచారి మాట్లాడుతూ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని దిగ్విజయం చేయాలని కోరుకున్నారు



## ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగద్దు

### - ఎన్నికల పరిశీలకులు బెన్హర్ మహేష్ కుమార్ దత్త ఎక్కా



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 26 (తెలంగాణ పత్రిక):మెదక్-కరీంనగర్-నిజామాబాద్- అదిలాబాద్ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల పరిశీలకులు బెన్హర్ మహేష్ కుమార్ దత్త ఎక్కా ను బుధవారం సిద్దిపేట హరిత మినర్వా హెూటల్ లో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేసి జిల్లాలో శాసనమండలి ఎన్నికల పోలింగ్ ఏర్పాట్లను వివరించిన జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి. ఈ సందర్భంగా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాసనమండలి ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలని శాసనమండలి ఎన్నికల పరిశీలకులు జిల్లా కలెక్టర్ కు సూచించారు.

## మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా ఇంటికో డప్పు పంపిణీ - బి ఎన్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ శేఖర్ రెడ్డి




యాచారం ఫిబ్రవరి 26 (తెలంగాణ పత్రిక):-యాచారం మండలం నందివనపర్తి గ్రామంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మంద కృష్ణమాదిగ తలపెట్టిన చిరకాల కోరిక ఎస్సీ వర్గీకరణ సామాజిక ఉద్యమాలతో విజయవంతం అయ్యేలా కొనసాగించి చివరికి సుప్రీం కోర్టు తీర్పుతో వర్గీకరణ అమలు అయిన సందర్భంగా తన మద్దతుగా బి ఎన్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ అధినేత శేఖర్ రెడ్డి నందివనపర్తి గ్రామంలో ఇంటికో డప్పు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాదిగ జాతి మొత్తం శేఖర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో వి హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ళ జంగయ్య,పెద్దలు ముచ్చర్ల వెంకటయ్య,పంది సుధాకర్,కాళ్ళ గోవర్ధన్,మూలి పవన్,కందూకురి చింటూ,పంది అంజన్,కాళ్ళ చరణ్,తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి బలపరుస్తున్న అభ్యర్థి మాజీ పి ఆర్ టి యు నాయకులు శ్రీ పులి సర్వోత్తమ రెడ్డి ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని.

కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 26 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని,ఉపాధ్యాయుల ఇంటింట ప్రచారం చేస్తున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ధార్మిక సెల్ అధ్యక్షులు, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు, మరియు పట్టణ ప్రముఖ యోగా గురువు గుమలాపురం సత్యనారాయణ.

